


# విశ్వం వాయిస్

అవినీతిపై- అక్షరసమరం...

తెలుగు దినపత్రిక VISWAMVOICE TELUGU DAILY




SIMULTANEOUSLY PUBLISHED FROM EAST GODAVARI DISTRICT, CERCULATED AT IN WEST GODAVARI, VISAKHAPATNAM, SRIKAKULAM, VIJAYANAGARAM, VIJAYAWADA, HYDERABAD, BANGLORE, CHENNAI, DELHI, MUMBAI, TIRUPATHI, ANANTAPUR, GUNTUR, KADAPA, KHAMMAM, KARIMNAGAR, KURNOOL, NELLORE, NIZAMABAD, ONGOLE

సంపుటి : 9 | సంచిక : 40 | అమలాపురం | ఎడిటర్ : కె. సునీల్‌కుమార్ | సోమవారం 3 నవంబర్ 2025 | పేజీలు : 12 | వెల : 2/-



## లండన్ చేరుకున్న సీఎం చంద్రబాబు


- నేడు పలువురు పారిశ్రామికవేత్తలతో భేటీ
- విశాఖ భాగస్వామ్య సదస్సుకు ఆహ్వానం
- రేపు భువనేశ్వరి అవార్డుల స్వీకరణకు హాజరు

**విజయవాడ, విశ్వం వాయిస్ న్యూస్ :**

ముఖ్యమంత్రి చంద్రబాబు దంపతులు వ్యక్తిగత పర్యటన నిమిత్తం లండన్ చేరుకున్నారు. వారికి లండన్‌లోని తెలుగు కుటుంబాలు ఘనస్వాగతం పలికాయి. వారిని ఆప్యాయంగా పలుకరించిన చంద్రబాబు అందరితో ఫొటోలు దిగారు. 4న - మిగతా2లో

# రబీ ఆశలపై నీళ్లు!

- గతేడాది ఆగస్టులో కొట్టుకుపోయిన టీబీ డ్యాం 19వ గేటు
- అలాగే గేట్ల మందం దెబ్బతిన్నట్టు నివేదికలు
- మొత్తం 33 గేట్ల మార్పునకు రూ.52 కోట్లతో అంచనాలు
- 16 శాతం లెస్‌కు టెండర్ దక్కించుకున్న గుజరాత్ సంస్థ
- ఇప్పటివరకు కేవలం 12 గేట్లు సిద్ధం
- ఈ నెల 15 నాటికి మరో 3 గేట్ల తయారీ



**విజయవాడ, విశ్వం వాయిస్ న్యూస్ :**

భారీ వర్షాలు కురిసి సమృద్ధిగా నీరు ఉన్నా రైతులు రెండో పంట పండించే వీలు లేకుండా పోయింది. గతేడాది ఆగస్టులో టీబీ డ్యాం 19వ గేటు కొట్టుకుపోవడంతో తుంగభద్ర దిగువ కాలువ కింద రబీలో ఆయకట్టు సాగు కాలేదు. ఈ ఏడాది కూడా అదే పరిస్థితులు నెలకొన్నాయి. డ్యాంలో 80 టీఎంసీల నీరు ఉండడంతో ఆయకట్టు రైతులు రబీపై ఆశలు పెట్టుకున్నారు. డ్యాం గేట్ల మార్పుల పనులతో రెండో పంటకు నీరు అందు బాటులో ఉండే పరిస్థితులు అగుపించడం లేదని డ్యాం ఇంజనీర్లు చెబుతున్నారు. టీబీ డ్యాం 19వ గేటు గతేడాది ఆగస్టులో కొట్టుకుపోయింది. దాని స్థానంలో కొత్త గేటు ఏర్పాటుకు నిపుణుల కమిటీ సలహా మేరకు రూ.1.98 కోట్లతో టెండర్ పిలిచారు. టెండర్‌ను దక్కించుకున్న గుజరాత్ కంపెనీ ఏప్రిల్ చివరి వారంలో డిజైన్స్ తయారు - మిగతా2లో

## సీఎంఎస్-03 సక్సెస్



- కక్ష్యలోకి చేరిన 4,410 కిలోల భారీ ఉపగ్రహం
- శ్రీహరికోట షార్ నుంచి ఎల్‌వీఎం3-ఎం5 రాకెట్ ప్రయోగం
- ఇక ఇంటర్నెట్ కనెక్టివిటీ, డీటీహెచ్ ప్రసారాల్లో మరింతమెరుగైన సేవలు
- ఈ విజయం చరిత్రాత్మకమని, ఇస్రోకు గర్వకారణమని చైర్మన్ కె.నారాయణన్ వెల్లడి

5


# జోగి రమేష్ అరెస్టు

- తెల్లవారుజామున 4.30 గంటలకే ఇంటి వద్దకు చేరుకున్న పోలీసులు
- మూడున్నర గంటలపాటు హైడ్రామా..
- వైఎస్సార్‌సీపీ శ్రేణుల నిరసనల మధ్య ఉదయం 8 గంటలకు అదుపులోకి..
- విజయవాడ తూర్పు ఎక్సైజ్ పోలీసు స్టేషన్‌కు తరలింపు



**విజయవాడ, విశ్వం వాయిస్ న్యూస్ :**

నకిలీ మద్యం కేసులో వైఎస్సార్‌సీపీ నేత, మాజీ మంత్రి జోగి రమేష్ పై కూటమి ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలకు దిగింది. ఎన్టీఆర్ జిల్లా ఇబ్రహీంపట్నంలోని ఆయన నివాసంలో ఆదివారం ఉదయం అక్రమంగా అరెస్టు చేసింది. నకిలీ మద్యం తయారీ, సరఫరా, విక్రయాలు అన్నీ అధికార టీడీపీ నేతల కనుసన్న ల్లోనే సాగినట్లు బట్టబయలైనా, డైవర్షన్ రాజకీయా ల్లో భాగంగా అద్దేపల్లె జనార్దనరావు ఇచ్చిన స్టేట్‌మెంట్ ఆధారంగా జోగి రమేష్‌ను ఈ కేసులో అక్రమంగా ఇరికించారు. ఈ క్రమంలో ఇబ్రహీం పట్నంలో జోగి రమేష్ , ఆయన - మిగతా2లో



## మోదీని ఆడిస్తున్న పెద్ద వ్యాపారులు

- అంబానీ, అదానీల చేతిలో రిమోట్ కంట్రోల్
- చిన్న వ్యాపారులను నాశనం చేసి బడా వ్యాపారవేత్తలకు మేలు చేయడమే మోదీ లక్ష్యం
- దానిలో భాగంగానే జీఎస్టీ, నోట్ల రద్దు
- బిహార్ ఎన్నికల ప్రచారంలో రాహుల్ గాంధీ
- చెరువులో దిగి చేపలు పట్టిన ప్రతిపక్ష నేత

5



## సేవా రంగంలో... 19 కోట్ల మంది!

- పట్టణాల్లో 60 శాతం మహిళలు ఈ రంగంలోనే
- విద్య, ఆరోగ్యం, రిటైల్‌లలో అతివలే అధికం
- ప్రపంచంలో సేవా రంగంలో ఉన్నవారు 50 శాతం
- మనదేశంలో ఉన్నది మాత్రం కేవలం 31 శాతమే



## ఆపరేషన్ సిందూర్ నుంచి వారింకా తేరుకోలేదు

- పాక్‌పై బాంబులేస్తే..కాంగ్రెస్
- రాచకుటుంబానికి నిద్ర లేదు: మోదీ
- పట్నాలో భారీ రోడ్‌షో
- పాక్‌పై బాంబులు వేస్తే కాంగ్రెస్ రాచకుటుంబానికి నిద్ర లేదు
- బిహార్ మహాగఠ్‌బంధన్‌లో తీవ్ర విభేదాలు
- వారి మేనిఫెస్టో అబద్ధాల పుట్ట: ప్రధాని

5

# జోగి రమేష్ అరెస్టు ముమ్మాటికీ అక్రమమే

- నకిలీ మద్యం తయారీ, సరఫరా, అమ్మేది అంతా మీ వారే బురదజల్లేది..
- అరెస్టు చేసేది మాత్రం మా వాళ్లనా?
- సీఎం చంద్రబాబు డైవర్షన్ పాలిటిక్స్ అంటూ వైఎస్ జగన్ మండిపాటు
- నకిలీ మద్యం అంశంపై సీబీఐ విచారణ చేయించాలని హైకోర్టులో పిటిషన్ వేసిన మరుసటి రోజే అరెస్టు చేస్తారా?
- ఈ వ్యవహారంలో మీ ప్రమేయం,
- మీ మనుషుల ప్రమేయం లేకపోతే సీబీఐ విచారణకు భయమెందుకు?
- మీ మాఫియా వ్యవహారాలపై మీ 'సిట్'తో మీరే విచారణ చేయించడం హాస్యాస్పదం కాదా?



**విజయవాడ, విశ్వం వాయిస్ న్యూస్ :**

మాజీ మంత్రి జోగి రమేష్ అక్రమ అరెస్టును వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తీవ్రంగా ఖండించారు. నకిలీ మద్యం ఫ్యాక్టరీలు బయటపడ్డ వ్యవహారంలో అడ్డంగా మీరు దొరికిపోయి.. దాని నుంచి తప్పించుకోవడానికి నిస్సిగ్గుగా కుట్రలకు పాల్పడు తూ తమ పార్టీకి చెందిన బీసీ నాయకుడు, మాజీ మంత్రి జోగి రమేష్‌ను అన్యాయంగా అరెస్టు చేశారంటూ సీఎం చంద్రబాబుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. జోగి రమేష్ అరెస్టు ముమ్మాటికీ అక్రమ మేనని స్పష్టం చేశారు. బాబు డైవర్షన్ పాలిటిక్స్ హ్యాష్ ట్యాగ్‌తో ఆదివారం ఆయన సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో పోస్టు చేశారు. ఆ పోస్టులో వైఎస్ జగన్ ఏమన్నారంటే 'చంద్రబాబు గారూ.. మీ నకిలీ మద్యం ఫ్యాక్టరీలు బయటపడ్డ వ్యవహారంలో అడ్డంగా మీరు దొరికిపోయి, దీని నుంచి తప్పించుకోవడానికి - మిగతా2లో

# జోగి రమేష్ అక్రమ అరెస్ట్

-మొదటిపేజీ తరువాయి

సోదరుడు జోగి రాము నివాసాల వద్దకు ఆదివారం తెల్లవారుజామున 4.30 గంటలకు సిట్, ఎక్సైజ్, పోలీస్ శాఖల అధికారులు చేరుకున్నారు. జోగి రమేష్ ఇంట్లో ఉండటంతో తలుపులు తోసుకొని లోపలికి ప్రవేశించే యత్నం చేశారు. మూడున్నర గంటలపాటు హడావుడి చేశారు. ఉదయం 8గంటలకు జోగి రమేష్ బయటకు రాగానే అదుపులోకి తీసుకున్నారు. అనంతరం ఆయన్ను పోలీస్ వ్యాన్‌లో బలవంతంగా ఎక్కించి, విజయవాడ గురునానక్ కాలనీలో ఉన్న తూర్పు ఎక్సైజ్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. జోగి రమేష్ సోదరుడు రాము, జోగి రమేష్ వ్యక్తిగత కార్యదర్శి ఆరేపల్లి రామును కూడా అరెస్టు చేసి ఎక్సైజ్ పోలీస్ స్టేషన్‌కు తీసుకెళ్లారు.

**రమేష్ ను అరెస్ట్ చేయొద్దని ఆందోళన**

జోగి రమేష్ ఇంటికి పోలీసులు వచ్చిన విషయం తెలుసుకున్న వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు భారీగా చేరుకున్నారు. జోగి రమేష్ ను అక్రమంగా అరెస్ట్ చేస్తుండటాన్ని నిరసిస్తూ ప్రధాన గేటు ముందు బైఠాయించారు. సీఎం చంద్రబాబు డౌన్ డౌన్.. నారా వారి సారా రాజ్యం నశించాలి.. అంటూ నినాదాలు చేశారు. ఈ దశలో పోలీసులు, నాయకుల మధ్య తీవ్రవాగ్వాదం జరిగింది.

**ఎక్సైజ్ కార్యాలయం వద్ద నిరసన**

జోగి రమేష్‌ను అరెస్ట్ చేసి విజయవాడలోని తూర్పు ఎక్సైజ్ పోలీస్ స్టేషన్‌కు తరలించారని తెలియడంతో పెద్ద సంఖ్యలో వైఎస్సార్‌సీపీ శ్రేణులు అక్కడికి చేరుకున్నాయి. ఆయన అక్రమ ఆరెస్టును నిరసిస్తూ పెద్ద ఎత్తున నిరసన తెలిపారు. కృష్ణా, ఎన్టీఆర్, జిల్లాల వైఎస్సార్‌సీపీ అధ్యక్షులు పేర్ని నాని, దేవినేని అవినాష్, ఎమ్మెల్సీలు తలశిల రఘురాం, లేళ్ల అప్పిరెడ్డి, రుహూల్లా, నియోజకవర్గ ఇన్‌చార్జులు వెలంపల్లి శ్రీనివాస్, మల్లాది విష్ణు, కైలే అనిల్‌కుమార్, ఉప్పాల రాము, తన్నీరు నాగేశ్వరరావు, దేవభక్తుని చక్రవర్తి, పార్టీ నేతలు నాగార్జున, తిరుపతిరావు, రవిచంద్ర, అవుతు శ్రీనివాసరెడ్డి, పోతిన మహేష్ , జెడ్పీ వైస్ చైర్మన్ జి.శ్రీదేవి, కొండపల్లి మున్సిపాలిటీ ఫ్లోర్ లీడర్ జి.శ్రీనివాస్ తదితరులు ఆందోళనలో పాల్గొన్నారు. కాగా, రాత్రి జోగి రమేష్‌ను వైద్య పరీక్షల నిమిత్తం ఎక్సైజ్ పోలీసులు ప్రభుత్వ ఆస్పత్రికి తీసుకెళ్లారు. రాత్రి పొద్దుపోయే వరకు పార్టీ నేతలు, కార్యకర్తలు ఎక్సైజ్ కార్యాలయం వద్దే ఉన్నారు.

**చంద్రబాబు పిచ్చకి పరాకాష్ట %-% జోగి రమేష్ , మాజీ మంత్రి**

చంద్రబాబునాయుడు నా మీద కక్ష కట్టాడని 20 రోజులుగా చెబుతున్నాను. అందులో భాగమే ఈ అక్రమ అరెస్టు. ఇది దుర్మార్గమైన చర్య. నా భార్య, బిడ్డల సాక్షిగా ప్రమాణం చేసి చెప్పాను.. కనకదుర్గమ్మ వారి దగ్గరకు తీసుకువెళ్లాను.. ప్రమాణం చేసి చెప్పాను. అయినా చంద్రబాబునాయుడు రాక్షస ఆనందం తీరలేదు. చంద్రబాబు దుర్మార్గానికి, పిచ్చికి ఇది పరాకాష్ట. కాశీబుగ్గలో తొక్కిసలాట జరిగి తొమ్మిది మంది మృతి చెందిన సంఘటనను డైవర్షన్ చేసేందుకు కుట్ర పన్నారు. నన్ను అక్రమంగా అరెస్టు చేసిన చంద్రబాబునాయుడు, లోకేశ్.. ఖబడ్దార్.. మీకు భార్య, పిల్లలు ఉన్నారు. మీకు కుటుంబం ఉంది. నన్ను అక్రమంగా అరెస్టు చేయడాన్ని ప్రజలంతా గమనిస్తున్నారు.

**జోగి సోదరుల ఇళ్లల్లో క్లూస్ టీమ్ తనిఖీ**


జోగి రమేష్ , జోగి రాముల అరెస్ట్ అనంతరం వారి నివాసాల్లో సిట్ సోదాలు నిర్వహించింది. ఈ తనిఖీల్లో సిట్, ఎక్సైజ్, పోలీస్, క్లూస్ టీమ్ బృందాల్లోని సభ్యులు విస్తృతంగా సోదాలు నిర్వహించారు. సీసీ టీవీ పుటేజీలు, హార్డ్ డిస్కులు, సెల్‌ఫోన్లు, కంప్యూటర్లు పరిశీలించారు. పలు ఎలక్ట్రానిక్స్ వస్తువులను రెండు బాక్సుల్లో ప్యాక్ చేసి వారితోపాటు తీసుకెళ్లారు.

# రబీ ఆశలపై నీళ్లు!

కర్నూలు

భారీ వర్షాలు కురిసి సమృద్ధిగా నీరు ఉన్నా రైతులు రెండో పంట పండించే వీలు లేకుండా పోయింది. గతేడాది ఆగస్టులో టీబీ డ్యాం 19వ గేటు కొట్టుకుపోవడంతో తుంగభద్ర దిగువ కాలువ కింద రబీలో ఆయకట్టు సాగు కాలేదు. ఈ ఏడాది కూడా అదే పరిస్థితులు నెలకొన్నాయి. డ్యాంలో 80 టీఎంసీల నీరు ఉండడంతో ఆయకట్టు రైతులు రబీపై ఆశలు పెట్టుకున్నారు. డ్యాం గేట్ల మార్పుల పనులతో రెండో పంటకు నీరు అందు బాటులో ఉండే పరిస్థితులు అగుపించడం లేదని డ్యాం ఇంజనీర్లు చెబుతున్నారు. టీబీ డ్యాం 19వ గేటు గతేడాది ఆగస్టులో కొట్టుకుపోయింది. దాని స్థానంలో కొత్త గేటు ఏర్పాటుకు నిపుణుల కమిటీ సలహా మేరకు రూ.1.98 కోట్లతో టెండర్ పిలిచారు. టెండర్‌ను దక్కించుకున్న గుజరాత్ కంపెనీ ఏప్రిల్ చివరి వారంలో డిజైన్స్ తయారుచేసింది. టీబి బోర్డు ద్వారా ఏపీ సెంట్రల్ డిజైన్ కమిటీకి పంపించారు. అయితే ఆ డిజైన్‌కు ఆమోదం నెల రోజులు ఆలస్యం కావడంతోనే సకాలంలో గేటు తయారు చేసి బిగించలేకపోవడంతో 105 టీఎంసీల నుంచి 80 టీఎంసీలకు సామర్థ్యాన్ని తగ్గించారు.

ఏజేన్సీ గేటు తయారు చేసి బిగించేందుకు రెండు నెలల గడువు ఇచ్చారు. గేటును సిద్ధం చేసుకొని డ్యాం దగ్గరకు తీసుకొచ్చింది. అయితే డ్యాం ఎగువన భారీ వర్షాలు కురవడంతో గేటు బిగించేందుకు సాధ్యం కాకపోవడంతో జూన్ నెలలో వాయిదా వేశారు. ఈ గేటుతో పాటు మిగిలిన 32 గేట్ల తయారీ టెండర్ దక్కించుకున్న గుజరాత్ కంపెనీ జూన్ నెల నుంచి ఇప్పటి వరకు 12 గేట్లను తయారు చేసింది. ఈ నెల 15వ తేదీలోపు మిగిలిన గేట్లను సిద్ధం చేయనున్నట్లు డ్యాం ఇంజినీర్లు చెబుతున్నారు.



**3.5 లక్షల ఎకరాల్లో పంటలు లేనట్లే!**

తుంగభద్ర జలాలపై రాయలసీమ జిల్లాల్లో ఎల్‌ఎల్‌సీ, హెచ్చెల్సీ, ఆలూరు బ్రాంచ్ కెనాల్, కేసీ కాలువల పరిధిలో 6.56 లక్షల ఎకరాల ఆయకట్టు ఉంది. ఇందులో రబీ సీజన్‌లో 3.5 లక్షల ఎకరాల్లో పంటల సాగు కావాలి. అయితే డ్యాం గేట్ల మార్పుతో సామర్థ్యాన్ని 80 టీఎంసీలకు తగ్గించారు. రబీకి నీరు ఇవ్వమని ఖరీఫ్ సీజన్‌కు ముందే బోర్డు ప్రకటించింది. అయితే వర్షాలు కురుస్తుండడంతో డ్యాంలో నీటి సామర్థ్యం (80 టీఎంసీలకు)తగ్గిపోయింది. ఇన్‌ఫ్లో ఉండడంతో రబీ ఆయకట్టుకు కూడా నీరు ఇస్తారని ఆయకట్టు రైతులు ఎదురుచూస్తున్నారు. అయితే ఈ నెలలోపు వర్షాలు నిలిచిపోయే అవకాశాలు ఉండడం, ఉన్న నీటితో ఖరీఫ్‌లో సాగు చేసిన పంటలకు డిసెంబర్ నెలాఖరు వరకు నీరు ఇవ్వాల్సి ఉండడంతో రెండో పంటలకు నీరు ఇవ్వడం సాధ్యం కాదని ఇంజినీర్లు చెబుతున్నారు. రబీలో ఎల్‌ఎల్‌సీ, హెచ్చెల్సీ, కర్ణాటక సాగు నీటి కాలువకు రోజుకు 0.89 టీఎంసీలు, నెలకు సుమారు 27 టీఎంసీల ప్రకారం వచ్చే ఏడాది ఏప్రిల్ నెలాఖరు వరకు నీరు ఇవ్వాలంటే కనీసం 110 టీఎంసీల నీరు అవసరం ఉంది. అంత నీటి లభ్యత లేదని, తాగు నీటి అవసరాలు, వేసవిని దృష్టిలో పెట్టుకొని రబీకి నీరు ఇవ్వలేమని ఇంజినీర్లు చెబుతున్నారు. ఈ నిర్ణయాన్ని ప్రకటించేందుకు ఈ నెల 7న టీబీ బోర్డు సమావేశం నిర్వహించాలని నిర్ణయించారు. అయితే ఈ సమావేశానికి కేంద్ర ఆర్థిక శాఖ తరుపున సభ్యులుగా ఉండే వ్యక్తి ఆ రోజు వచ్చేందుకు అవకాశం లేకపోవడంతో ఈ నెల 21వ తేదీకి సమావ్వేశం వాయిదా వేసినట్లు తెలుస్తుంది.

# బాబు ఎలాంటి వ్యక్తి అనేది ఎల్లో మీడియాకు తెలుసు

**తాడేపల్లి:** మతాన్ని రాజకీయాల కోసం వాడుకోవటంలో చంద్రబాబు నిష్ణాతుడు అని ఆరోపించారు మాజీ ఎమ్మెల్యే టీజేఆర్ సుధాకర్ బాబు. ఆలయాల్లో దుర్ఘటనలు జరుగు తుంటే పవన్ కళ్యాణ్ ఏం చేస్తున్నారు? అని ప్రశ్నించారు. కాశీబుగ్గ ప్రమాదం, తుపాను వైఫల్యాలను కప్పి పుచ్చటానికే మాజీ మంత్రి జోగి రమేష్ అరెస్టు అని తెలిపారు. టీడీపీ నేతల ఆధ్వర్యంలోనే నకిలీ మద్యం తయారీ అని చెప్పుకొచ్చారు. మాజీ ఎమ్మెల్యే టీజేఆర్ సుధాకర్ బాబు తాడేపల్లిలో మీడియాతో మాట్లాడుతూ..'కాశీ బుగ్గ ప్రమాద మృతులకు కోటి రూపాయల చొప్పున పరిహారం అందించాలి. ఆలయం ప్రైవేటు వారిదంటూ తప్పించుకోవాలనుకుంటే కుదరదు. వేల మంది భక్తులు ఆలయానికి వస్తుంటే పోలీసులు ఏం చేస్తున్నారు?. ప్రభుత్వ ఇంటెలిజెన్స్ వ్యవస్థ ఏం చేస్తోంది?. వీటికి సమాధానం చెప్పకుండా డైవర్షన్ రాజకీయాలు చేస్తామంటే జనం సహించరు. మతాన్ని రాజకీయాల కోసం వాడుకోవటంలో చంద్రబాబు నిష్ణాతుడు. ఆలయాల్లో దుర్ఘటనలు జరుగుతుంటే పవన్ కళ్యాణ్ ఏం చేస్తున్నారు?. డైవర్షన్ రాజకీయాలు చంద్రబాబుకు కొత్త కాదు. కాశీబుగ్గ ప్రమాదం, తుపాను వైఫల్యాలను కప్పి పుచ్చటానికే జోగి రమేష్ అరెస్టు. నకిలీ మద్యం గురించి మాట్లాడినందుకు జోగిని అరెస్టు చేశారు. ప్రతి మూడు



సీసాల్లో ఒకటి నకిలీ మద్యమే. డైవర్షన్ బాబు.. చంద్రబాబు. ప్రజలను కాపాడటానికి అధికారంలోకి వచ్చారా? లేక డైవర్షన్ రాజకీయాలు చేయడానికా?. జయచంద్రారెడ్డి, ఆయన తమ్ముడు, పీఏలను ఎందుకు వదిలేశారు?. జనార్ధనే నకిలీ మద్యం కేసు నిందితుడు. టీడీపీ నేతల ఆధ్వర్యంలోనే నకిలీ మద్యం తయారీ జరిగింది. దాన్ని ప్రశ్నించిన వారిపై అక్రమ కేసులు పెట్టి అరెస్టు చేస్తున్నారు. అమెరికాకు కూడా తెలియని టెక్నాలజీ నా దగ్గర ఉందనే చంద్రబాబు నకిలీ మద్యం తయారవుతున్న విషయం తెలియలేదా?.

**టెక్నాలజీ ఏది బాబూ?**

కాశీబుగ్గలో జనం తొక్కిసలాట గురించి నీ టెక్నాలజీ ముందే చెప్పలేదా చంద్రబాబు?. తిరుపతి తొక్కిసలాటలో భక్తులు చనిపోతే మెట్లు కడిగిన పవన్ కళ్యాణ్ ఎక్కడ ఉన్నారు?. సింహాచలం, కాశీబుగ్గ ఘటనలు ప్రభుత్వ వైఫల్యాలే. చంద్రబాబు లండన్ ఎందుకు వెళ్లారో ప్రజలకు ఎందుకు చెప్పలేదు?. మొదట అధికారిక పర్యటన అన్నారు, ఇప్పుడు వ్యక్తిగత పర్యటన అని అంటున్నారు. చంద్రబాబు వ్యక్తిగత పనులు ఏం ఉన్నాయో రాష్ట్ర ప్రజలకు చెప్పాలి. తుపాను కంట్రోల్ చేశానని చెప్పుకున్న చంద్రబాబు మరి ఎనిమిది మంది ఎలా చనిపోయారో చెప్పాలి.

**అందుకే ఎల్లో మీడియా జాకీలు..**

వాలంటీర్ వ్యవస్థ ఉన్నట్లయితే నష్టం తగ్గేది. పంట నష్టం అంచనాలు సాయంత్రానికే తెలిసేవి. ఎకరానికి లక్ష రూపాయల చొప్పున నష్టం జరిగింది. దానిపై ప్రభుత్వం ఎందుకు మాట్లాడటం లేదు?. రైతులను ఆదుకోకుండా తుపాను వారియర్స్‌కు సత్కారం అంటూ మరొక ఈవెంట్ చేశారు. వైఎస్ జగన్ పాలనలో ఒక్క హిందూ ఆలయంలో ఇలాంటి దుర్ఘటన జరిగిందా?. చంద్రబాబు పాలనా దక్షుడు కాదని ఎల్లో మీడియాకు కూడా తెలుసు. కానీ, ఆయన సీఎంగా ఉంటేనే వాటాలు పంచుకోవచ్చని ఎల్లో మీడియా జాకీలు వేస్తోంది' అంటూ వ్యాఖ్యలు చేశారు.

## జోగి రమేష్ అరెస్టు ముమ్మాటికీ అక్రమమే

-మొదటిపేజీ తరువాయి

నిస్సిగ్గుగా కుట్రలకు పాల్పడుతూ మా పార్టీకి చెందిన బీసీ నాయకుడు, మాజీ మంత్రి జోగి రమేష్‌ను అన్యాయంగా అరెస్టు చేశారు. ముమ్మాటికీ ఇది అక్రమ అరెస్టు. జోగి రమేష్ అరెస్టును తీవ్రంగా ఖండిస్తున్నాను. గత 18 నెలలుగా ప్రభుత్వం మీది.. పాలన మీది. పట్టుబడ్డ నకిలీ మద్యం మీ హయాంలోనిది. పట్టుబడ్డ వారిలో మీ పార్టీ నుంచి ఎన్నికల్లో పోటీ చేసిన ఎమ్మెల్యే అభ్యర్థి మొదలు.. మీతోనూ, మీ కొడుకుతోనూ, మీ మంత్రులతోనూ, మీ ఎమ్మెల్యేలతోనూ అత్యంత సన్నిహిత సంబంధాలు ఉన్నవారే. మీరు తయారు చేసిన మీ నకిలీ మద్యాన్ని అమ్మేది మీరు తీసుకు వచ్చిన మీ ప్రైవేటు లిక్కర్ షాపుల్లో.. మీ కార్యకర్తలు, నాయకులు నడిపే బెల్టు షాపులు, పర్మిట్ రూముల్లోనే. మరి తయారీ మీది, చేసిన వారు మీ వారు, అమ్మేదీ మీ వారే.. కానీ బురదజల్లేది, అక్రమ అరెస్టులు చేసేది మాత్రం మావాళ్లని. నిన్న కాశీబుగ్గ ఆలయంలో తొక్కిసలాటకు కారణమైన ప్రభుత్వ వైఫల్యాల నుంచి ప్రజల దృష్టి మళ్లించడానికి, మోంథా తుపాను కారణంగా కుదేలైన రైతుల గోడును పక్కదోవ పట్టించడానికి ఈ అక్రమ అరెస్టుకు పాల్పడి, దుర్మార్గానికి ఒడిగట్టారు. నకిలీ మద్యం వ్యవహారంపై సీబీఐ విచారణ జరిపించాలంటూ జోగి రమేష్ హైకోర్టులో పిటిషన్ వేసిన మరుసటి రోజే అరెస్టుకు దిగారంటే మీరు ఎంతగా భయపడుతున్నారో అర్థం అవుతోంది చంద్రబాబు గారూ.. నకిలీ మద్యం వ్యవహారంలో మీ ప్రమేయం, మీ మనుషుల ప్రమేయం లేకపోతే సీబీఐ చేత విచారణకు భయమెందుకు చంద్రబాబు గారూ? ఎందుకు వెనకడుగు వేస్తున్నారు? మీ జేబులో ఉన్న సిట్ మీరు ఏం చెబితే అది చేస్తుంది. మీరు సిట్ అంటే సిట్.. స్టాండ్ అంటే స్టాండ్. మీ మాఫియా వ్యవహారాల మీద మీరే విచారణ చేయించడం హాస్యాస్పదం కాదా? ఇలాంటి రాక్షస పాలనలో మీ నుంచి ఏమి ఆశించగలం!?.

## లండన్ చేరుకున్న సీఎం చంద్రబాబు



అమరావతి

ముఖ్యమంత్రి చంద్రబాబు దంపతులు వ్యక్తిగత పర్యటన నిమిత్తం లండన్ చేరుకున్నారు. వారికి లండన్‌లోని తెలుగు కుటుంబాలు ఘనస్వాగతం పలికాయి. వారిని ఆప్యాయంగా పలుకరించిన చంద్రబాబు అందరితో ఫొటోలు దిగారు. 4న ప్రతిష్ఠాత్మక సంస్థ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ డైరెక్టర్స్(ఐవోడీ) నుంచి భువనేశ్వరి రెండు అవార్డులు అందుకోనున్నారు. డిస్టింగ్విష్డ్ ఫెలోషిప్ 2025 అవార్డును ఎన్టీఆర్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ హెూదాలో, ఎక్సలెన్స్ ఇన్ కార్పొరేట్ గవర్నెన్స్ విభాగంలో గోల్డెన్ పీకాక్ అవార్డును హెరిటేజ్ ఫుడ్స్ వీసీ, ఎండీ హెూదాలో స్వీకరించనున్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొనేందుకు చంద్రబాబు లండన్ వచ్చారు. కాగా, ఈ పర్యటనలో భాగంగా సీఎం సోమవారం పలువురు పారిశ్రామికవేత్తలతో భేటీ కానున్నారు. 14, 15 తేదీల్లో విశాఖలో జరగనున్న భాగస్వామ్య సదస్సుకు వారిని ఆహ్వానించనున్నారు. అక్టోపస్ ఎనర్జీ గ్రూప్ డైరెక్టర్ క్రిస్ ఫిట్జ్ గెరాల్డ్, హిందూజాకు చెందిన వివిధ సంస్థల చైర్మన్లు అశోక్ హిందూజా, ప్రకాశ్ హిందూజా, షోమ్ హిందూజాతో భేటీ కానున్నారు. రోల్స్ రాయిస్ గ్రూప్ చీఫ్ ట్రాన్స్‌ఫర్మేషన్ ఆఫీసర్ నిక్కి-గ్రాడీ స్మిత్, శ్రామ్ అండ్ మ్రామ్ సంస్థ చైర్మన్ శైలేశ్ హీరానందాని, శ్యామ్‌కో హెూల్డింగ్స్ చైర్మన్ సంత్‌పకుమార్ తదితరులతో సమావేశమవుతారు. సీఐఐ నేతృత్వంలో ఏర్పాటు చేసిన రౌండ్ టేబుల్ సమావేశంలో పాల్గొంటారు. లండన్‌లో భారత్ హైకమిషనర్ దొరైస్వామితోనూ సీఎం సమావేశం కానున్నారు.

## తుఫాన్ నష్టంపై త్వరలో నివేదిక

చోడవరం

జిల్లాలో తుఫాన్‌కు దెబ్బతిన్న పంటలు, ఆస్తి నష్టంపై అంచనాలు వేస్తున్నారని, త్వరలోనే ప్రభుత్వానికి నివేదిస్తామని జిల్లా ఇన్‌చార్జి మంత్రి కొల్లు రవీంద్ర తెలిపారు. ఆదివారం ఆయన స్థానిక ఎమ్మెల్యే కేఎస్ఎన్ఎస్ రాజుతో కలిసి భోగాపురం వద్ద శారదా నది గట్లను, రాయపురాజుపేటలో కొట్టుకుపోయిన వంతెనను పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, శారదా పరీవాహక ప్రాంతాల్లో పరిస్థితిని పరిశీలించామని, రైతుల సమస్యలు పరిష్కరించేందుకు ప్రభుత్వం చర్యలు చేపడుతుందన్నారు. తుఫాన్ నష్టానికి సంబంధించి సీఎం చంద్రబాబునాయుడు అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా నివేదికలు తెప్పించుకుంటున్నారని, తుఫాన్ బాధితులకు ఇప్పటికే అత్యవసర సహాయ కార్యక్రమాలు పూర్తయ్యాయని చెప్పారు. రహదారులు, ఇరిగేషన్, ఇతర రంగాలకు సంబంధించి దశలవారీగా మరమ్మతు పనులు చేపడతామని తెలిపారు. నదుల గట్లను పటిష్ఠం చేయాల్సిన అవసరం వుందని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా భోగాపురంలో మహిళా రైతులు మంత్రిని కలిసి, నది గట్టుకు కోతకు గురైన ప్రదేశంలో రక్షణ గోడను నిర్మించాలని, లేకపోతే భవిష్యత్తులో గండి పడి తీవ్ర నష్టం వాటిల్లుతుందని చెప్పారు. రక్షణ గోడ ఆవశ్యకతను ఎమ్మెల్యే రాజు కూడా మంత్రికి వివరించారు. రాయపురాజుపేటలో ఎర్రిగెడ్డపై వంతెన, రోడ్డు నిర్మాణం, ఊరగెడ్డపై వంతెన నిర్మాణం చేపడితే రైతులకు ఉపయోగకరంగా ఉంటుందని ఎమ్మెల్యే వివరించారు.

**బీఎన్ రోడ్డు పనులు నెల రోజుల్లో ప్రారంభం**

చోడవరం నియోజకవర్గం పరిధిలో దెబ్బతిన్న బీఎన్ రోడ్డు పనులను నెల రోజుల్లో ప్రారంభించేలా చర్యలు తీసుకున్నామని మంత్రి రవీంద్ర తెలిపారు. సంబంధిత కాంట్రాక్టర్‌తో మాట్లాడామని, ఆర్థిక శాఖ క్లియరెన్స్‌కు సంబంధించి నెలకొన్న సమస్యపై చర్చించామని, వీలైనంత త్వరలో ఈ పనులు ప్రారంభం కావడానికి అవకాశం ఉందని చెప్పారు. మంత్రి వెంట టీడీపీ నాయకులు మల్లునాయుడు, పెదబాబు, పూతి కోటేశ్వరరావు, గవర కార్పొరేషన్ డైరెక్టర్ బొడ్డేడ గంగాధర్, మత్స్యరాజు, పల్లా అర్జున్, రామునాయుడు, సకురు కోటేశ్వరరావు, భోగాపురం రాము, కొట్టాపు చిన్న, నేమాల హరి తదితరులు వున్నారు.

## మన అమ్మాయిల మహాద్భుతం

టాస్ చేజారి బ్యాటింగ్ చేయాల్సి వచ్చినా.. తొలి వికెట్‌కు శతక భాగస్వామ్యం.. 27 ఓవర్లకు స్కోరు 162/1.. ఆ ఊపు చూస్తే 350 కొట్టేయబోతున్నాం, అలవోకగా మ్యాచ్ గెలిచేయబోతున్నాం అని ధీమా! కానీ చివరికి చూస్తే లక్ష్యం 299 పరుగులే. ఇదే వేదికలో సెమీఫైనల్లో మన జట్టు ఛేదించిన స్కోరు కంటే ఇది 40 తక్కువే. మరి ఈ స్కోరును కాపాడుకోగలరా అన్న అనుమానం! కెప్టెన్ ముందుండి నడిపించగా సఫారీ జట్టు 39 ఓవర్లకు 207/5తో నిలిచిన సమయాన లోలోన గుబులు! కానీ సెమీస్‌లో ఆస్ట్రేలియాపై సాధించిన విజయం గాలివాటం కాదని చాటుతూ.. తమది సిసలైన ఛాంపియన్ జట్టని రుజువు చేస్తూ.. హర్మన్‌ప్రీత్ సేన ఒక్కసారిగా జూలు విదిల్చింది. పదకొండు మందీ ప్రాణం పెట్టి ఆడగా.. జట్టంతా చేయి చేయి కలిపి సమష్టిగా కదలగా.. కలల కప్పును ఒడిసిపట్టింది. ఆఖరి పోరులో దక్షిణాఫ్రికాపై అద్భుత విజయంతో తొలిసారి ప్రపంచ ఛాంపియన్‌గా అవతరించింది.

# విశ్వం వాయిస్

అవినీతిపై- అక్షరసమరం...



కాకినాడ తూర్పు గోదావరి
డా బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ

సోమవారం, 03 నవంబర్ 2025




www.viswamvoice.com

తొక్కిసలాటలో మరణించిన వారి ఆత్మకు శాంతి చేకూరాలని

## వైసిపి శ్రేణుల క్యాండిల్ ర్యాలీ



**అమలాపురం టౌన్, విశ్వం వాయిస్ న్యూస్ :** శ్రీకాకుళం జిల్లా కాశీబుగ్గ వెంకటేశ్వర స్వామి ఆలయ సన్నిధిలో తొక్కిసలాటలో మరణించిన వారికి శాంతి కలగాలని అమలాపురంలో వైసీపీ పార్టీ శ్రేణులు ఆదివారం కొవ్వొత్తులు వెలిగించి ర్యాలీ నిర్వహించారు. అమలాపురం శాంతినియోజకవర్గం వైసీపీ పార్టీ కోఆర్డినేటర్ శ్రీకాంత్ ఆధ్వర్యంలో హై స్కూల్ సెంటర్ నుండి గడియార స్తంభం సెంటర్ వరకు అమలాపురం నియోజకవర్గం వైసీపీ పార్టీ వైసిపి పార్టీ శ్రేణులు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీలు కుడిపూడి సూర్యనారాయణ రావు, బొమ్మి ఇజ్రాయిల్, నాయకులు గన్నవరపు సూర్యనారాయణ, పాముల రాజేశ్వరి దేవి, పితాని బాలకృష్ణ, పొన్నాడ వెంకట సతీష్ కుమార్, కర్రీ పాపారాయుడు, పందిరి శ్రీహరి,మట్టపర్తి నాగేంద్ర, గోవ్వాల రాజేష్, కర్రీ రాఘవులు, పొగాకు శ్రీను, ఒంటెద్దు వెంకన్న నాయుడు, సుధా గణపతి. చింతారామకృష్ణ, వాసంశెట్టి సత్యనారాయణ, సరళ్ల రామకృష్ణ. ఈతకోట శ్రావణ్, పుత్రేవు చందు, నాగబత్తుల కొండ, పాల్గొన్నారు.

కాశీబుగ్గ ఆలయ తొక్కిసలాట తొమ్మిది మంది మరణాలపై

## ఎమ్మెల్సీ తోట తీవ్ర విమర్శలు



**మండపేట టౌన్, విశ్వంవాయిస్ న్యూస్ :** శ్రీకాకుళం జిల్లా కాశీబుగ్గలోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో జరిగిన తొక్కిసలాట ఘటనలో సుమారు 9 మంది మరణించడం అతి బాధాకరమని మండపేట వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తరపున రాష్ట్ర సభార్డినేటర్ కమిటీ చైర్మన్, ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు ప్రగాఢ సంతాపాన్ని తెలిపారు. రాజకీయాలను పక్కన పెట్టి చనిపోయినవారి కుటుంబాలకు వైసీపీ పార్టీ తరపున తమ పూర్తి మద్దతు ఉంటుందన్నారు. ఈ ప్రభుత్వం ఏర్పడిన 18 నెలల్లో ఇటువంటి దుర్ఘటనలు మూడుసార్లు జరగడం దురదృష్టకరమని తోట త్రిమూర్తులు తీవ్రంగా విమర్శించారు. తిరుమల తిరుపతి దేవస్థానంలో చరిత్రలో ఎన్నడూ లేని విధంగా తొక్కిసలాటలో చాలామంది మరణించారన్నారు. అంతేకాకుండా సింహాచలం ఆలయంలో గోడ కూలిపోవడంతో కొంతమంది ప్రాణాలు కోల్పోయారని , ఇప్పుడు కాశీబుగ్గ శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలోనూ ఇదే రకమైన దుర్ఘటన జరగడం దురదృష్టకరమన్నారు. కూటమి ప్రభుత్వం ప్రత్యేక ఏర్పాట్లు తీసుకోకపోవడం వల్ల ఈ తొక్కిసలాట చోటు చేసుకుందన్నారు. ప్రభుత్వం ఎక్స్‌గ్రేషియా ప్రకటించడం వాళ్ళ బాధ్యత అయినప్పటికీ ఇటువంటి ఘటనలు జరగకుండా ముందస్తు భద్రత చర్యలు తీసుకోవడంలో కూటమి ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని తోట ఆరోపించారు. ఇది ప్రైవేటు ఆలయమని చెప్పడం సిగ్గుమాలిన చర్యగా అభివర్ణించారు. భక్తులు దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆధ్వర్యంలో ఉన్న ఆలయాలకు లేదా వారికి ఇష్టమైన దేవాలయాలకు వెళ్తారు. ఏర్పాట్లు చేయకపోవడం పూర్తిగా కూటమి ప్రభుత్వం వైఫల్యమన్నారు. ఏకాదశి శనివారం కావడంతో కార్తీక మాసంలో ప్రత్యేక విశ్వాసాలు, భక్తి శ్రద్ధలతో పూజలు చేస్తారు దీనికి ప్రభుత్వం ముందస్తు భద్రతా చర్యలు తీసుకోకపోవడం దురదృష్టమన్నారు. ఈ సంఘటనల దృష్ట్యా వాడపల్లి దేవాలయంలో భక్తుల రద్దీపై ప్రత్యేక చర్యలు తీసుకోవడం ప్రభుత్వం కనీస బాధ్యత అని గుర్తు చేశారు. ప్రైవేటు ఆలయాలు అనే వాదనను కూటమి ప్రభుత్వం తెరమీదకు తీసుకురావడం సిగ్గుచేట. ఈ విషయంలో ప్రభుత్వ అసమర్థత, నిర్లక్ష్యం తేటతెల్లమవుతుందని త్రిమూర్తులు ఎద్దేవా చేశారు. కార్తీక మాసంలో భక్తులకు ఎలాంటి అవాంతరాలు జరగకుండా దేవాదాయ ధర్మాదాయ శాఖ ద్వారా పూర్తి ఏర్పాట్లు చేయాలని హెచ్చరించారు. ఇటువంటి దుర్ఘటనలు మూడుసార్లు జరగడం ప్రభుత్వ వైఫల్యమా కాదా అనేది తమ విజ్ఞతకు వదిలేస్తున్నామన్నారు. ఇలాంటి చర్యలు పునరావృతం కాకూడదు అని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కో ఆప్షన్ సభ్యులు రెడ్డి రాజబాబు, కౌన్సిలర్లు, ఆర్.టి. ఐ విభాగం కన్వీనర్ మందపల్లి రవి, పార్టీ జిల్లా జనరల్ సెక్రటరీ యర్రగుంట అయ్యప్ప, రాష్ట్ర పార్టీ ఎస్.సి. సెల్ సెక్రటరీ పలివెల సుధాకర్, సలాది వీరబాబు, ఐటి వింగ్ కన్వీనర్ యరమాటి వెంకన్నబాబు, కోళ్ళ శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## సుంకవల్లికి అరుదైన సత్కారం..

అక్షరశిల్పి పురస్కారం అందజేత



**దేవరపల్లి, విశ్వం వాయిస్ న్యూస్ :** మేథస్సుకు పదును పెట్టి, మనసును స్పృశింప చేస్తే కలం కదం తొక్కి,అక్షరం ఆయుధమవుతుందని, పదునైన ప్రసంగాలు, ఉత్తేజ పరిచే రచనలతో యువతను, భావితరాలను తీర్చిదిద్దవచ్చునని సామాజిక విశ్లేషకులు, మోటివేషనల్ స్పీకర్ సుంకవల్లి సత్తిరాజు పేర్కొన్నారు. హైదరాబాద్‌లోని పూర్వపు పొట్టి శ్రీరాములు తెలుగు యూనివర్శిటీలో ఆంధ్రప్రదేశ్‌లోని దేవరపల్లి మండలం సంగాయిగూడెం గ్రామానికి చెందిన సుంకవల్లి సత్తిరాజుకు విశ్వజనని ఫౌండేషన్ "అక్షర శిల్పి" అవార్డునిచ్చి గౌరవించింది. రాజకీయ, సామాజిక, సాంస్కృతికసాహితీ కళా రంగాలకు చెందిన పలువురు ప్రముఖులు పాల్గొన్న అవార్డుల ప్రధానోత్సవంలో విశ్వజనని ఫౌండేషన్ చైర్మన్ బొగ్గారపు బ్రహ్మానందం మాట్లాడుతూ సుంకవల్లి సత్తిరాజు వివిధ రంగాల్లో కనబరిచిన ప్రతిభకు రచనా పటిమకు గుర్తింపుగా అక్షర శిల్పి అవార్డు ప్రధానం చేయడం జరిగిందని పేర్కొన్నారు. నిజమైన ప్రతిభకు సుంకవల్లి సత్తిరాజు నిదర్శనమని, ఎలాంటి ప్రతిఫలాపేక్ష లేకుండా తన అభిరుచిని ఆశయంగా మార్చుకుని, తన ప్రత్యేకతను చాటుకుంటూ, వివిధ అంశాలపై భావి తరాలకు, యువతకు మార్గ నిర్దేశనం చేస్తూ, ప్రతిభను ప్రోత్సహిస్తూ,మరో వైపు తన రచనా విశిష్టతతో అక్షర సేద్యం చేస్తూ, 'అక్షర శిల్పి'అవార్డును పొందడం పట్ల పలువురు అభినందించారు.

## నగరాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేస్తాం..

24వ డివిజన్లో పెన్షన్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్

**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** ప్రజల జీవితాల్లో వెలుగులు నింపడమే నిజమైన సంక్షేమమని రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ అన్నారు.పేదల సేవలో కార్యక్రమంలో భాగంగా స్థానిక 24వ డివిజన్లో అర్హులకు పెన్షన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి అధికారంలోకి రావడంతోనే ప్రజల జీవన ప్రమాణాల పెంపునకు మొదటి అడుగు పడిందన్నారు. సమాజమే దేవాలయం.. ప్రజలే దేవుళ్లు అని ఎన్టీఆర్ చెప్పారు... ఆయన స్ఫూర్తితో కూటమి ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. పేదలపై శ్రద్ధ పెడతాం.. అనునిత్యం వినూత్నంగా ఆలోచిస్తాం... ఆర్థిక అసమానతలు లేని సమాజం చూడాలన్నదే తమ ప్రభుత్వ ధ్యేయమన్నారు. షరతుల్లేని సంక్షేమం అందించడం వల్ల కూటమి ప్రభుత్వం పట్ల ప్రజలు సంతృప్తిగా, ఆనందంగా, నమ్మకంగా ఉన్నారన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన ప్రతిమాట... ప్రతి హామీ నెరవేరుస్తున్నామని అన్నారు. నగరంలో ఇటీవలే 6 వేల రైస్ కార్డులు ఇవ్వడం జరిగిందని తెలిపారు. మరో రెండు నెలల్లో కొత్త పెన్షన్లు అందించడం జరుగుతుందన్నారు. నగరాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేయడం జరుగుతొందన్నారు. నగరంలోని రోడ్లకు పడిన ప్రతి గుంతను పూడ్చే కార్యక్రమాన్ని త్వరలోనే ప్రారంభించడం జరుగుతుందన్నారు.

# అంగరంగ వైభవంగా నరసన్న తెప్పోత్సవ మహోత్సవం

కనులారా తిలకించి పులకించిన భక్తులు





**కోరుకొండ, విశ్వం వాయిస్ న్యూస్ :** కోరుకొండ స్వయంభు శ్రీ లక్ష్మీ నరసింహస్వామి వారి తెప్పోత్సవ మహోత్సవాన్ని యావన్మంది భక్తులు కనులారా తిలకించి భక్తి పార్వశంతో పులకించారు. ఆదివారం కార్తీకమాస క్షీరాబ్ధి ద్వాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని శ్రీ లక్ష్మీ నరసింహస్వామి వారిని పల్లకిపై గిరి ప్రదక్షణగా దేవుని పాపనాసిని వద్దకు తోడుకొని వెళ్లి, ఆలయ వంశపారం పర్య ధర్మకర్త ఎస్పి రంగరాజ బట్టర్ ఆధ్వర్యంలో వేద పండితులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం హంస తెప్పోత్సవంపై స్వామి అమ్మవార్లను మూడు మార్లు ప్రదక్షణ గావించి, అనంతరం సేవా కాలం నిర్వహించారు. యావన్మంది భక్తులు స్వామివారి తెప్పోత్సవ మహోత్సవం



తిలకిస్తూ, నరసన్న నామ స్మరణలతో ఆ ప్రాంగణం ఆధ్యాత్మిక వాతావరణాన్ని సంతరించుకుంది. తెప్పోత్సవం తిలకించిన భక్తులు భక్తి పారవశ్యంతో గోవింద నామస్మరణ స్మరిస్తూ, తీర్థప్రసాదాలు స్వీకరించారు. స్వామి వారి సేవాకాలానంతరం శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ వెంకటలక్ష్మి దంపతులకు పండితులు వేద ఆశీర్వచనాలతో సత్కరించారు. అంతరం స్వామి అమ్మవార్ల గ్రామోత్సవం నిర్వహించారు. సర్కిల్ ఇన్స్పెక్టర్ సత్య కిషోర్ ఆధ్వర్యంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో బత్తుల బలరామకృష్ణ వెంకటలక్ష్మి దంపతులు, తనకాల నాగేశ్వరరావు, బత్తుల వందనాంబిక, కర్రి లక్ష్మిసరోజ గణేష్, కటకం చలం, అద్దాల శ్రీను, బదిరెడ్డి దొర, అడపా వీరబాబు, బదిరెడ్డి రాజా, పుప్పాల వెంకటరత్నం, అన్నవరం దేవస్థానం అధికారులు, పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు.

## లండన్ పర్యటనకు బయలుదేరిన మంత్రి కందుల దుర్గేష్

ఆంధ్రప్రదేశ్‌ను ప్రపంచ పర్యాటక గమ్యస్థానంగా తీర్చిదిద్దడమే లక్ష్యం : మంత్రి కందుల దుర్గేష్



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** రాష్ట్ర పర్యాటక రంగ అభివృద్ధి,అంతర్జాతీయ స్థాయిలో ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక గుర్తింపు తెచ్చే దిశగా పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ లండన్ పర్యటనకు శనివారం రాత్రి బయలుదేరారు. రాజమహేంద్రవరం విమానాశ్రయం నుంచి ముంబయి చేరిన మంత్రి దుర్గేష్, ఆదివారం ఉదయం ముంబయి విమానాశ్రయం నుండి నేరుగా లండన్ పయనమయ్యారు. నవంబర్ 4 నుండి 6 వరకు లండన్‌లో జరుగనున్న "వరల్డ్ ట్రావెల్ మార్కెట్ (డబ్ల్యుటిఎం) - 2025" గ్లోబల్ సమ్మిట్‌లో ఆయన పాల్గొననున్నారు. ఈ సదస్సులో పర్యాటక రంగానికి సంబంధించిన నూతన ఆవిష్కరణలు, పెట్టుబడుల అవకాశాలు, అంతర్జాతీయ భాగస్వామ్యాలపై చర్చలు జరగనున్నాయి. మంత్రి దుర్గేష్ ఈ వేదిక ద్వారా రాష్ట్ర పర్యాటక సామర్థ్యాలను ప్రపంచానికి పరిచయం చేయనున్నారు. స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు,



అధికారులు మంత్రి దుర్గేష్ పర్యటనకు శుభాకాంక్షలు తెలియజేశారు. పర్యాటక రంగంలో రాష్ట్రానికి కొత్త దిశా నిర్దేశం కలిగించే ప్రయత్నంగా ఈ పర్యటనను పలువురు అభినందించారు.

## జిల్లా కబడీ అసోసియేషన్ ఆధ్వర్యంలో సబ్ జూనియర్ కబడ్డీ సెలెక్షన్స్

కూటమి ప్రభుత్వంలో క్రీడలను ప్రోత్సహం - ముఖ్య అతిథిగా పాల్గొన్న శాప్ డైరెక్టర్ పి.రవీంద్ర







**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** కూటమి ప్రభుత్వం క్రీడలను ప్రోత్సహిస్తుందని శాప్ డైరెక్టర్ పి.రవీంద్ర పేర్కొన్నారు. ఆదివారం రాజమండ్రి ఎస్కేవీటీ డిగ్రీ కాలేజీలో తూర్పుగోదావరి జిల్లా కబడీ అసోసియేషన్ ఆధ్వర్యంలో సబ్ జూనియర్ కబడ్డీ సెలెక్షన్స్ పోటీ లు నిర్వహించారు. ఈ పోటీలకు ముఖ్య అతిథిగా హాజరైన శాప్ డైరెక్టర్ పి.రవీంద్ర మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం క్రీడలను ప్రోత్సహించడంలో భాగంగా 43 వేల స్కూల్స్ కు స్పోర్ట్స్ కిట్స్ మంజూరు అయినట్లు తెలిపారు. స్కూల్ డ్రిల్ మాస్టర్ కోరుకున్న క్రీడా పరికరాలు అందజేయడం జరుగుతుందని తెలిపారు. 28,500 రకాల క్రీడా పరికరాలు స్కూల్స్‌కు అందజేయడం జరుగుతుందని అన్నారు. వీటిలో టేబుల్ టెన్నిస్, వాలీబాల్, క్రికెట్ కిట్స్ తదితర పరికరాలు అందజేయడం జరుగుతుందని



తెలిపారు. కూటమి ప్రభుత్వం 421 మందికి టీచర్ ఉద్యోగాల కు ఎంపిక అయ్యారని అన్నారు. తూర్పుగోదావరి జిల్లా కబడ్డీ అసోసియేషన్ చైర్మన్ జీ.చంద్రశేఖర్ మాట్లాడుతూ సబ్ జూనియర్స్ సెలెక్షన్స్ లో ఎంపిక అయిన క్రీడాకారులు కర్నూల్ లో జరిగే రాష్ట్రస్థాయి పోటీల పాల్గోంటారని వివరించారు. తూర్పుగోదావరి జిల్లా కబడీ అసోసియేషన్ సెక్రెటరీ బురిడి త్రిమూర్తులు మాట్లాడుతూ శాప్ డైరెక్టర్ పి.రవీంద్ర,సీనియర్ క్రిడాకారులు రామచంద్ర రావు,కబడ్డీ అసోసియేషన్ చైర్మన్ జీ.చంద్రశేఖర్ లు ఈ సెలక్షన్స్ కు హాజరు కావడం ఆనందంగా ఉందని అన్నారు.జిల్లాలో 19 మండలాలు నుంచి క్రీడా కారులు పాల్గొన్నారని తెలిపారు.ఈ పోటీలలో ఎంపికైన క్రీడాకారులు నవంబర్ 7వ తేదీ నుంచి 9వ తేదీ వరకు కర్నూల్‌లో జరిగే పోటీలలో పాల్గొంటారని తెలిపారు. నవంబర్ 27వ తేదీ నుంచి 30వ తేదీ వరకు తమిళనాడులో జరిగే రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ క్రీడాకారులు రామచంద్రరావు, డాక్టర్ లంక సత్య నారాయణ, ఎస్.కుమార్, బి.ఏలియ, బి.అర్జున్, కే.వీర్రాజు, పీడీలు మల్లికార్జునరావు, ఎస్.వీరబాబు, సంతోష్, సుగుణ తదితరులు పాల్గొన్నారు.

## రత్నం ఆర్గనైజేషన్ ఆధ్వర్యాన సిద్ధా మేఘన, వర్షితల పుట్టినరోజు సేవలు

ఆనంద నిలయంలో హాస్టల్‌కు వైట్ బోర్డు, గ్లాసులు, శీతాకాలం రక్షణ వస్తువులు పంపిణీ

**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** స్థానిక సుబ్బారావుపేట లోగల సాంఘిక సంక్షేమ వసతి గృహం (ఆనంద నిలయం)లో ఆదివారం చాంబర్ డైరెక్టర్ సిద్ధా గిరి కుమార్, మేఘన, వర్షితల పుట్టినరోజు సందర్భంగా రత్నం ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. విద్యార్థుల మధ్య మేఘన, వర్షతలు కేక్ కట్ చేశారు. హాస్టల్‌కి అవసరమైన వైట్ బోర్డు, స్టీల్ గ్లాసులు, శీతాకాలంలో చెవుల రక్షణ పరికరాలు, పెన్నులు, చాక్లెట్లు, కేకులు, ఫ్రూట్ జ్యూస్‌లు పంపిణీ చేశారు. ఎస్సీ, ఎస్టీ



ఉద్యోగుల సంఘం రాష్ట్ర నాయకులు కోరుకొండ చిరంజీవి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సిద్ధా గిరి,అమృత దంపతులు, రత్నం ఆర్గనైజేషన్ వ్యవస్థాపకులు దారా ఏసురత్నం, ఎస్సీ, ఎస్టీ అసోసియేషన్ నాయకులు ఉసురుమర్తి రామారావు, నక్కా వెంకట రత్నరాజు, అర్థాల కుమార్ బాబు, భాష, దానవాయిబాబు, ఎన్.మూర్తి, వవసతిగృహం సంక్షేమ అధికారి ఇసుకపట్ల రాజేష్‌లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ సిద్ధాగిరి చేస్తున్న సేవా కార్యక్రమాలను కొనియాడారు. హాస్టల్ విద్యార్థులకు ఏ అవసరం అని ఆయన్ను సంప్రదించిన కాదనకుండా సమకూర్చుతున్నారని ధన్య వాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా సిద్ధా గిరి, అమృత దంపతులను శాలు వాతో సత్కరించారు.

# ఎడిటర్ వాయిస్

## ఆపత్కాలంలో ఆసరా ఏది?

తెలుగు రాష్ట్రాలను కంటి మీద కునుకు లేకుండా చేసిన మొంథా తుపాను చివరకు ప్రశాంతంగా ముగిసినా ఎడతెరిపి లేని వర్షాలతో లక్షలాది ఎకరాల పంటలకు తీవ్ర నష్టం కలిగించింది. రెండు చోట్లా నదులూ, వాగులూ, వంకలూ, గెడ్డలూ ఉధృతంగా ప్రవహించి కట్టలు తెంచుకుని జనావాసాలను ముంచెత్తాయి. సముద్రంలో పెను తుపానుగా బలపడి ప్రళయ భీకర రూపంతో భయపెడుతూ వచ్చిన తుపాను, తీరానికి దాదాపు 100 కిలోమీటర్ల దూరంలో ఉండగా ఏర్పడిన 'విండ్ షీర్'(గాలికోత) ధాటికి విచ్ఛిన్నమై శాంతించిందని వాతావరణ నిపుణులంటున్న మాట. దీని ప్రభావంతో ఆంధ్రప్రదేశ్‌లోని తీరప్రాంతాల్లో 15 లక్షల ఎకరాల్లోని వివిధ పంటలు దెబ్బతిన్నాయి. ఇందులో వరి విస్తీర్ణమే 11 లక్షలంటున్నారు. తెలంగాణలో దాదాపు 14 జిల్లాలు మొంథా ప్రభావంతో కుండపోత వర్షాలతో ఇక్కట్లపాలయ్యాయి. పలు జిల్లాల్లో పంటలు దెబ్బతినటంతో పాటు కొనుగోలు కేంద్రాలకు తరలించిన ధాన్యం సైతం నీట మునిగింది. ప్రకృతి వైపరీత్యాల ఆనవాళ్లను ముందుగా గుర్తించే సాంకేతికత అందుబాటులో కొచ్చి తుపాను తాకిడి ప్రాంతాల్లోని ప్రజలను సహాయ శిబిరాలకు తరలించటం సులభ మవుతోంది. కానీ అది మాత్రమే సరిపోదు. విపత్తులొస్తే... పంట నష్టం ఏర్పడితే జరగ గల నష్టాన్ని అంచనా వేసుకుని పంటల బీమా పథకాలను అమలు చేయాలి. ఇన్‌పుట్ సబ్సిడీలివ్వాలి. రైతులకు ఆసరాగా నిలిచే 'రైతు భరోసా' వంటి పథకాలుండాలి. ఆర్బీకేలు అన్ని విధాలా సాయపడాలి. పంట దిగుబడులకు గిట్టుబాటు ధరలుండాలి. ఎన్నో తుపాన్లు చూశానని ఏపీ ముఖ్యమంత్రి స్వోత్కర్షకు పోతున్నారు. నిజమే... ఆయన వచ్చి నప్పుడల్లా అయితే తుపాన్లు లేదా కరువు కాటకాలు రివాజైన సంగతి తెలుసు. మరి ఎన్నో తుపాన్లు చూసిన నేతకు ఆపత్కాలంలో అక్కరకొచ్చే ముందస్తు చర్యలు తీసు కోవాలన్న స్పృహ ఎందుకు అడుగంటింది? అంతకుముందు జగన్ ప్రభుత్వ హయాంలో 85 లక్షల మంది రైతులకు లబ్ధి కలిగేలా దాదాపు 70 లక్షల ఎకరాల్లో ఉచిత పంటల బీమా పథకం అమలు చేశారు. అందువల్ల విపత్తుల బారిన పడిన 54.5 లక్షలమంది రైతులకు రూ. 7,802 కోట్లు బీమా పరిహారం లభించింది. కానీ తన ఏలుబడి మొదల య్యాక బాబు వీటన్నిటినీ ఎలా విస్మరించగలిగారు? ఆర్బీకేలను భ్రష్టుపట్టించారు. ఇన్‌పుట్ సబ్సిడీలు అటకెక్కాయి. నిరుడూ, ఈ ఏడాదీ ఈ సబ్సిడీల రూపేణా ఒక్క రూపాయి అందించింది లేదు. బాబు సర్కారు నిర్వాకం వల్ల ఇప్పుడు పంట రుణాలు తీసుకున్న 19 లక్షల మంది రైతులకు మాత్రమే బ్యాంకులు కల్పించిన బీమా సదుపాయం ఉంది. మొంథా వల్ల తీవ్రంగా నష్టపోయిన మిగతా 66 లక్షల మంది రైతులు ఏం కావాలి? 'రైతు భరోసా' పేరు మార్చి 'అన్నదాత సుఖీభవ' అన్నారు. పేరేదైతేనేం... ఈ రెండేళ్లలో ప్రతి రైతుకూ ఇంతవరకూ రూ. 40,000 చొప్పున నగదు అందాలి. కానీ ఇచ్చిందెంత? కేవలం రూ.5,000! అనుభవశాలి చేయాల్సిన పనేనా ఇది?! ప్రభుత్వం నుంచి ఏదో రూపేణా సాయం అందుతుంటే, పంటలకు బీమా సదుపాయం ఉంటే, దిగుబడులకు గిట్టుబాటు ధరలు అందజేస్తే ఇలాంటి కష్టకాలంలో నిండా మునిగిపోయామన్న దిగులు రైతులను ఆవరించేది కాదు. అవన్నీ ఎగ్గొట్టినందుకు దోషిగా నిలబడాల్సింది పోయి రైతులతో ఆయన పరిహాసమాడుతున్నారు. ప్రచార యావ శ్రుతి మించి ఆర్టీజీఎస్ కేంద్రంలో కూర్చుని తుపాను నిలువరించినట్టు తెగ ప్రచారం చేసుకుంటున్నారు. పునరావాస కేంద్రాల్లో ప్రజలు తిండి, నీళ్లు లేక అలమటిస్తున్నట్టు మీడియాలో వస్తున్న వార్తలు అసలు చూస్తున్నారా? అక్కడక్కడ తూ తూ మంత్రంగా సాయం చేసి చాటుకోవటం తప్ప బాధితులందరికీ అందజేయాలన్న సంకల్పం ఏదీ? కొన్నిచోట్ల వైఎస్సార్ కాంగ్రెస్ తదితర పక్షాలు సహాయ కార్యక్రమాల్లో పాల్గొనటం



ఎడిటర్ : కె. సునీల్‌కుమార్

# కానరాని మీడియా స్వేచ్ఛ...

ప్రజాస్వామ్యంలో నాలుగో స్థంభమైన మీడియా రంగానికి కష్టకాలం దాపురించింది. మీడియా కు స్వేచ్ఛ, జర్నలిస్టులకు రక్షణ ఎండ మావులే అవుతు న్నాయి. గత కొన్నేళ్లలో ప్రపంచం లోని పలు దేశాలలో దాదాపు వెయ్యి మంది జర్నలిస్టులు విధి నిర్వహణలో హత్యకు గురయ్యారు. మన దేశం లోనూ హత్యలకు, చిత్ర హింసలకు, దాడులకు గుర వుతున్న సంఘటనలు లేక పోలేదు. మే 3వ తేదీ "ప్రపంచ పత్రికా స్వేచ్ఛాదినం", నవంబరు 2న "జర్నలిస్టులపై నేరాలు చేసిన వారిని శిక్షించకుండా వదల వద్దని కోరే అంతర్జాతీయ దినం", నవంబరు 16న "భారత పత్రికా దినం". ఇలా ఎన్ని దినోత్సవాలు జరిపినా పరిస్థితులలో మార్పు రాక పోవడం విచారకరం. జర్నలిస్టులకు రక్షణ చర్యలు తీసుకోక పోవడం బాధాకరం. నవంబరు 2వ తేదీ దినం విషయానికి వస్తే అంతర్జాతీయ భావ ప్రకటనా స్వేచ్ఛ పరస్పర మార్పిడి ' (ఇంటర్నేషనల్ ఫ్రీడమ్ ఆఫ్ ఎక్స్‌ప్రెషన్ ఎక్సేంజ్ – ఐఎఫ్ఇఎక్స్) అనే ఒక ప్రపంచ పౌర సంస్థల యంత్రాంగం ప్రతి ఏడాది నవంబరు 2న 'జర్నలిస్టులపై నేరాలు చేసిన వారిని శిక్షించకుండా వదల వద్దని కోరే అంతర్జాతీయ దినం' 2011లో నిర్ణయించింది. ఆ తేదీని ఎందుకు ఎంచుకున్నారంటే 2009 నవంబరు 23న ఫిలిప్ప యిన్స్ లోని మాగుయిండానా ప్రాంత గవర్నర్ ఎన్నికలో ఒక అభ్యర్థి నామినేషన్ పత్రాలు దాఖలు చేసే కార్యక్రమంలో పాల్గొనేందుకు కొందరితో పాటు, వార్తా సేకరణకై పెద్ద సంఖ్యలో జర్నలిస్టులు కూడా వెళ్లారు. వారి వాహన శ్రేణిపై విరుచుకు పడిన సాయుధ ముఠా, వారందరినీ అభ్యర్థి మద్దతు దారులుగా భావించి కిడ్నాప్ చేసి కాల్చి చంపింది. ఈ దారుణ కాండలో 58 మంది మరణించగా వారిలో 34 మంది జర్నలిస్టులే వున్నారు. 2013లో ఐఎఫ్ఇఎక్స్ సభ్యులు, భావ ప్రకటనా స్వేచ్ఛను కోరుకొనే పౌరసమాజ కార్యకర్తల వినతి, పరిస్థితి తీవ్రత మేరకు 2013 డిసెంబరులో ఐక్యరాజ్య సమితి 70వ వార్షికోత్సవం సందర్భంగా జనరల్ అసెంబ్లీ ఒక తీర్మానాన్ని ఆమోదించి నవంబరు రెండవ తేదీని 'జర్నలిస్టులపై నేరాలు చేసిన వారిని శిక్షించకుండా వదల వద్దని కోరే అంతర్జాతీయ దినం' పాటించాలని నిర్ణయించింది. అదే సంవత్సరం నవంబరు రెండున మాలీ దేశంలో వార్తల సేకరణకు వెళ్లిన ఇద్దరు ఫ్రెంచి జర్నలిస్టులు ఘిస్‌లైన్ డ్యూపాంట్, క్లాడె వెర్లోన్‌లను హత్య చేశారు. అప్పటి నుంచి జర్నలిస్టుల మీద నేరాలు చేసిన వారెవరినీ వదలవద్దంటూ ఐఎఫ్ఇఎక్స్ సంస్థ ప్రతి ఏటా కార్యక్రమాలు నిర్వహిస్తున్నది. ఏటా ఆ రోజు ఐరాస సభ్య దేశాలు తమ దేశాలలోని జర్నలిస్టుల కేసులను సమీక్షించాలని, దోషులకు శిక్షలు పడేవిధంగా చర్యలు తీసుకో వాలని నివేదికలు ప్రకటించాలని యునెస్కో సభ్యదేశాలకు లేఖలు రాయటమే గాకుండా ప్రతి సంవత్సరం ప్రచార కార్యక్రమం నిర్వహిస్తున్నది. స్వాతంత్ర్యానికి ముందు కూడా మీడియాలో రెండు తరగతులు వుండేవి. ఒకటి స్వాతంత్ర్య లక్ష్యం కోసం ప్రధానంగా పని చేసినవి, రెండవ తరగతి బ్రిటీష్ సామ్రాజ్య వాదులతో ఘర్షణ పడకుండా స్వామికార్యం, స్వకార్యం నెరవేర్చు కొనేవి. తరువాత దేశ మీడియాలో ఆగీత చెరిగి పోయింది. ప్రజల కోసం, ప్రజల సమస్యల మీద కేంద్రీకరణ లేదు. ఎవరు అధికారంలో వుంటే వారి భజనచేస్తూ లాభార్జనే ప్రధాన వ్యాపకంగా మారింది. అందుకోసం వార్తను, దృశ్యాన్ని వ్యాపార సరకులుగా మార్చి వేశారు. స్వాతంత్ర్యానికి ముందు బ్రిటీష్ వారిని వ్యతిరేకిస్తూ పత్రికలు పెట్టిన ఎందరో తమ ఆస్తులను ఫణంగా పెట్టారు. ప్రస్తుతం అధిక సంఖ్యాక పత్రికలు,చానళ్లు లాభాల కోసం నడుస్తున్నవే. మా పత్రిక ధర మీరు కొనే సమోసా కంటే తక్కువే అని గతంలో ఒక మీడియా సంస్థ ప్రచారం చేసుకుంది. ఇప్పటికీ పత్రికలు





సమోసా కంటే తక్కువ ధరలకే లభిస్తున్నాయి. ఒక్క పత్రికలు తప్ప ప్రపంచంలో ఏ వస్తువూ తయారీ ధరకంటే తక్కువకు లభ్యం కావటం లేదు. దీని అర్థం వాటి నిర్వాహకులు తనకు తగిన ఆదాయం, లాభాలు లేకుండా నడుపుతున్నారనా? టీవీ ఛానల్స్ కూడా అంతే. కొన్ని పార్టీలు, వాటి నేతలు, వ్యాపార సంస్థల వార్తలను ఇస్తే ఏదో మార్గంలో కాసులు కురుస్తాయి. కొన్నింటికి మాత్రమే ఎలాంటి ప్రతిఫలమూ వుండదు. అందుకే నేడు నూటికి తొంభై తొమ్మిది సంస్థలు మాకేమిటి అన్నట్లుగా వ్యవహరిస్తున్నాయి. అలాంటి వాటికి భావ ప్రకటనా స్వేచ్ఛ వుంటేనే లేకపోతేనేం. నేడు మీడియా సంస్థలను డబ్బులు సంపాదించే పెట్టుబడి దారులు నడుపుతున్నారు తప్ప సంపాదకులకు ఎలాంటి స్వేచ్ఛ లేకుండా పోతోంది. సంపాదన, అధికారం ధ్యేయాలైన మీడియా నిర్వాహకులు వార్తలను అమ్ము కోవటానికి ఏమాత్రం వెనకాడటం లేదు. ఈ కారణంగానే గతంలో, ప్రస్తుతం ఎవరు అధికారంలో వున్నా మీడియాను పూర్తిగా తమ చెప్పుచేత ల్లోకి తీసుకొనేందుకు ప్ర యత్నిచడం కొనసాగుతున్నది. లొంగని వాటి ఆర్థిక మూలాలను దెబ్బ తీసేందుకు, తద్వారా వాటి మూతకు ప్రయతాలు జరుగడం నిత్య కృత్యమే. మీడియా స్వేచ్ఛకు కలుగుతున్న హాని గురించి ఒక్క మాట కూడా రాయలేని నిస్సహాయ సంపాద కులను నేడు మనం చూస్తున్నాం. ఫోర్త్ ఎస్టేట్‌గా మన్ననలను పొందిన మీడియా రియలెస్టేట్‌గా మారిపోయిందనే ఆరోపణలు నిత్యం వినాల్సి వస్తోంది. మీడియా యజమానులు, రాజకీయ నేతలకు మధ్య వున్న గీత దాదాపుగా చెరిగి పోయింది. ఒకరి ప్రయోజనాలను ఇంకొకరు కాపాడు కుంటున్నారు. కొందరు రాజకీయ నేతలు స్వయంగా మీడియా సంస్థలను ఏర్పాటు చేసుకున్నారు. అధికారంలో వున్నపుడు దానిని అడ్డుపెట్టుకొని లాభాలు సంపాదించటం, ప్రతిపక్షంలో వున్నపుడు వాటినే పెట్టుబడిగా పెట్టి నిలుపుకోవటం గతంలో జరుగుతున్నదే. ఇప్పుడు రాజకీయ నేతలు, వారి కనుసన్నలలో మెలిగే మీడియా సంస్థలు ఎక్కడ అధికారం వుంటే ఆవైపే చేరటం రివాజుగా మారింది. దేశంలోని గుత్త పెట్టుబడిదారీ సంస్థలు మీడియా రంగంలో ప్రవేశించటంతో పత్రికా స్వేచ్ఛ హరించుకు పోతున్నది. పాలక పక్షాలు స్వార్థమే పరమార్థంగా వ్యవహరిస్తున్నా యన్నది స్పష్టం. గతంలో కాంగ్రెస్ అత్యవసర పరిస్థితిని ప్రకటించి మీడియా వార్తలపై ప్రత్యక్ష సెన్సార్‌షిప్ విధించింది. ఇప్పుడు అదే కాంగ్రెస్ లేదా బిజెపి వాటితో జట్టుకట్టే పాలకవర్గ ప్రాంతీయ పార్టీలు మీడియా మీద పరోక్ష సెన్సార్‌ను అమలు జరుపుతున్నాయి. వారికి ఇష్టం లేని వార్త అసలు రాక పోవటం లేదా కనిపించీ కనిపించ కుండా ఒక మూలన పడ వేయటమో జరుగుతోంది. తమ విధానాలను ప్రశ్నించిన మీడియా సంస్థలకు ప్రకటనలు నిలిపి వేయటం, టీవీ ఛానల్స్ అయితే కేబుల్ నిర్వాహకులను బెదిరించి ఛానల్స్ ప్రసారాలను అడ్డుకోవటాన్ని చూస్తున్నాం. మన దేశంలో గత కొన్నేళ్లుగా కుహనా వార్తలు సామాజిక మాధ్యమాన్ని ముంచెత్తుతున్నాయి. నిజం మూడు అడుగులు వేసే లోగా అబద్ధం ముప్పై అడుగుల ముందు వుంటోంది. అవన్నీ ఒక పథకం ప్రకారమే వెలువడు తున్నాయి. ఏది నిజమో ఏది కాదో తెలుసుకో లేని గందరగోళంలో జనాన్ని పడ వేసేందుకు, నిజాన్ని కూడా ఒక పట్టాన నమ్మకుండా చేసేకుట్ర దీనిలో వుంది. రెండవ ప్రపంచ యుద్ధంలో హిట్లర్ ప్రభుత్వంలో మంత్రిగా వున్న గోబెల్స్ ఒక అబద్ధాన్ని వందసార్లు చెబితే నిజమై కూర్చుంటుంది అన్న సూత్రంతో పని చేశాడు. ఇప్పుడు మనిషి మనిషికీ ఇంటర్నెట్ అందుబాటు లోకి రావటంతో గోబెల్స్‌లు వికటాట్టహాసం చేస్తున్నారు. వెనుకా ముందూ చూడకుండా వాట్సప్, ఫేస్‌బుక్ వంటి సామాజిక మాధ్యమాల్లో వచ్చిన సమాచారాన్ని ప్రతి ఒక్కరూ ఇతరుల మీద ఎత్తి పోస్తున్నారు. అవాస్తవాలు, వక్రీకరణలు ప్రచారం చేస్తూ, నకిలీలను నిజమైనవిగా చిత్రించటం మనకు నిత్యం అనుభవైక వేద్యమే. ప్రధాన స్రవంతి మీడియా సంస్థలు కూడా ఇందుకు తమవంతు తోడ్పాడును అందిస్తున్నాయి. అందువలన నిజమైన వార్తలు, నిజమైన పత్రికా, మీడియా స్వేచ్ఛ అంటే జనం కూడా గందర గోళానికి గురి అవుతున్నారు. మన దేశంలో 1956లో ఏర్పాటు చేసిన తొలి ప్రెస్ కమిషన్ సిఫార్సుల మేరకు 1966 నవంబరు 16న ప్రెస్ కౌన్సిల్ ఏర్పడింది. ఆ రోజును జాతీయ పత్రికా దినంగా పాటిస్తూ 1997 నుంచి ప్రెస్ కౌన్సిల్ ప్రతి ఏటా కార్యక్రమాలు నిర్వహిస్తున్నది. స్వేచ్ఛాయుతమైన, జవాబుదారీ తనంతో కూడినదిగా మీడియా వుండాలనే లక్ష్యాన్ని ప్రకటించారు. ఆచరణలో స్వేచ్ఛను హరించే వారిని, అడ్డగోలుగా వ్యవహరించే మీడియా సంస్థలనూ సరైన దారిలో పెట్టటంలో ప్రెస్ కౌన్సిల్ చేష్టలు ఉడిగి ఉంది. ఘటనలపై విచారణలు జరపటం, సిఫార్సులు చేయటం, సుభాషితాలు చెప్పటం తప్ప దానికి ఎలాంటి అధికారాలు లేవు. దేశంలో ప్రెస్ కౌన్సిల్ నేడు ఏమీ చేయలేని స్థితిలో ఉంది. అటు తప్పు చేసిన యాజ మాన్యాలను, ఇటు మీడియా స్వేచ్ఛను హరిస్తున్న ప్రభుత్వాలను నిలదీయలేని సంకట స్థితిలో వుంది. ప్రెస్ కౌన్సిల్‌కు, ప్రజాస్వామ్య పద్దతుల్లో ప్రతినిధుల ఎంపిక జరగాలని, తగిన అధికారాలు ఇవ్వాలన్న న్యాయమైన డిమాండ్లను ఎవరూ పట్టించు కోవటం లేదు.

# శాశ్వత ప్రణాళికతోనే.. తుపానుకు అడ్డుకట్ట!

తాజా తుపానుకు థాయ్‌లాండ్ దేశం 'మొంథా' అనే పేరును నిర్ణయించింది. మొంథా అంటే సుందరమైన లేదా సువాసనలు వెదజల్లే పువ్వు అని అర్థం. అయితే పరిమళాలు వెదజల్లాల్సిన సుమం కుసుమమై జల ప్రళయాన్ని సృష్టించింది.మూలిగే నక్కపై తాటిపండు పడిన చందంగా ఇప్పుడిప్పుడే కుదుట పడుతున్న ఆంధ్రప్రదేశ్ ఆర్థిక వ్యవస్థపై తీవ్ర ప్రభావాన్ని చూపింది. మొంథా తీవ్ర తుపాను ఆంధ్రప్రదేశ్‌ను అతలా కుతలం చేసింది. మరోసారి ప్రకృతి తన ఉన్మాదాన్ని ప్రదర్శించింది. బుధవారం తెల్లవారుజామున తీరాన్ని దాటిన ఈ తుపాను పెను విధ్వంసం సృష్టించింది. గంటకు 100 కిలో మీటర్ల వేగంతో వీచిన గాలులు, కుండపోత వర్షాలు రాష్ట్రాన్ని అతలాకుతలం చేశాయి. తీరప్రాంత ప్రజలు అల్లాడిపోయారు. రోడ్లు, చెరువులు, పంట పొలాలు.. అన్నీ నీటమునిగి పోయాయి. కేవలం కోస్తా జిల్లాల్లోనే భారీ నష్టం సంభవించింది. ఈ తుపాను వల్ల రాష్ట్రంలోని వ్యవసాయ రంగానికి తీవ్ర దెబ్బ తగిలింది. విస్తారమైన వ్యవసాయ భూములపై పడి ఉన్న పంటలను నాశనం చేసింది. వ్యవసాయ శాఖ ప్రాథమిక నివేదికల ప్రకారం, 15 జిల్లాల్లో 1,12,914 హెక్టార్లలో విస్తరించి ఉన్న పంటలు దెబ్బతిన్నాయి. ఈ తుపాను ధాటికి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అత్యంత ప్రభావితమైంది, భారీ వర్షాలు, గాలుల కారణంగా 24,782 హెక్టార్ల పంటలు మునిగిపోయాయి. పంట నష్టాన్ని అంచనా వేయడానికి వ్యవసాయ పొలాల్లో నిలిచిన నీటిని తొలగించే చర్యలను అధికారులు ఇప్పటికే ప్రారంభించారు. బాధిత రైతుల ధృవీకరణ పూర్తయిన తర్వాత రాష్ట్ర విపత్తు ప్రతిస్పందన నిధి కింద పరిహార చర్యలను ప్రారంభించడానికి అధికారులు సన్నాహాలు చేస్తున్నారు. ఇప్పుడిప్పుడే కోలుకుంటున్న రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు ఈ తుపాను వల్ల మరో పెద్ద ఎదురుదెబ్బ తగిలింది. పంట ఉత్పత్తి తగ్గిపోవడంతో మార్కెట్లలో సరఫరా అంతరాయం తలెత్తే అవకాశం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. 'మొంథా ప్రభావం కనీసం రెండు నెలలు కొనసాగుతుందని, ఖచ్చితమైన నష్టం ఇంకా అంచనా



వేయనప్పటికీ, ఆంధ్రప్రదేశ్ అధికారులు 43,000 హెక్టార్లకు పైగా నష్టం వాటిల్లిందని, దాదాపు 83,000 మంది రైతులు ప్రభావితమయ్యారని అంచనా వేశారు మొంథా తుపాను కారణంగా విద్యుత్తు శాఖకు ప్రాథమిక అంచనా మేరకు రూ.18 కోట్ల మేర నష్టం వాటిల్లింది. రాష్ట్రంలోని అనేక జిల్లాల్లో రోడ్లు దెబ్బతినడం వల్ల రోడ్డు రవాణా కూడా దెబ్బతింది. తుపాను ధాటికి దాదాపు 1,632 కి.మీ. రోడ్లు దెబ్బతిన్నాయి. ప్రభుత్వం నష్ట నివారణ చర్యలు త్వరిత గతిన చేపట్టాలి. సబ్సిడీపై విత్తనాలు రసాయన క్రిమిసంహారక మందులు రైతులకు అందించాలి. పంటపొలాల్లో ధ్వంసమైన పంటలను సామూహికంగా యంత్రాలతో తొలగించాలి. శాశ్వత ప్రాతి పదికపై తుపాన్ పునరావాస కేంద్రాలు ఏర్పాటు, అలాగే కాల్వల్లో పూడిక కాల్వ చెరువు గట్టుల పటిష్టత కొరకు గ్రామ రైతు సంఘాల సాయంతో చర్యలు చేపట్టాలి. ముఖ్యంగా చెరువుల ఆక్రమణ అరికట్టాలి. కాజ్‌వేలు వంతెనలు పటిష్ట పరచాలి. అవసరమైన చోట కొత్తవాటిని నిర్మించాలి. వ్యవసాయ మార్కెట్ యార్డులలో శాశ్వత భవనాలు షెడ్ నిర్మాణాలు చేపట్టాలి. త్వరితగతిన సహాయక చర్యలు చేపట్టి కేంద్రం నుంచి నిధులు రాబట్టి అన్నదాతకు సహాయం చేయాలి. రాజకీయ లబ్ధికి, ప్రచారానికి తావు ఇవ్వకుండా ప్రభుత్వం వ్యవహరించాలి. తాత్కాలిక ఉప శమనం కంటే శాశ్వత విధివిధానాలవల్ల ప్రకృతి వైపరీత్యాలనుంచి పంటలనూ, ప్రజలను కాపాడిన నాడే సార్ధకత.



# కార్మికుల సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తా..

## భవన నిర్మాణ కార్మికులు మా కుటుంబ సభ్యులు - రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్



**రామచంద్రపురం, విశ్వం వాయిస్ న్యూస్ :** అన్ని రంగాల్లో పనిచేస్తున్న కార్మికులను నా కుటుంబ సభ్యులుగా భావించి వారి సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తానని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ పేర్కొన్నారు. రామచంద్రపురం లోని ఎన్వీఆర్ ఫంక్షన్ హాల్లో జరిగిన ఏపీ భవన నిర్మాణ కార్మికుల ఆత్మగౌరవ సభలో మంత్రి సుభాష్ ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడారు.జీఎస్టీ తగ్గింపుతో కూటమి ప్రభుత్వం నిర్మాణ రంగానికి,భవన నిర్మాణ కార్మికులకు మేలు చేసిందని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు జిఎస్టి తగ్గించి భవన నిర్మాణ వ్యయం తగ్గించాయన్నారు. సిమెంటుపై పది శాతం, ఫ్లోరింగుపై ఏడు శాతం, మార్బుల్స్, గ్రానైట్, ఇసుక, ఇటుకలపై ఏడు శాతం జీఎస్టీ తగ్గించిందని వివరించారు. తద్వారా ద్వితీయ శ్రేణి నగరాల్లో 1000 చదరపు అడుగుల ప్లాటు నిర్మాణం వ్యయం రూ.30లక్షలు అయితే, జిఎస్టి తగ్గింపు కారణంగా నిర్మాణ దారుకు రూ.1.5 లక్షలు వరకూ ఖర్చు తగ్గుతుందన్నారు.నిర్మాణ రంగ ఖర్చులు తగ్గించి నూతన నిర్మాణాలకు ప్రోత్సాహం కల్పించిన కూటమి ప్రభుత్వ నిర్ణయంతో వినియోగదారులకు తక్కువ ఖర్చుతో లాభం, భవిష్యత్తుకు మేలైన పెట్టుబడి పెట్టుకునే అవకాశం లభిస్తుందన్నారు. గత వైసీపీ ప్రభుత్వంలో ఇసుక బంగారమై, కార్మికులకు వంద రోజులు కూడా పని దొరకలేదన్నారు. గత వైసీపీ డూప్లికేషన్ పేరుతో పథకాలు నిలిపి వేసిందని విమర్శించారు.కార్మికుల పని దినాలు పెంచేందుకు పైలట్ ప్రాజెక్టుగా లేబర్ అటాచ్‌ను ప్రవేశపెట్టనున్నట్లు తెలిపారు. 1214 జీవోతో నిలిచిపోయిన రిజిస్ట్రేషన్లను భవన నిర్మాణ కార్మికులు తిరిగి రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని మంత్రి సూచించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే భవన నిర్మాణ రంగాన్ని విశేషంగా ప్రోత్సహించేందుకు ఉచిత ఇసుక విధానం ప్రవేశపెట్టినట్టు తెలిపారు. తద్వారా కార్మికులకు విస్తృతంగా ఉపాధి అవకాశాలు పెరిగాయన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తగ్గించిన జిఎస్టి ద్వారా నిర్మాణ రంగానికి ఊతం లభించి, సామాన్య, మధ్యతరగతి వర్గాల ప్రజలకు మేలు కలుగుతుందని మంత్రి సుభాష్ తెలిపారు. భవన నిర్మాణ కార్మికుల నాయకులు అప్పారి శ్రీనివాస్, గానాల సత్యసాయి, రామోజీ శ్రీనివాస్, ధర్మాసనం రామకృష్ణ తదితరులు మాట్లాడుతూ కార్మికుల సంక్షేమ బోర్డు ద్వారా కలిగే ప్రయోజనాలన్నీ అందేలా చూడాలని కోరారు.ముఖ్యంగా బిఓసి కార్డులు పంపిణీ, ప్రమాద రిలీఫ్ ఫండ్, కార్మికుని కుమార్తెలకు ప్రసూతి లబ్ధి పనిముట్లు ఉచితంగా అందజేయడం,50 సంవత్సరాలు దాటిన ప్రతి కార్మికులకు పెన్షన్ ఇచ్చే సదుపాయం అమలు చేసేలా చర్యలు తీసుకోవాలని కోరారు. కార్మికుల సమస్యలన్నీ పరిష్కరిస్తానని ఈ సందర్భంగా మంత్రి సుభాష్ హామీ ఇచ్చారు. అనంతరం కార్మిక సంఘాల ఆధ్వర్యంలో మంత్రి సుభాష్‌ను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పలువురు సంఘ నాయకులు అధిక సంఖ్యలో కార్మికులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలు గమనిస్తున్నారు...

## డైవర్షన్ రాజకీయలకు నిదర్శనమే జోగి రమేష్ అరెస్ట్... : ఎమ్మెల్సీ తోట



**మండపేట టౌన్, విశ్వంవాయిస్ న్యూస్ :** వైసిపి నేత మాజీ మంత్రి జోగి రమేష్ ను కల్తీ మద్యం కేసులో అరెస్ట్ చేయడం దారుణమని ఇది ప్రభుత్వ వైఫల్యం కప్పిపుచ్చుకోవడానికి తీసుకునే చర్యగా ఉందని రాష్ట్ర సభార్డినేట్ కమిటీ చైర్మన్, ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు పేర్కొన్నారు. ఆదివారం స్థానిక విజయలక్ష్మి నగర్లో వైసీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టి దాదాపు 18 నెలలు కావచ్చిందని పేర్కొన్నారు. ఎక్కడ చూసినా మద్యం, బెల్ట్ షాపుల ద్వారా గ్రామాల్లో ఏరులై పారుతుందన్నారు. ఈ క్రమంలో కూటమి తయారు చేసిన నకిలీ మద్యం కేసులో మాజీమంత్రి జోగి రమేష్ పై మోపి ఆయనను అరెస్టు చేయడాన్ని బట్టి చూస్తే వైసిపి నాయకులను అక్రమ పద్ధతిలో అక్రమ కేసులు నమోదు చేసి కక్ష సాధింపు చర్య చేపడుతున్నట్లు ఉందన్నారు. త్వరలో వచ్చే ఎన్నికల్లో తమకు అధికారం వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ప్రస్తుతం జరుగుతున్న పరిణామాలు అన్నిటిని రాష్ట్ర ప్రజలు వీక్షిస్తున్నారన్నారు. కాశి బుగ్గలోని శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో 9 మంది తొక్కిసలాటలో మృతి చెందిన సంఘటనను ప్రజలకు తప్పుదారి పట్టించడానికి మాజీ మంత్రి జోగి రమేష్ ను కూటమి ప్రభుత్వం అరెస్టు చేశారన్నారు. జనార్ధన అనే వ్యక్తి విదేశాల్లో ఉంటాడని ఆయన విమానాశ్రయం నుండి విజయవాడ వచ్చిన తీరును బట్టి చూస్తే ఎక్కడ ఆందోళన లేకుండా హనీమూన్కు వెళ్లి వచ్చినట్టుందన్నారు. తమ తాబేదారులను రక్షించుకోవడానికి ప్రతిపక్ష నాయకులపై బురద జల్లే కార్యక్రమంగా ముఖ్యమంత్రి చంద్రబాబు పెట్టుకున్నారన్నారు. రాష్ట్ర ప్రజలు ఇవన్నీ గమనిస్తున్నారని తోట త్రిమూర్తులన్నారు. రాష్ట్రంలో కక్ష సాధింపు చర్యల పరిపాలన మాత్రమే జరుగుతుందని ఆయన అన్నారు. ప్రతిరోజు నకిలీ మద్యం బెల్టు షాపుల ద్వారా కూటమి కార్యకర్తలు విక్రయిస్తుంటే వాటిని నివారించేది పోయి తప్పుడు కేసులతో వైసిపి నేతలను అరెస్టు చేయడం సబబు కాదన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కో ఆప్షన్ సభ్యులు రెడ్డి రాధాకృష్ణ, కౌన్సిలర్ మందపల్లి రవి కుమార్, పార్టీ జిల్లా జనరల్ సెక్రటరీ యర్రగుంట అయ్యప్ప, రాష్ట్ర ఎస్.సి. సెల్ సెక్రటరీ పలివెల సుధాకర్, సలాది వీరబాబు, ఐటి వింగ్ కన్వీనర్ యరమాటి వెంకన్నబాబు, కోళ్ళ శ్రీను పాల్గొన్నారు.

### ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో

# సమస్యలు పరిష్కరించుకోండి : జిల్లా కలెక్టర్ మహేష్



**అమలాపురం టౌన్, విశ్వం వాయిస్ న్యూస్ :** నవంబర్ 3వ తేదీ సోమవారం స్థానిక కలెక్టరేట్లో ఉదయం 10 గంటల నుండి ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని అర్జీదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ ఆదివారం ఒక ప్రకటనలో వెల్లడించారు అర్జీదారులు దాఖలు చేసిన తమ అర్జీలు ఇప్పటికీ పరిష్కారం కాక పోయినా, లేదా తమ ఫిర్యా దులకు సంబంధించిన సమాచారం తెలుసుకోవడా నికి 1100 నెంబర్ కు కాల్ చేయవచ్చునన్నారు. అర్జీదారులు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవడానికి "మీకోసం డాట్ ఏపీ డాట్ జివోవి డాట్ ఇన్" వెబ్సైట్ నందు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవచ్చన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ సమస్యలకు పరిష్కారం కోరాలని జిల్లా కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. నవంబర్ 3 వ తేదీన సోమ వారం స్థానిక కలెక్టరేట్ లోనీ గోదావరి భవన్ నందు ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంటల వరకు నిర్వహిం చడం జరుగుతుందని, ఈ కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొం టారని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం లో అర్జీదారులు తమ వివరాలతో పాటు వారి సమస్యలకు సంబంధించి అర్జీలను వ్రాత పూర్వకంగా అందజేయాలన్నారు సమస్య పరిష్కారమైనప్పుడు అర్జీ దారుని ఫోన్ కి మెసేజ్ వస్తుందని, అర్జీ దారులు వారి ఫోన్ ను చెక్ చేసు కోవాలన్నారు. నోటీసులు, ఎండార్స్మెంట్ ను వాట్సాప్ లో పంపడం జరుగుతుందన్నారు. మండల, డివిజన్, పురపాలక సంఘ స్థాయిలలో పిజిఆర్ఎస్ కార్యక్రమాలు ఆ యొక్క స్థాయి సమస్యలపై యధావిధిగా కొనసాగుతాయన్నారు. అర్జీదారులు కేవలం జిల్లాస్థాయిలో సమస్యల పరిష్కారం కొరకు మాత్రమే కలెక్టరేట్ నందు నిర్వహించే పిజిఆర్ఎస్ కార్య క్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన ప్రకటనలో విజ్ఞ ప్తి చేశారు.

# మహిళలు అన్ని రంగాల్లోనూ రాణిస్తున్నారు....

**ప్రపంచ కప్ ఫైనల్లో భారత మహిళా జట్టు విజయం సాధించాలి ఆశిస్తున్నాను....**

**ఫైనల్ చేరి భారతీయ మహిళల గొప్పతనాన్ని చాటి చెప్పిన మహిళా జట్టు : కొత్తపేట ఎమ్మెల్యే బండారు**



**రావులపాలెం, విశ్వం వాయిస్ న్యూస్ :** మన భారతీయ సాంప్రదాయంలో మహిళలకు ప్రత్యేక స్థానం ఉందని, మహిళలు ఏ అంశంలోనూ తక్కువ కాదని భారతీయ మహిళ క్రికెట్ జట్టు నిరూపించిందని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు వ్యాఖ్యానించారు. ఆదివారం మహిళా క్రికెట్ ప్రపంచ కప్ ఫైనల్ సందర్భంగా, భారత్ జట్టు సౌత్ ఆఫ్రికాపై తలపడుతున్న సందర్భంలో మహిళా టీం విజయం సాధించాలని ఆకాంక్షిస్తూ, రావులపాలెం క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన బిగ్ స్క్రీన్ వద్ద మ్యాచ్‌ను ఎమ్మెల్యే వీక్షించారు. నేటి సమాజంలో పురుషుల కంటే స్త్రీలు అన్ని రంగాల్లో ముందుంటున్నారన్నారు. ప్రేమ త్యాగం ధైర్యం సహనం సాహసం ఇవన్నీ మగవారి కన్నా ఆడవారిలోనే ఎక్కువగా ఉంటున్నాయని. క్రీడల్లో సైతం మహిళలు పురుషులతో సమానంగా రాణిస్తారు అనడానికి నిదర్శనం మన మహిళా జట్టేనని, పురుషుల ఆధిపత్యం ఉన్న క్రికెట్లో మహిళలు సైతం దీటుగా రాణించి ఫైనల్ కు చేరడం గర్వకారణంగా ఉందని ఈ మ్యాచ్లో విజయం సాధించి ప్రపంచ కప్ గెలవాలని ఆకాంక్షిస్తున్నట్లు ఎమ్మెల్యే అన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ తెలుగు మహిళా అధ్యక్షురాలు యల్లమెల్లి చంద్రకుమారి మరియు మహిళామణులు పాల్గొన్నారు.

### కరాటే బెల్ట్ గ్రేడింగ్ పోటీలో పాల్గొన్న

# 100 మంది విద్యార్థినీ, విద్యార్థులు

## కరాటే మాస్టర్స్‌ని సత్కరించిన డాక్టర్ శ్రీమన్నారాయణ




**అమలాపురం టౌన్, విశ్వం వాయిస్ న్యూస్ :** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా, అమలాపురం , "పవర్ కిక్ షోటోకాన్ కరాటే దు అసోసియేషన్" వారు నిర్వహించిన కరాటే బెల్ట్ గ్రేడింగ్ పోటీలలో పవర్ కిక్ కరాటే స్కూల్‌కి చెందిన 100మంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు అని చీఫ్ కోచ్ పడాలి అంజి తెలిపారు. ఈ పోటీలకు బ్లూ స్టార్స్ షోటోకాన్ కరాటే దు ఇండియా చీఫ్ ఇన్స్ట్రక్టర్ మధు రామకృష్ణ విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ ఇచ్చారు. కరాటే బెల్టులు, ప్రశంసా పత్రాలు గెలుపొందిన విజేతలకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన ప్రముఖ డాక్టర్ శ్రీమన్నారాయణ చేతుల మీదుగా అందించారు. ఈ పోటీలకు ఎగ్జామినర్ గా చిక్కం సురేష్ వ్యవహరించారు. బ్లాక్ బెల్ట్స్ గెలుపొందిన విద్యార్థులు నందుల షణ్ముఖ్, నందుల ప్రణయ్, అడపా రవిశంకరి, బందారు మోహన్, పామర్తి ఇందుప్రియ, అడబాల వినయ్, ఎల్లమెల్లి అన్వేష్, సరిదే వర్షిత్ తదితరులు పాల్గొన్నారు.

# కాజులూరు మండలంలో కోటి సంతకాలు సేకరణ



**రామచంద్రపురం, విశ్వం వాయిస్ న్యూస్ :** ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రైవేటు పరం చేయాలన్న తెలుగుదేశం ప్రభుత్వం నిర్ణయాన్ని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తూ, ప్రజా ఉద్యమ కార్యాచరణను ప్రకటించింది. ఈ నేపథ్యంలో రామచంద్రపురం నియోజకవర్గ కోఆర్డినేటర్ పిల్లి సూర్యప్రకాష్ మరియు నియోజక వర్గ అబ్జర్వర్ చింతలపాటి శ్రీనివాస రాజుతో కలిసి కాజులూరు మండలంలో మంజేరు,శీల,చేదువాడ, తిప్పరాజుపాలెం, అయితపూడి గ్రామాలలో కోటి సంతకాల సేకరణ కార్యక్రమంలో పాల్గొని పోస్టర్ విడుదల చేశారు.వీరితో పాటు ఈ కార్యక్రమంలో జడ్పిటిసి సభ్యులు వనుం సుబ్బారావు,ఎంపీపీ మాత మురళి,మండల కన్వీనర్ పిల్లి కృష్ణమూర్తి,గ్రామ సర్పంచులు గుంటూరి అప్పారావు, గంజా సూరిబాబు,ఎంపీటీసీ అనాల సీత,వైస్ ఎంపీపీ పెద్దిరెడ్డి వెంకటరమణ మరియు సీనియర్ నాయకులు, అనుబంధ విభాగ అధ్యక్షులు, కార్యకర్తలు, గ్రామస్థులు పాల్గొన్నారు.

### రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ సన్నాల ధనరాజ్‌ను

# పరామర్శించిన ఎమ్మెల్సీ తోట...



**మండపేట టౌన్, విశ్వంవాయిస్ న్యూస్ :** ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురై చికిత్స చేయించుకుని 11వార్డులో తన ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మండపేట పట్టణ కమిటీ ఉపాధ్యక్షులు సన్నాన ధనరాజును పరామర్శించి ఆరోగ్య క్షేమాన్ని తెలుసుకున్న రాష్ట్ర సభార్డినేట్ కమిటి చైర్మెన్, ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు. ఆయన వెంట మున్సిపల్ కో-ఆప్షన్ సభ్యులు రెడ్డి రాజబాబు, 11వ వార్డు పార్టీ కన్వీనర్ గునిపే వంశీ, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ కనికెళ్ల పల్లవి ప్రసాద్, ఐటి వింగ్ కన్వీనర్ యరమాటి వెంకన్నబాబు, కౌన్సిలర్ మందపల్లి రవికుమార్, జిల్లా పార్టీ జనరల్ సెక్రటరీ యర్రగుంట అయ్యప్ప, నిమ్మలపూడి రామన్న చౌదరి, జంగ విశ్వాస్ కుమార్, గునిపే శ్యాంసుందర్ రావు, విపర్తి సింహాచలం, కొమరపు సత్యనారాయణ, పోలమాల సత్తిబాబు, కోళ్ల శ్రీను, కమిటి మెంబర్లు తదితరులు పాల్గొన్నారు.

# పలువురిని పరామర్శించిన ఎమ్మెల్యే వేగుళ్ళ...



**కపిలేశ్వరపురం, విశ్వంవాయిస్ న్యూస్ :** కపిలేశ్వరపురం మండలం, వల్లూరు గ్రామంలో ఇటీవల మరణించిన పలువురి కుటుంబ సభ్యులను ఆదివారం రాష్ట్ర అంచనాల కమిటీ చైర్మన్, ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు పరామర్శించారు. పితృ వియోగంతో భాదపడుతున్న వల్లూరు టీడీపీ గ్రామశాఖ అధ్యక్షులు ముత్యాల శ్రీధర్, ఇటీవల మరణించిన గుత్తుల లక్ష్మిల కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ పరామర్శలలో గుణ్ణం సుబ్బరాజు, వేగుళ్ళ ప్రసాద్, సిద్ధాంతపు సత్యనారాయణ, పిల్లి శ్రీనివాస్, తదితరులు ఉన్నారు.

# యానాం స్వాములు అయ్యప్ప కొండకు సైకిల్ యాత్ర

**రావులపాలెంలో అల్పాహారం**



**రావులపాలెం, విశ్వం వాయిస్ న్యూస్ :** స్వామియే శరణమయ్యప్ప యానాం నుండి శబరిమలైకు సైకిల్‌పై యాత్రకు బయలుదేరిన ఏడుగురు అయ్యప్ప భక్తులు రావులపాలెం చిన్నవారిపాలెం వద్ద ఉన్న పివి వెంకటరెడ్డి స్వామి శిబిరంలో బస చేసి ఆదివారం అల్పాహారం తీసుకుని యాత్రకు బయలుదేరినారు ఈ కార్యక్రమంలో పీవీ వెంకటరెడ్డి, అంబటి మణికంఠ, తోటకూర బుల్లిరాజు, నాని, విజయ్, అయ్యప్ప భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# భవన నిర్మాణ కార్మికుల సంక్షేమం పునరుద్ధరించాలి

**భవన నిర్మాణ కార్మికుల ఆత్మగౌరవ సభకు బైక్ ర్యాలీ**

**రాయవరం నుండి భారీగా తరలివెళ్లిన భవన నిర్మాణ కార్మికులు**

**తమ సమస్యలు పరిష్కరించాలని మంత్రి సుభాష్‌కు వినతి**





**రాయవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా, రామచంద్రపురం పట్టణంలో ఏర్పాటు చేసిన భవన నిర్మాణ కార్మికుల ఆత్మగౌరవ సభకు మండల కేంద్రమైన రాయవరం నుండి భవన నిర్మాణ కార్మిక సంఘాల సభ్యులు ఆదివారం పెద్ద ఎత్తున తరలి వెళ్లారు. తొలుత సభ్యులంతా కలిసి భక్తాంజనేయ భవన నిర్మాణ కార్మికుల సంఘం అధ్యక్షులు కర్రి తాతారావు, ఎలక్ట్రిషియన్స్ అండ్ ప్లంబర్స్ వర్క్స్ వెల్ఫర్ అసోసియన్ రాయవరం అధ్యక్షులు బేరా దుర్గాప్రసాద్ అధ్యక్షతన గ్రామంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా తాతారావు, దుర్గాప్రసాద్ లు మాట్లాడుతూ భవన నిర్మాణ రంగంలో కార్మికులుగా అన్ని రకాల వృత్తులు చేసుకొని తాము జీవనం సాగిస్తున్నామని, సభ్యులంతా సామాన్య స్థితి కన్నా దిగువ స్థాయిన ఉంటూ అన్ని రకాల కులాలు, మతాలకు చెందిన వారమని, ప్రస్తుత పరిస్థితులలో పనులు సరిగా లేక తమ కుటుంబాలు ఆర్థికంగా చాలా కష్టమైన పరిస్థితులు ఎదుర్కొంటున్నామని తెలుపుతూ, సమస్యలను మీడియాకు వెల్లడించారు. ముఖ్యంగా వి.ఓ.సి. కార్డులు ప్రతీ కార్మికుడుకి జారీ చేసి దానివలన కలిగే లబ్ధి అందరికీ చేకూరేలా చేయాలని, కార్మికుని కుమార్తెకు వివాహ కానుక, ప్రసూతి సమయంలో ఆర్థిక సహాయం అందించాలన్నారు కార్మికుల కుటుంబాలలో చదువుకొనే విద్యార్థులకు ఆర్థిక తోడ్పాటు అందించి ప్రోత్సహించాలన్నారు, కార్మికునికి వృత్తిరీత్యా జరిగే ప్రమాదాలకు వైద్య ఖర్చులకు, వైద్య సమయంలో కుటుంబ పోషణ నిమిత్తం ఆర్థిక సహాయం అందించాలని విజ్ఞప్తి చేస్తూ, కార్మికుడు ప్రమాదవశాత్తు మరణిస్తే వారి కుటుంబానికి తోడ్పాటు గా ఆర్థిక సహాయం అందించాలని, ప్రతి భవన నిర్మాణ కార్మికుని కి నివసించడానికి సొంత భవనాలు మంజూరీ చేయాలని కోరుతూ, ప్రతి కార్మికునికి వారి, వారి వృత్తికి సంబంధించి పనిముట్లు ఉచితముగా ప్రభుత్వం నుండి అందజేయాలన్నారు, 50 సంవత్సరాలు నిండిన ప్రతి కార్మికుని కి ప్రత్యేక పెన్షన్ ఇచ్చే ఏర్పాటు చేయాలని తెలుపుతూ, తమ సమస్యలను రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ కు వినతిపత్రం సమర్పించ బోతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మికులు గంటి చంద్రశేఖర్, లంక చందు, కన్నూరి శ్రీను, రామారెడ్డి, రాంబాబు, నానిబాబు, సంజయ్ రాజు, సురేష్ తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# సత్యదేవుని జలవిహారం.. నయన మనోహరం...





**అన్నవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** భక్తులు కోరిన కోర్కెలు తీర్చే దేవుడు, భక్తుల పాలిట కొంగు బంగారం, కలియుగ ప్రత్యక్ష దైవంగా విలసిల్లుతోన్న సత్యదేవుని జలవిహారం శుక్ల క్షీరాబ్ది ద్వాదశితిథి పర్వదినాన రాత్రి పంపా నదిలో కన్నుల పండువగా, నయన మనోహరంగా సాగింది. కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం శంఖవరం మండలం అన్నవరంలోని రత్నగిరిపై వెలసిన శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామి దేవస్థానంను ఆనుకుని ఉన్న పరమ పావని పంపా సరోవరంలో ఆదివారం రాత్రి 7 గంటలకు హంస వాహనంపై శ్రీస్వామి వారు రమాదేవి సహితంగా ఊరేగించారు. సందర్శనార్థం విచ్చేసిన భక్తులకు ఈ తెప్పోత్సవం కనువిందు చేసింది. ఆహ్లాదాన్ని, మనోల్లాసాన్ని కలిగించింది. ఆద్యంతం భక్తజన రంకంగా సాగిన ఈ సుందర దృశ్య కావ్యమైన తెప్పోత్సవం వివరాలు ఇలా ఉన్నాయి. మీసాల సత్తెన్నగా ప్రసిద్ది చెందిన శ్రీ స్వామి వారి పంటు ఉత్సవం... తెప్పోత్సవం, జలవిహారం పేర్లతో ప్రతీ ఏడాదీ కార్తిక మాసంలో అన్నవరం సత్యదేవుని సన్నిధి పంపా సరోవరంలో సంస్కృతి, సంప్రదాయబద్ధంగా ఏటేటా ఒకే మాదిరిగానే జరుగుతుంది. తెప్పోత్సవానికి ముందు రెండు, మూడు రోజులు ముందుగానే సాంకేతిక సమస్యలు తలెత్తకుండా దేవస్థానం కార్యనిర్వహణ వీర్ల సుబ్బారావు, అధికారుల బృందం ఆధ్వర్యంలో కొండ దిగువున పంపా సరోవరంలో ఒకటికి రెండు సార్లు ప్రయత్న పరీక్ష (ట్రయల్ రన్)లను నిర్వహించి, సాంకేతిక నాణ్యతను గురువారం కూడా పరీక్షించారు. అనంతరం ఉత్సవాలకు చురుగ్గా ఏర్పాట్లు చేసారు. ఉత్సవం జరిగే పంపు హౌస్ ప్రాంగణాన్ని విద్యుత్తు దీపాలంకరణలతో ప్రత్యేకంగా ముస్తాబు చేసారు. ముందస్తు రక్షణ చర్యగా ప్రాంగణంలో బారికేడ్లు అమర్చారు. పంపాలో నీటినుట్టం ఎక్కువగా ఉన్న నేపథ్యంలో అన్ని జాగ్రత్తలు తీసుకున్నారు. ఆదివారం సాయంత్రం 5.30 గంటలకు సత్యదేవుడు, అమ్మవార్లను, క్షేత్రపాలకులు సీతా రాములను రత్నగిరి నుంచి ఊరేగింపుగా పంపా తీరాన ఉన్న పూజా మండపం వద్దకు తీసుకొచ్చి 5.45 గంటలకు ప్రత్యేక తులసీధాత్రి పూజలు నిర్వహించారు. సర్వాంగ సుందరంగా ముస్తాబు చేసిన హంస వాహనంపై సత్యదేవుడు, అమ్మవార్లు సుఖాసీనులై రాత్రి 7 గంటలకు నదిలో విహరించారు. స్వామి, అమ్మవార్లు పూర్తి స్వర్ణ అలంకరణలో దర్శం ఇచ్చారు. శ్రీ వీర వేంకట సత్యనారాయణ స్వామివారి తెప్పోత్సవ అద్భుత దృశ్యాలను తిలకించేందుకు సుదూర ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు తరలి వచ్చారు. శ్రీ స్వామి అమ్మ వార్ల నౌకా విహారానికి ముందు భక్తులను రంజింప చేసేసేందుకు వివిధ సాంస్కృతిక బృంద నృత్య గానాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ, దేవస్థానం వంశపారంపర్య ధర్మకర్త రాజా ఐవి రోహిత్ కుమార్, దేవస్థానం కార్యనిర్వహణ అధికారి వీర్ల సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.





# కూటమి ప్రభుత్వంలోనే బీసీలకు రాజ్యాధికారం..

### దొమ్మేటి వెంకటరెడ్డి ఆశయ సాధనకు కృషి - ఈ నెల 16న అమలాపురంలో జరిగే వన సమారాధనకు తరలిరండి...
### రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్



**కాకినాడ రూరల్, విశ్వం వాయిస్ న్యూస్ :** శెట్టిబలిజ జాతి కోసం అహర్నిశలు పరితపించిన జాతిపిత స్వర్గీయ దొమ్మేటి వెంకటరెడ్డి ఆశయాల సాధనకు పునరంకితం అవుదామని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ పిలుపునిచ్చారు. శెట్టి బలిజ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం కాకినాడ రూరల్ గైగోలుపాడులో జరిగిన కార్తీక వన సమారాధన ఆత్మీయ కలయిక కార్యక్రమంలో మంత్రి సుభాష్ పాల్గొన్నారు. తొలుత దొమ్మేటి వెంకటరెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. కార్యక్రమానికి హాజరైన సంఘీయులను ఆప్యాయంగా పలకరిస్తూ.. వారి యొక్క కష్టసుఖాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో మంత్రి సుభాష్ మాట్లాడుతూ జాతి సమైక్యత కోసం ప్రతి ఏటా వన సమారాధన నిర్వహించి జాతి ఐక్యత, పటిష్టతకు కృషి చేయడం శుభ పరిణామం అన్నారు. ఇతర జాతులను గౌరవిస్తూనే.. శెట్టిబలిజల అభ్యున్నతి కోసం సంఘీయులంతా కృషి చేయాలని పిలుపునిచ్చారు. శెట్టిబలిజ జాతిపిత దొమ్మేటి వెంకటరెడ్డి ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేద్దామని పేర్కొన్నారు. ఈ నెల 16 న అమలాపురంలో భారీ అంచనాలతో జరిగే శెట్టిబలిజల వన సమారాధనకు రాజకీయ పార్టీలకు అతీతంగా హాజరై సంఘ ఐక్యతను చాటాలని కోరారు. సంఘం పటిష్టత, ఐక్యత, రాజ్యాధికారం సాధన దిశగా సంఘీయులంతా కృషిచేయాలని సూచించారు. కూటమి ప్రభుత్వ హయాంలోనే బీసీలకు రాజ్యాధికారం సాధ్యమని, ఇందుకు తానే ఒక ఉదాహరణ అన్నారు. ఈ కార్యక్రమంలో శెట్టిబలిజ కార్పొరేషన్ రాష్ట్ర చైర్మన్ కుడిపూడి సత్తిబాబు, సివిల్ సప్లయిస్ డైరెక్టర్ కడలి ఈశ్వరి, శెట్టిబలిజ సంఘ జిల్లా అధ్యక్షుడు చొల్లంగి వేణుగోపాల్,సివిల్ సప్లైస్ డైరెక్టర్ డాక్టర్ చప్పిడి వెంకటేశ్వరరావు, మాజీ ఎమ్మెల్యే పిల్లి సత్యనారాయణ మూర్తి, శ్రీనివాస బాబా, నురుకుర్తి వెంకటేశ్వరరావు, వాసంశెట్టి ఆంజనేయులు, పాలికి సతీష్, చొల్లంగి శ్రీను, గుబ్బల అప్పారావు, పెద్ద ఎత్తున శెట్టిబలిజ సంఘీయులు తదితరులు పాల్గొన్నారు.

### తుఫాను బాధితులకు
# అండగా కూటమి ప్రభుత్వం : రూరల్ ఎమ్మెల్యే పంతం



**కాకినాడ రూరల్, విశ్వం వాయిస్ న్యూస్ :** ఇటీవల ఏపీపై విరుచుకుపడిన 'మొంథా' తుఫాను కారణంగా సముద్రంలోకి వేటకు వెళ్లలేక, పడవులు దెబ్బతిని జీవనోపాధి కోల్పోయిన మత్స్యకార కుటుంబాలకు అండగా కూటమి ప్రభుత్వం నిలిచింది. తుఫాను తాకిడికి గురైన కాకినాడ రూరల్ నియోజకవర్గం పరిధిలోని పర్లాపేట, తూరంగి పగడాలపేట గ్రామాల్లోని మత్స్యకార కుటుంబాలకి ఆదివారం అత్యవసర సహాయం కింద నిత్యావసర సరకులు పంపిణీ చేశారు. గుర్తింపు పొందిన ప్రతి మత్స్యకార కుటుంబానికి తక్షణ సహాయంగా 50 కేజీల బియ్యం, ఒక కేజీ పంచదార, ఒక కేజీ పప్పు దినుసులు, ఒక లీటర్ వంట నూనెతో సహా ఇతర నిత్యావసర సరుకులు అందజేశారు. ప్రభుత్వం అందించిన ఈ సహాయం తాత్కాలికంగానైనా తమ కష్టాలను తీరుస్తుందని బాధితులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం వెంకటేశ్వరరావు (నానాజీ) మాట్లాడుతూ, తుఫాను వల్ల నష్టపోయిన ప్రతి కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుందని, జీవనోపాధిని పునరుద్ధరించడానికి త్వరలోనే మరిన్ని సహాయక చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు. మత్స్యకారుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం ఎల్లప్పుడూ కృషి చేస్తుందని ఆయన భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ కర్రి పద్మశ్రీ, మాజీ మంత్రి చిక్కాల రామచంద్రరావు, కాకినాడ రూరల్ టీడీపీ సీనియర్ నాయకులు, మాజీ జడ్పీటీసీ నులుకుర్తి వెంకటేశ్వరరావు, జిల్లా టీడీపీ ప్రధాన కార్యదర్శి పెంకే శ్రీనివాస్ బాబా, శెట్టిబలిజ కార్పొరేషన్ డైరెక్టర్ డాక్టర్ చప్పిడి వెంకటేశ్వరరావు, కాకినాడ రూరల్ కో ఆర్డినేటర్ కటకంశెట్టి ప్రభాకర్ (బాబి), ఎంపీపీ అనంతలక్ష్మి త్రిమూర్తులు, కూటమి నాయకులు రంబాల వెంకటేశ్వరరావు, పితాని లీలావతి, కరెడ్ల గోవింద్, సాండీ, రవి, పెద్ద రాజులు తదితరులు పాల్గొన్నారు.

### మహిళల వరల్డ్ కప్ ఫైనల్లో
# టీమ్ ఇండియా విజయం సాధించాలని సర్వమత ప్రార్ధనలు





**కాకినాడ సిటీ, విశ్వం వాయిస్ న్యూస్ :** మహిళల క్రికెట్ వరల్డ్ కప్ ఫైనల్లో ఇండియా జట్టు విజయం సాధించాలి కోరుతూ కాకినాడ సిటీ శాసనసభ్యులు వనమాడి కొండబాబు ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ శ్రేణులు ఆదివారం దేవాలయాలు, మసీదు, చర్చిల నందు ప్రత్యేక పూజలు, ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ కే రహీమ్, అంబటి చిన్న, గుమ్మల్ల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ మహిళల క్రికెట్ వరల్డ్ కప్ ఫైనల్లో ఇండియా జట్టు విజయం సాధించాలని నేడు దేవాలయాలు మసీదులలో చర్చల నందు ప్రత్యేక ప్రార్థనలు పూజలు నిర్వహించడం జరిగిందని తెలుగుదేశం పార్టీ ఎప్పుడు మహిళలను ప్రోత్సహించడం జరుగుతుందని, ఇది క్రీడలను ప్రోత్సహించడం మహిళలు జట్టుకు మద్దతు అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్కే రహీమ్, అంబటి చిన్న, ఎమ్ డీ ఖాన్, గుమ్మల్ల వెంకటేశ్వరరావు, ఎం.డి. అన్సర్, అశ్రిఫ్ అలీ, బుల్లోజు ఉమామహేశ్వరరావు, ఖాదర్ వలీ ఖాన్, ముడే రాజబాబు, షేక్ అన్వర్, పోలిపల్లి జగన్, గబ్బర్ సింగ్, బొడ్డుపల్లి నాని, జారుఖాన్, తదితరులు పాల్గొన్నారు.

# భారత్ ప్రపంచ మహిళా క్రికెట్టు జగజ్జేత కావాలని ఎమ్మెల్యే పూజలు





**శంఖవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** నవ్య ముంబైలోని పాటిల్ స్టేడియంలో భారత్, దక్షిణ ఆఫ్రికా దేశాల మధ్య ప్రపంచ మహిళా క్రికెట్టు చివరి ఆటలో భారత మహిళా జట్టు అంతిమ విజయం సాధించి విశ్వ విజేత కావాలని కోరుతూ కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం శంఖవరం మండలం సీతయ్యమ్మపేటలోని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ దేవాదాయ ధర్మాదాయ శాఖకు చెందిన దుర్గా మీనాక్షి అమ్మవారి ఆలయంలో ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ ఆదివారం ప్రత్యేక పూజలను చేయించారు. మధ్యాహ్నం 3 గంటలకు నవి ముంబైలోని పాటిల్ స్టేడియంలో భారత్, దక్షిణ ఆఫ్రికా దేశాల మధ్య జరిగిన ప్రపంచ మహిళా క్రికెట్టు అంతిమ ఆటలో భారత మహిళాజట్టు దక్షిణాఫ్రికా జట్టును ఎదుర్కొన వలసి ఉన్నది. ఈ నేపథ్యంలో దక్షిణ ఆఫ్రికా మహిళా క్రికెట్టు జట్టును భారత మహిళా జట్టు సమర్ధవంతంగా ఎదుర్కొని అంతిమ విజయం సాధించి జగజ్జేత కావాలని ఆకాంక్షిస్తూ ఉదయం ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ సీతయ్యమ్మపేట దుర్గా మీనాక్షి అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలను నిర్వహించారు. భారత మహిళా క్రికెట్ జట్టు ప్రపంచ కప్పును గెలుచు కోవాలని అమ్మ వారిని మనస్ఫూర్తిగా వేడుకున్నారు. ఈ సందర్భంగా ఆలయంలోని భక్తులతో ఎమ్మెల్యే మాట్లాడుతూ భారత మహిళా క్రికెట్ జట్టు ఇప్పటి వరకు ప్రదర్శించిన ప్రతిభ భారత దేశాన్ని గర్వపడేలా చేసిందని, అంతిమ ఆటలో కూడా విజయం సాధించి ప్రపంచానికి భారత మహిళల క్రికెట్ క్రీడా సత్తా చూపించాలని ప్రతీ ఒక్కరూ ఆకాంక్షిస్తూ ప్రార్ధనలు చేయాలి అన్నారు. ఆ మహిళా జట్టు సభ్యులు అందరికీ ఆమె హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. నవి ముంబైలోని పాటిల్ స్టేడియంలో భారత్, దక్షిణాఫ్రికా దేశాల మధ్య ప్రపంచ మహిళా క్రికెట్టు కప్పు అంతిమ పోరు జరిగిన సందర్భంగా ఈ ఆటను ప్రజలు సామూహికంగా వీక్షించేందుకు అనువైన సౌకర్యాలను ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ చక్కని ఏర్పాటు చేశారు. నియోజకవర్గంలోని ఏలేశ్వరం తెలుగు దేశం పార్టీ కార్యాలయంలో బొదిరెడ్డి గోపాలకృష్ణ ఆధ్వర్యంలో మధ్యాహ్నం 3 గంటలకు దూర దృశ్య శ్రవణ మాధ్యమ పెద్ద వెండి తెరను ఏర్పాటు చేయించారు. దీంతో నియోజకవర్గంలోని వివిధ గ్రామాలకు చెందిన ఔత్సాహిక పురుష, మహిళ క్రికెట్ అభిమానులకు సామూహికంగా క్రికెట్ ఆటను ఆసక్తికరంగా వీక్షించారు. క్రికెట్ అభిమాన వీక్షకులకు తాగునీరు, తేనీరు, బిస్కత్తులను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ మాట్లాడుతూ, భారత మహిళా జట్టు ప్రదర్శన దేశానికి గర్వకారణమని, ఫైనల్‌లో విజయం సాధించి ప్రపంచానికి భారత మహిళల ప్రతిభను చాటాలని ఆకాంక్షించారు. జట్టు సభ్యులకు ఆమె హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ రెండు కార్యక్రమాల్లోనూ నియోజకవర్గ కూటమి నేతలు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, క్రికెట్ అభిమానులైన స్త్రీ, పురుషులు పెద్ద సంఖ్యలో పాల్గొని వీక్షించారు.

# ఘనంగా ఆర్యవైశ్య కార్తీక సమారాధన



**కాకినాడ సిటీ, విశ్వం వాయిస్ న్యూస్ :** కార్తీక మాసం ఆదివారం ద్వాదశి సందర్భంగా కాకినాడ మెక్లర్ స్కూల్ గ్రౌండ్స్‌లో ఘనంగా ఆర్యవైశ్య కార్తీక వన సమారాధన మహోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కాకినాడ స్మార్ట్ సిటీ ఎమ్మెల్యే వనమాడి కొండబాబు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా విచ్చేసిన కాకినాడ సిటీ వనమాడి కొండబాబు మాట్లాడుతూ ఆర్యవైశ్యులు ఒక సంఘంగా ఏర్పడి వాళ్ళ ఐక్యత చాలా గొప్పదని 29 సంవత్సరాలుగా సుబ్రహ్మణ్యం అనే వ్యక్తిని ఎన్నుకుంటూ మంచి నడవడికడుతో ఈ కార్యక్రమాన్ని ఇంత గొప్పగా రూపొందించిన ఈ సంఘ సభ్యులకు, అదేవిధంగా అందరూ క్రమశిక్షణతో ఇంటిల్ల పాది ఈ కార్యక్రమాన్ని హాజరైన ఆర్యవైశ్య సోదరులు అందరకు నా ప్రత్యేక కృతజ్ఞతలను తెలిపారు. అదేవిధంగా నేను అధికారంలో ఉన్న లేకపోయినా సరే ఈ సంఘ సభ్యులు ప్రతి కార్యక్రమానికి నన్ను పిలిచి గౌరవించారని ఇటువంటి ఆర్యవైశ్య సంఘానికి నా వంతు సహకారం ఎప్పుడూ ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా ముఖ్య అతిథులుగా విచ్చేసిన కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ, ఎమ్మెల్సీ పే రాబత్తుల రాజశేఖర్, దుర్గా ప్రసాద్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ సోంప్రసాద్,, ఎమ్మెల్సీ కర్రి పద్మశ్రీ తదితరులు పాల్గొన్నారు

# దారితప్పిన చిన్నారి...
### సిఐ అప్పలనాయుడు చొరవతో సురక్షితంగా తల్లిదండ్రుల చెంతకు...



కాకినాడ సిటీ, విశ్వం వాయిస్ న్యూస్ : ఆదివారం రాత్రి దారి తప్పి ఒక పాప రామకృష్ణారావుపేట గాంధీ బొమ్మ సెంటర్ రోడ్ల మధ్యలో తిరుగుటుండగా తూర్పువాణి దినపత్రిక ఎడిటర్ త్రినాథ్ చూసి పాప ఒక్కతే రోడ్లమీద వెళ్లడంతో గమనించి స్థానికుల సహాయంతో రామకృష్ణారావుపేట పలు వీధులను సమాచారం సేకరించగా ఇక్కడ పాప కాదని తెలియడంతో రెండవ పట్టణ పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించారు. వెంటనే స్పందించిన సీఐ అప్పలనాయుడు తల్లిదండ్రుల సానా బాలకృష్ణసుగుణ దంపతుల కుమార్తెగా నిర్ధారించిన తర్వాత తల్లిదండ్రులకు పాపను సురక్షితంగా తల్లిదండ్రులకు అప్పగించారు. తమ పాపను సురక్షితంగా తమ వద్దకు చేర్చినందుకు తల్లిదండ్రులు సిఐకి సిబ్బందికిమరియు తూర్పువాణి దినపత్రిక ఎడిటర్ కు కృతజ్ఞతలు తెలిపారు.





# ఆదివాసి హక్కులు ఉద్యోగాల సాధన కోసం పోరుబాట

### డిసెంబర్ 15వ తేదీన రంపచోడవరంలో బహిరంగ సభ



**గంగవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** గంగవరం మండల కేంద్రంలో ఆదివాసి హక్కులు ఉద్యోగాల సాధన కమిటీ గౌరవ అధ్యక్షులు ఈతపల్లి సిరిమల్లిరెడ్డి, డివిజన్ అధ్యక్షులు మడి మురళిదొర ఆధ్వర్యంలో 5వ షెడ్యూల్డ్ ప్రాంత ఉద్యోగాల నియమకాల చట్టం,ఆదివాసి హక్కులు చట్టాలు మరియు 100శాతం ఉద్యోగాలు సాధన కోసం సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ సమావేశంలో ఐదో షెడ్యూల్ ప్రాంతంలో అన్ని ఉద్యోగాలు ఆదివాసీలకే కేటాయించాలనే ఆదివాసీల డిమాండ్‌ను ప్రభుత్వం పట్టించుకోలేదు. 1/70 చట్టం, పెసా చట్టం, అటవీ హక్కుల చట్టం, 2013 పోలవరం భూసేకరణ చట్టాలు ఇప్పటికీ పటిష్టంగా అమలు కాకుండా అధికారులు ప్రజా ప్రతినిధులు, ప్రభుత్వం కుట్ర చేస్తుందన్నారు.ఐదో షెడ్యూల్డ్ ప్రాంతంలో అన్ని శాఖల్లో ఉద్యోగాలు కేటాయించకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించటాని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఆదివాసి హక్కులు, చట్టాలు డిమాండ్లను, ఆదివాసి నిరుద్యోగుల డిమాండ్లను డిసెంబర్ 15వ తేదీలోగా సమస్యలు పరిష్కరించాలని పత్రిక ముఖంగా ప్రభుత్వానికి తెలియ జేస్తున్నాం. రంపచోడవరం డివిజన్లో ప్రభుత్వం అక్రమంగా భూములు కొనుగోలు చేసే పక్రియను తక్షణమే నిలిపివేయాలని డిమాండ్ చేస్తున్నాం. ఈ డిమాండ్లను ప్రభుత్వం పరిష్కరించిన పక్షంలో ప్రజా క్షేత్రంలో ఆదివాసి హక్కులు ఉద్యోగాల సాధన పోరు బాటలో తేల్చుకుంటామని తెలియజేస్తున్నాం. ఈ కార్యక్రమంలో ఆధ్వర్యంలో మద్దేటి అంజిరెడ్డి, కట్రం దాసు కోయ, వెదుళ్ళ లచ్చిరెడ్డి, తెల్లం శేఖర్, తాము సూరిబాబు, వంతు బాలకృష్ణ, పండా కృష్ణ మూర్తి దొర, కుంజం తమన్న దొర, మడిగుంట వెంకటేశ్వ రావు, గుమ్మడి లోవ ప్రసాద్, చవలం శశి ప్రీతం, ఈక సుధా కిరణ్, ఏ.ఐ.కె. ఎం.ఎస్ ఉపాధ్యక్షులు ఐ.రమణ, బి.అశోక్ కుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా టేబుల్ టెన్నిస్ జట్ల ఎంపిక




**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** తూర్పుగోదావరి జిల్లా టేబుల్ టెన్నిస్ జట్ల ఎంపిక పోటీలు స్థానిక టౌన్ హాల్ ఎదురుగా గల రాజమండ్రి గౌతమి టేబుల్ టెన్నిస్ అకాడమీలో నిర్వహించారు. ఈ పోటీలలో జిల్లాలోని అనేక ప్రాంతాల నుంచి 80 మంది బాల బాలికలు పాల్గొన్నారు. ఈ పోటీలను డిస్ట్రిక్ట్ సెంట్రల్ బ్యాంక్ మాజీ చైర్మన్ టౌన్ హాల్ లైబ్రరీ కార్యదర్శి ఆకుల వీర్రాజు మాట్లాడుతూ టేబుల్ టెన్నిస్ గతంలో టౌన్ హాల్ వేదికగా అనేకమంది క్రీడాకారులు జాతీయ అంతర్జాతీయ పోటీలలో పాల్గొనడమే గాక కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థల్లో ఉద్యోగాలు సాధించారు. మీరందరూ రాష్ట్రస్థాయి పోటీలలో గతంలో సాధించిన బహుమతులు కంటే మెరుగని స్థాయిలో ఆడి జిల్లాకు అదేవిధంగా రాజమహేంద్రవరం పేరు ప్రతిష్టలు తీసుకురావాలని చిన్నారులను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అసోసియేషన్ అధ్యక్షులు జె.వి.వి.అప్పారెడ్డి, కోశాధికారి కే.సత్యనారాయణ విజేతలకు బహుమతులు అందజేశారు. జిల్లా అసోసియేషన్ కార్యదర్శి అండ్ కోచ్ వి.టి.వి. సుబ్బారావు మాట్లాడుతూ ఈ పోటీలలో ఎంపిక చేసిన క్రీడాకారులు నవంబర్ 17 నుండి 20వ తేదీ వరకు విశాఖపట్నం గీతం యూనివర్సిటీ లో జరిగే రాష్ట్ర అంతర్ జిల్లా టేబుల్ టెన్నిస్ ఛాంపియన్షిప్ పోటీలలో పాల్గొంటారని తెలియజేశారు. సురపురెడ్డి సూర్య ప్రకాష్ టీం ఎంపిక పోటీలకు న్యాయ నిర్ణేతగా వ్యవహరించారు. సీనియర్ క్రీడాకారులు పీవీ సత్యనారాయణ రావు, ఎల్ఎ ఎస్ జయరాజ్, సంగడి సుబ్రమణ్యం,పి శ్రీలక్ష్మి, అడబాల శ్రీకాంత్, కర్రీ వీరబాబు, ఎఫ్ కె ఎస్ అమృత, వెంకటేష్, గిడుతూరి అనురాధ, కే.శాంతి రెడ్డి తదితరులు పోటీలను పర్యవేక్షించారు.

### గాదరాడ "ఓం శివశక్తి పీఠం"లో

# బత్తుల ఆధ్వర్యంలో ఆధ్యాత్మిక కార్యక్రమాలు

### లోక కళ్యాణార్థం వివిధ హోమాలు




**కోరుకొండ, విశ్వం వాయస్ న్యూస్ :** లోక కళ్యాణార్థం గాదరాడ "ఓం శివశక్తి పీఠం"లో సోమవారం నుండి బుధవారం వరకు మూడు రోజులపాటు వివిధ ఆధ్యాత్మిక కార్యక్రమాలను అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నట్లు రాజానగరం శాసనసభ్యులు ఓం శివశక్తి పీఠం వ్యవస్థాపకులు బత్తుల బలరామకృష్ణ తెలిపారు. సోమవారం (నేడు) గాదరాడ ఓం శివశక్తి పీఠంలో బత్తుల ఆధ్వర్యంలో ఉదయం 8గంటలకు రుద్రాభిషేకం, 10గంటలకు గణపతి హెూమం, 11గంటలకు రుద్ర హెూమం, సాయంత్రం 4 గంటలకు నవగ్రహ హెూమం, 6గంటలకు శత్రుసంహార హెూమం, మంగళవారం ఉదయం 8గంటలకు సుదర్శన హెూమం, 10గంటలకు అష్టలక్ష్మి హెూమం, సాయంత్రం 4గంటలకు ఆయుష్ హెూమం, రాత్రి 6గంటలకు ధన్వంతరి హెూమం, బుధవారం సాయంత్రం ఐదు గంటలకు శివపార్వతుల కళ్యాణం, రాత్రి 7 గంటలకు జ్వాలాతోరణం, రాత్రి 8గంటలకు చండీహోమం వేద పండితుల ఆధ్వర్యంలో అత్యంత వైభవోపేతంగా నిర్వహించడానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేస్తున్నామన్నారు. యావన్మంది భక్తులు కార్తీకమాసం సందర్భంగా నిర్వహిస్తున్న ఆధ్యాత్మిక కార్యక్రమాలను కనులారా తిలకించి, పార్వతీ పరమేశ్వరుల ఆశీస్సులు పొందాలని, స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించవలసిందిగా బత్తుల తెలిపారు.

# కార్పొరేట్ ఆసుపత్రుల వైద్యం స్మశానానికి మార్గం

**నకిలీ వైద్యులు సమాజంలో వైద్యనిర్వహణ అదుపుచేయాలి - నకిలీ వైద్యం - నకిలీ టెస్టులతో రోగులను వంచనకు గురి అవుతున్నారు**

**నాణ్యత లేని మందులు - అర్హత లేని మందుల కంపెనీల మాయాజాలం**


**చిన్న వైద్యానికి కూడా ఏం ఆర్ ఐ స్కానింగ్‌లు, లెక్కల్లో లేని వసూళ్లు : మేడా శ్రీనివాస్ తీవ్ర ఆరోపణ**



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** గ్యారెంటీ లేని ప్రైవేట్ - కార్పొరేట్ వైద్యనికి లక్షలు, కోట్లు వసూలు చేస్తున్న నిర్వాహకులపై చర్యలు ఉండవా! అని రాష్ట్రీయ ప్రజా కాంగ్రెస్ (ఆర్పీసీ) ప్రధాన కార్యాలయంలో జరిగిన పార్టి వారాంతపు సమావేశంలో అర్పిసి వ్యవస్థాపక అధ్యక్షులు మేడా శ్రీనివాస్ సూటిగా ప్రశ్నించారు. ఈ సందర్భంగా పాత్రికేయు లతో మేడా శ్రీనివాస్ మాట్లాడుతూ రోగాలు ఎందుకు వస్తున్నాయి. అందుకు గల కారణాలు నేటి వైద్యులకు తెలుసునా! తెలిసే రోగి ఆరోగ్యాన్ని పాడు చేస్తున్నారా! బాగు చేస్తున్నారా! అనే వాస్తవాన్ని తెలియపరిచే వైద్యులు ఒక్కరైనా నేడు ఉన్నారా! చిన్న చిన్న అనారోగ్య సమస్యలకు సైతం అవసరం లేని ఖరీదైన మందులు, పరీక్షలు, స్కానింగ్‌లు చేసి రోగాన్ని తగ్గిస్తున్నారా అంటే గ్యారెంటీ లేదు.రోగి ఒక అనారోగ్య సమస్యపై ఆసుపత్రి మెట్లు ఎక్కితే ఏ వేవో ట్యాబ్లేట్స్ వాడించి రోగి శరీరంలో వుండే సహజమైన రోగ నిరోధక శక్తిని నిర్వీర్యం చేస్తున్నారు. ఒక రోగ సమస్యకు వాడిన ట్యాబ్లేట్స్ కాల క్రమంగా కొత్త రోగ సమస్యలకు దారి తీస్తున్నాయి. అందుకు గల కారణాలు కూడా ట్యాబ్లేట్స్ తయారి విధానంలోనే లోపాలు వుంటున్నాయనే ఆరోపణలు బలంగా వుంటున్నాయి. మనుషులను మొత్తంగా ఆంగ్ల వైద్యనికి బానిసలుగా మార్చేసారు. ఒక మనిషిలో సహజంగా వుండే ఇమ్యూనిటీ శక్తికి వాతావరణ మార్పులను బట్టి వచ్చే జబ్బులు 3 రోజులు లేక ఒక వారం రోజుల్లో తగ్గుముఖం పడతాయి అనేది ప్రకృతి ధర్మం అప్పటికి తగ్గక పోతే అందుకు అవసరమయ్యే ఇంటి వైద్యం, పెద్దల అనుభవ సూచనలతో తగ్గించుకోవచ్చును. ముందుగానే ఆంగ్ల వైద్యం వైపు వెళ్లి కార్పొరేట్, ప్రైవేట్ ఆసుపత్రులను ఆకార్షిస్తే రోగి సమస్య మరింతగా పెరుగుతుంది. ఆర్థికంగాను నష్టపోతారు. ప్రస్తుత ప్రైవేట్, కార్పొరేట్ ఆసుపత్రుల్లో వైద్యం వచ్చిన వైద్యులు లేరు. రోగం నయం చేయటం కన్నా రోగిని 10 రోజులు పాటు ఫ్లూయిడ్స్, మందులు ఇచ్చి చిన్న చిన్న రోగాల కైనా కనీసం లక్ష రూపాయలు తక్కువ కాకుండా లగేస్తున్నారు . ఏలాంటి మేధావులు అయినా ఆసుపత్రుల్లో వారి తెలివితేటలకు పని చెప్పలేరు. ఎందుకంటే ప్రాణం అంటే భయం. ఒక రకమైన బలహీనత రోగిని వెంటాడుతుంది . రోగి శరీరంలో సహజ సిద్దమైన రోగ నిరోధక శక్తి ఉన్నప్పటికి వైద్యులు వాడించే కొన్ని మందులు ఆ శక్తిని నిరుపయోగంగా మార్చేస్తాయి . ప్రైవేట్ , కార్పొరేట్ వైద్యం స్వయకృతాపరదంగా రోగులు స్మశానానికి మార్గం చేసుకుంటున్నారని ఆయన తీవ్ర ఆవేదన చెందారు. ప్రైవేట్ - కార్పొరేట్ ఆసుపత్రుల్లో జరిపే వైద్యానికి ప్రామాణికత ఏమి ఉండటం లేదని, రోగి రోగం తగ్గటానికి వైద్యం చేస్తున్నారో కొత్త కొత్త రోగ సమస్యలు పుట్టటానికి వైద్యం చేస్తున్నారో రోగికి గాని రోగి కుటుంబ సభ్యులకు గాని అర్థం కావటం లేదు. చిన్న చిన్న రోగ సమస్యలను సైతం నేడు వైద్యులు నిర్ధారణ జరపలేని నిస్సహాయ స్థితిలో వైద్యల పనితీరు వుంటుందని, జలుబు దగ్గర నుండి అత్యంత ప్రమాదకరమైన రోగాల వరకు టెస్టులు, స్కానింగ్‌లు జరపకుండా వైద్యం చేయలేని వైద్యులు నేడు రోగులకు శాపంగా మారుతున్నారు. రోగ నిర్ధారణకు జరిపే పరీక్షల్లో సైతం తుప్పుడు నిర్ధారణలు జరుగుతున్నా రోగికి నిజం తెలియనీయటం లేదని, అనేక ఆసుపత్రులు , ల్యాబ్ రేటరీ లు నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్నా, అర్హత లేక పోయినా సంబంధిత యంత్రాంగం అవినీతి మత్తులో చోద్యం చూస్తు రోగుల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారు. ప్రామాణికత లేని మందుల కంపెనీలను పాలకులు ప్రోత్సహిస్తున్నారు. నాణ్యత లేని మందుల విక్రయాలతో రోగుల ప్రాణాలు క్షిణ దశకు చేరుకుంటున్నాయి. సరైన వైద్యం రోగులకు అందివ్వలేక పోతున్నా రోగి నుండి లక్షలకు లక్షలు ప్రైవేట్ - కార్పొరేట్ ఆసుపత్రులు దోచుకుంటున్నాయని ఆయన తీవ్ర ఆరోపణ చేసారు. ఒకసారి ప్రైవేట్ - కార్పొరేట్ ఆసుపత్రికి అనారోగ్య సమస్య నిమిత్తం వెళ్లిన రోగికి కాలక్రమంగా అనేక రోగ సమస్యలు నెమ్మిది నెమ్మిదిగా మనిషి శరీరాన్ని ఆవహిస్తున్నాయి. మనిషి శరీరంలో వుండే సహజ సిద్ధంమైన ఇమ్యూనిటీ ఏమై పోతుందో అంతుపట్టని రహస్యంగా ఉంటుంది. ఆసుపత్రుల్లో జరిపే శాస్త్ర చికిత్సల్లో అనేకం అవసరం లేకుండానే చేస్తున్నట్టుగా కొన్ని సర్వే రిపోర్టులు చెబుతున్నాయి. ప్రధానంగా గుండె , కాలేయం, మెదడు, కిడ్నీ, ఊబకాయం, మోకాలు గుజ్జు, నేత్ర సమస్యలు కొన్ని రకాల మందులు వాడకం మూలంగానే వస్తున్నాయి అంటు అనేక కదనాలు పుంకాను పుంకాను లుగా వార్తలు విస్తరిస్తున్నాయి. రోగి అనుభవిస్తున్న ఆనారోగ్య పరిస్థితులు అందుకు బలాన్ని చేకూరుస్తున్నాయి. వ్యాధిని తగ్గించక పోగా రోగి శరీరాన్ని మందులకు బానిసగా మారుస్తున్న వైద్యాన్ని వైద్యం అంటారా..! నేటి ఆంగ్ల వైద్యం ఆనాటి వంటింటి బామ్మల వైద్యంతో పోటి పండగలదా ! ఒకప్పటి వైద్యులు కనుబొమ్మ , చేతి నాడిని చూసి రోగాన్ని నిర్ధారించి మెరుగైన వైద్యం చేసి ఇంటికి క్షేమంగా పంపించే వైద్యులు నేడు ఉన్నారా..! నేటి ఆంగ్ల వైద్యం అంటే మోసం, దగా, రోగి ప్రాణాన్ని వెంటిలేటర్ పై చూపిస్తు దర్జాగా దోపిడి చేసేదే ఆంగ్ల వైద్యం యొక్క మూల సూత్రం. ప్రస్తుత ఆంగ్ల వైద్యంతో రోగి జబ్బు తగ్గదనేది జగమెరిగిన సత్యం అయినప్పటికి అత్యంత ఖరీదైన కొన్ని రకాల కుత్రిమ ప్రచారాలు ద్వారా మనిషిని ఆంగ్ల వైద్యనికి బానిసగా మార్చేస్తున్నారు . నేటి ఆంగ్ల వైద్యం అంటే రోగం శాశ్వతంగా తగ్గనీయదు. అలా అని పెరగనీయదు. కార్పొరేట్ వైద్యనికి ఒక ముడి సరుకుగా రోగిని మార్చుకుంటారు. ఆంగ్ల వైద్యంపై వైద్యులకే నమ్మకం లేక రోగి కుటుంబ సభ్యులతో ముందుగా రోగి మరణిస్తే వైద్యలకు ఎటువంటి సంబంధం లేదని, ఆ వైద్యం రోగి కుటుంబ సభ్యుల ప్రేరణ, ఇష్టం తోనే చేసారన్నట్టుగా వ్రాయించుకుని సంతకాలు చేయించుకుంటారు. ఇలాంటి వైద్యాన్ని చేస్తున్న వారిని వైద్యులు అంటారా..! ఖచ్చితంగా రోగి ప్రాణాన్ని కాపాడుతాము అని చెప్పి వైద్యం చేయగల దమ్మున్న వైద్యులు నేడు ఉన్నారా..! ఒక తరహా శాస్త్రీయ పరమైన కుట్రతో ఆంగ్ల వైద్యం లోగల కార్పొరేట్ శక్తులు ప్రమేయంతో ఎక్కువగా వాడే మందులు తోనే మానవ శరీరంలో గల స్వచ్ఛమైన ఇమ్యూనిటీని చచ్చు పడేలా చేస్తు 80శాతం మధుమేహ, బిపి, కిడ్నీ వ్యాధులు పెరగటానికి కారణాలని కొన్ని పరిశోదనలు చెబుతున్నప్పటికి పాలకులు పెడ చెవిన పెడుతున్నారని అర్పిసి అధ్యక్షులు మేడా శ్రీనివాస్ తీవ్ర ఆవేదన చెందారు. సభకు ఆర్పీసీ సీనియర్ సెక్యులర్ పెండ్యాల కామరాజు అధ్యక్షత వహించారు. ఈ సమావేశంలో అర్పిసి సెక్యులర్స్ డి వి రమణ మూర్తి, సిమ్మా దుర్గారావు దుద్దే సురేష్, వర్ధనపు శరత్ కుమార్, వల్లి శ్రీనివాసరావు, వాడపల్లి జ్యోతిష్, కారుమూరి యుగంధర్, గుడ్ల సాయి దుర్గా ప్రసాద్, బసా సోనియా, యర్రా బాల మురళీకృష్ణ, సుంకర వెంకట భాస్కర రంగారావు, చల్లా సాంబశివరావు, చల్లా శివ శివ దుర్గా ప్రసాద్, కాకర ప్రసాద్, మాసా అప్పాయమ్మ, నాగూరు అన్నపూర్ణ, కందివలస రమణ, కందివలస హైమావతి, ఏ.బాబీ, నాగూరు సింహాచలం, తదితరులు పాల్గొన్నారు.

# రాజమహేంద్రి ఇంటర్నేషనల్ స్కూల్లో కార్తీక వనసమారాధన

**సాంప్రదాయబద్ధంగా ఆహ్లాదకరంగా సాగిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు - డాక్టర్ టి.కే విశ్వేశ్వర రెడ్డి ఆధ్వర్యంలో రాజకీయ ప్రముఖులకు సత్కారం**





**రాజానగరం, విశ్వం వాయిస్ న్యూస్ :** ఆదివారం ఉదయం కార్తీక మాసాన్ని పురస్కరించుకుని రాజానగరం మండల సంపత్ నగరంలో రోడ్లో రాజమహేంద్రి ఇంటర్నేషనల్ స్కూల్‌లో రాజమహేంద్రి విద్యా సంస్థల చైర్మన్ డాక్టర్ టి.కె.విశ్వేశ్వర రెడ్డి ఏర్పాటు చేసిన కార్తీక వనభోజన సమారాదన ముందుగా గణపతి పూజ, గోమాత పూజ, ఆంజనేయ స్వామి పూజ, ఉసిరి చెట్టు దగ్గర పూజలు విశ్వేశ్వర రెడ్డి కుమారుడు స్వరూప్ రెడ్డి, కోడలు తేతలి సత్య సౌందర్య, మనవరాలు మిత్రాక్షి మేగన్ రెడ్డి నిర్వహించి ఈ కార్తీక వనమహోత్సవం ప్రారంభించారు. ఈ వన సమారాధనకి ముఖ్య అతిథులుగా రాజంపేట ఎమ్మెల్యే అమర్నాథ్ రెడ్డి, కడప ఎమ్మెల్సీ ఆంధ్రప్రదేశ్ ప్రైవేట్ స్కూల్లు స్టేట్ చైర్మన్ రామచంద్ర రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ ఆదిరెడ్డి అప్పారావు, మాజీ ఎమ్మెల్యే జక్కంపూడి రాజా, డిస్ట్రిక్ట్ సెంట్రల్ బ్యాంక్ మాజీ చైర్మన్ ఆకుల వీర్రాజు, దొండపాటి సత్యంబాబు, రాజమండ్రి రెడ్డీస్ కల్చరల్ అసోసియేషన్ కమిటీ సభ్యులు, ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షులు మార్టిన్ లూథర్, రాష్ట్ర కిసాన్ సెల్ కాకర్ల హరిబాబు, దేశిరెడ్డి బలరాం నాయుడు, ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ సభ్యురాలు అరుణ కుమారి, కాంగ్రెస్ నాయకులు మేడవరపు భద్రం దొర,జేటి రామారావు, ప్రచార కమిటీ చైర్మన్ డాక్టర్ వడయార్, వడియారు శ్రీనివాస్,చిన్నం మురళి, శాఖ పుల్లారావు, యాళ్ల వీరభద్రరావు, జిల్లాయూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బిల్డర్ బాబి, ఆనంద్ కుమార్, బర్రె సుబ్రహ్మణ్యం, పేపర్ మిల్ విశ్రాంత ఉద్యోగులు వారి కుటుంబాలు, రాజమహేంద్రి మహిళా జూనియర్ డిగ్రీ పీజీ కళాశాలల అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది, వారి కుటుంబ సభ్యులు, మరియు రాజమహేంద్రి ఇంటర్నేషనల్ స్కూల్ అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, వారి కుటుంబ సభ్యులు, రాజమహేంద్రవరం పుర ప్రముఖులు, బంధుగణం, మిత్రులు, శ్రేయోభిలాషులు ఈ కార్తీక వన సమారాధనకి విచ్చేసి కార్తీక వనభోజనం స్వీకరించారు. ఈ సందర్భంగా విచ్చేసిన ప్రముఖులు మాట్లాడుతూ కార్తీక మాసంలో సాంప్రదాయపద్ధంగా విశ్వేశ్వరరెడ్డి అల్పాహారం, విందు,టి స్నాక్స్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా పిల్లలకు, పెద్దలకు ఆటల పోటీలు నిర్వహించి వారికి విశ్వేశ్వర రెడ్డి, రాజమహేంద్ర ఇంటర్నేషనల్ స్కూల్ ప్రిన్సిపాల్ టివిడి చంద్రశేఖర్, రాజమహేంద్రి జూనియర్ డిగ్రీ మరియు పీజీ కళాశాల ప్రిన్సిపాల్ ఎం.కె.ఎస్.ప్రసాద్ చేతుల మీదుగా బహుమతి ప్రధానం చేసినారు.




# అవసరార్థుల ఆకలి తీరుస్తున్న 'స్వర్ణాంధ్ర'

**అవసరార్థుల ఆపన్న హస్తం - ఉచిత నిత్యాన్నదానంలో స్వర్ణాంధ్ర రికార్డు - గౌరవప్రదంగా భోజనం వడ్డింపు..**

**బఫే ప్లేట్లలో కొత్త ఒరవడి - 6వ సంతంలోకి స్వర్ణాంధ్ర ఉచిత మొబైల్ అన్నదాన సేవలు - 9,36,000 మంది అవసరార్థులకు అన్నదానం**




**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** సేవా కార్యక్రమాలకు బ్రాండ్ అంబాసిడర్ గుర్తింపు పొందిన రాజమహేంద్రవరం లోని స్వర్ణాంధ్ర సేవా సంస్థ చేపట్టిన ఉచిత నిత్యాన్నదానం పథకం 5 సంవత్సరాలు పూర్తి చేసుకుని ఆరవ సంవత్సరంలోకి అడుగుపెట్టింది. సంక్షోభంలో నుంచే నూతన ఆవిష్కరణలు పుట్టుకొస్తాయి. సమస్యలను అధిగమించడానికి కొత్త ఆలోచనలు మొలకెత్తుతాయి. ప్రపంచానికి కోవిడ్ను మించిన సంక్షోభం ఏముంటుంది! అలాంటి సంక్షోభసమయంలోనే లబ్దిదారుల అవసరార్థం రాజమహేంద్రవరంలోని స్వర్ణాంధ్రసేవా సంస్థ ఒక కొత్త సేవా కార్యక్రమాన్ని చేపట్టి అమలు చేసింది. కోవిడ్ తదనంతరం వివిధ వృత్తులు, పనులు చేసుకునేవారికి సరిగా జీత భత్యాలు రాకపోవడం, తగినపని దొరకకపోవడం తో ఏం చేయాలో, ఎలా బతకాలో తెలియక ఉపాధి కోసం రోడ్ల మీద తిరుగుతున్నవారందరికి స్వర్ణాంధ్ర సేవా సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ ఉచిత మొబైల్ భోజనం ఎంతగానో ఉపయోగపడుతోంది. కోవిడ్ సంక్షోభం తర్వాత ప్రపంచంలో నూటికి 40 శాతం మందికి రెండోపూట భోజనం లేదు. ప్రపంచ ఆకలి సూచిలో 121 దేశాలు ఉంటే అందులో మన దేశం పేదరికంలో 107 స్థానంలో ఉండడం దేశంలో ఆకలి కేకల తీవ్రతను తెలియ చేస్తుంది. ఇవన్ని గమనించిన ఐక్యరాజ్యసమితి (యునైటెడ్ నేషన్స్ ఆర్గనైజేషన్) ఆకలి తీర్చండి (ఫీడ్ ద హంగర్) అంటూ ప్రపంచ దేశాలకు పిలుపునిచ్చింది. దీనికి మంచి స్పందన లభించింది. ఆ పిలుపును అందిపుచ్చుకుని రాజమండ్రిలోని స్వర్ణాంధ్ర సేవా సంస్థ నిర్వాహకులు లయన్ డాక్టర్ గుబ్బల రాంబాబు ఆరేళ్ల క్రితం 2020 అక్టోబరు 10న ఈ ఉచిత మొబైల్ అన్నదానం ప్రారంభించి 6 ఏళ్లుగా కొనసాగిస్తున్నారు. అందుకే ఈ ఉచిత మొబైల్ అన్నదాన సేవా కార్యక్రమం 'లబ్దిదారుల అవసరార్థం పుట్టిందని' చెప్పవచ్చు.

**నిధులు ఎక్కడివి?**

రోజుకు 500 మంది అవసరార్థులకు ఉచితంగా భోజనం అందించే ఈ అన్నదానం సేవా కార్యక్రమానికి ప్రభుత్వ నిధులుకాని, విదేశీ విరాళాలు కానిలేవు. అయినా అత్యంత భక్తి శ్రద్ధలతో, దీక్షా దక్షతలతో, స్వచ్ఛంద దాతల సహకారం మరియు సొంత నిధులు వ్యయం చేస్తూ డాక్టర్ గుబ్బల రాంబాబు ముందుకు నడిపిస్తున్నారు. అలాగే స్నేహితులు, కొందరు దాతలు అందించే సహకారంతో ఈ ఉచిత అన్నదాన యజ్ఞం నిరంతరాయంగా 1847 రోజులుగా కొనసాగిస్తున్నారు. ఇది చిన్న విషయం కాదు. ఎన్నో వ్యయప్రయాసలు ఎదురవుతున్నా వాటన్నింటిని అధిగమిస్తూ సేవకు ముందుకు వచ్చే స్వచ్ఛంద వాలంటీర్ల సహకారంతో అవసరార్థులకు భోజనం అందచేస్తున్నారు.

**ఇది 'స్వర్ణాంధ్ర'కు మాత్రమే సాధ్యమైన ఘనత:**

ఇప్పుడు చాలామంది చాలాచోట్ల అన్నదానం చేస్తున్నారు కదా అనిపించవచ్చు. నిజమే గోదావరి నది పక్కనే ఉన్న రాజమండ్రి నగరంలో పుష్కర ఘాట్, నగరపాలకసంస్థ కార్యాలయం, కొన్ని ఇతర ప్రాంతాల్లో ఇలా టిఫిన్ పొట్లాలు, భోజనం ప్యాకెట్లు అందించేవారు మనకు కనిపిస్తూఉంటారు. నిజమే. ఎవరిదో పుట్టినరోజు, పెళ్ళిరోజు మరో సందర్భాన్నో పురస్కరించుకుని అలాంటి వారు ఒకరోజు ఈ విధంగా టిఫిన్, భోజనం ప్యాకెట్లు అందచేస్తుంటారు. గణపతి నవరాత్రులు, దసరా ఉత్సవాల ముగింపు సందర్భంగా కూడా భోజనాలు పెడుతుంటారు. ఇక దేవాలయాల్లో ఆ దేవుడికి పూజ జరిగే రోజునుబట్టి వారానికి ఆ ఒక్కరోజు అన్న ప్రసాదం పంపిణీ చేస్తుంటారు. అదికూడా గుడి దగ్గరకు వచ్చేవారికి మాత్రమే భోజనం లభిస్తుంది. అయితే సందర్భాలతోకాని గుడిలో పూజలతోకాని సంబంధం లేకుండా ఎండనక, వాననక అవసరార్థుల వద్దకువెళ్ళి భోజనం అందించడం ఒక సవాలే. అటువంటి సవాలును స్వీకరించి, సమస్యలను అధిగమించి ఆర్థిక వనరులు, మానవ వనరుల సమతుల్యాన్ని పాటిస్తూ ఇన్ని రోజులుగా అంటే ఆరేళ్ల నుండి 1847 రోజులుగా 9,36,000 మందికి అన్నదానం చేయడం స్వర్ణాంధ్ర సాధించిన ఘనత అని చెప్పవచ్చు. దీనికోసం 21519మంది స్వచ్ఛంద వాలంటీర్లు సేవలు అందించారు. వారంతా ఈ సేవల కోసం 11970 పనిగంటలు వెచ్చించడం ఎంతో గొప్ప విషయమని, ఇది ప్రపంచ రికార్డు అని పలు సంస్థలు, ప్రముఖులు కొనియాడుతున్నారు.

**రోజుకు 500 మందికి భోజనం:**

ప్రారంభంలో పుష్కర ఘాట్, రాజమండ్రి నగర పాలక సంస్థ కార్యాలయం ఎదుట ఈ ఉచిత మొబైల్ అన్నదాన కార్యక్రమం నిర్వహించేవారు. ఇక్కడ అవసరార్థులతోపాటు చుట్టు పక్కల గ్రామాల నుంచి వివిధ పనులపై మెయిన్ రోడ్డుకు వచ్చే వారు కూడా మధ్యాహ్నల సమయంలో ఈ భోజనం చేస్తున్నారు. ఇక ప్రస్తుతం పుష్కర ఘాట్, రాజమహేంద్రవరం ప్రభుత్వ ఆసుపత్రి వద్ద రోజూ 500 మందికి భోజనాలు పెడుతున్నారు. ఆసుపత్రిలో ఉన్న రోగులను చూసేందుకు దూర ప్రాంతాల నుంచి వచ్చే బంధువులు, స్నేహితులకు ఈ భోజనం ఎంతగానో ఉపయోగపడుతుందని చెబుతున్నారు. ఈ సేవా కార్యక్రమం ఐదేళ్లు పూర్తి చేసుకుని ఆరవ వసంతంలోకి అడుగు పెడుతోంది. కోవిడ్ సమయంలో ప్రారంభించిన ఉచిత మొబైల్ అన్నదాన కార్యక్రమం ఇప్పటికీ అవసరార్థుల ఆకలి తీర్చడం కోసం ఇది కొనసాగుతోంది.

**ఆకలితో ఉన్నవారివద్దకే స్వర్ణాంధ్ర భోజనం**

అన్నదానం అంటే ఏదో ఒక రోజు చేయడం కాదు. తమకు కుదిరినప్పుడు పెట్టేది కాదుకాదు. ఆచార వ్యవహారాలకు అతీతంగా ఆకలితో ఉన్న వారు ఎక్కడ ఉన్నా అక్కడికి వెళ్లి అన్నదానం చేసే ఏకైక సంస్థ స్వర్ణాంధ్ర సేవా సంస్థ. నిజమైన అవసరార్థులకు నాణ్యమైన, రుచికరమైన వేడి వేడి భోజనం నూటికి నూరు శాతం అందచేస్తున్నారు.

**దాతల సహాయ సహకారాలు:**

స్వర్ణాంధ్ర సేవా సంస్థ ఐదేళ్లుగా ఉచిత మొబైల్ అన్నదాన కార్యక్రమం నిర్వహించడానికి ఎంతోమంది దాతలు సహకరిస్తున్నారు. వారిలో నగర ప్రముఖులూ ఉన్నారు. మధ్యతరగతికి చెందినవారు చాలామంది. ఉన్నారు. వారుచేసే చిన్ని చిన్ని విరాళాలు, సహాయాలు సంస్థ సేవా కార్యక్రమాలను ముందుకు నడిపిస్తున్నాయి. చిత్తశుద్ధితో చేసే స్వర్ణాంధ్ర సేవా కార్యక్రమాలపై సమ్మకం, అభిమానంతో నిరంతరం ఎవరో ఒకరు సహకారం అందిస్తుంటారు. ఆ రోజు దాతలు లేకుంటే స్వర్ణాంధ్ర సేవా సంస్థ సొంత నిధులతో అన్నదానం నిరాటంకంగా జరిగేలా చూస్తాం. ఇది నిరంతరం జరిగే సేవా యజ్ఞం. దీని కొనసాగింపు కోసం మేము నిరంతరం కష్టపడుతూనే ఉండాలని ఇది మా లక్ష్యం అని నిర్వాహకులు లయన్ డాక్టర్ గుబ్బల రాంబాబు చెబుతూ ఉంటారు. ఆకలితో ఎవరు చావకూడదన్న స్వర్ణాంధ్ర సేవా సంస్థ సేవా నిరతికి వీలైతే సహకరిద్దాం! స్వర్ణాంధ్ర నిత్యాన్నదాన సేవలకు ప్రోత్సాహం అందిద్దాం...

# కాశీబుగ్గ విషాదం.. 95 ఏళ్ల వృద్ధ భక్తుడి స్టోరీ తెలుసుకోవాల్సిందే..

శ్రీకాకుళం జిల్లా కాశీబుగ్గలో శ్రీవెంకటేశ్వర ఆలయంలో ఘోర దుర్ఘటన తర్వాత ఆ ఆలయ ప్రత్యేకతలపై పెద్ద ఎత్తున చర్చ జరుగుతోంది. రాష్ట్రంలో ఎన్నో ఆలయాలు ఉండగా, ఎక్కడా లేనట్లు వేల మంది భక్తులు ఆ ఆలయానికి ఎందుకు వెళ్లారు? తొక్కిసలాటకు దారి తీసిన పరిస్థితులకు కారణాలు ఏమైవుంటాయనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ఇదే సమయంలో ఆలయ యాజమాన్యంపై ఆసక్తికర అంశాలు వెలుగుచూస్తున్నాయి. స్వామివారిపై భక్తితో 95 ఏళ్ల వృద్ధుడు హరి ముకుంద పండా ఆ ఆలయాన్ని నిర్మించారు. అందుకు అయిన వ్యయం మొత్తం ఆయన కుటుంబమే భరించడం విశేషంగా చెబుతున్నారు. పలాస-కాశీబుగ్గ పట్టణంలోని అత్యంత ఖరీదైన 12 ఎకరాల భూమిలో శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయంతోపాటు మరికొన్ని ఆలయాలను నిర్మించారు. మహావిష్ణువు దశావతరాలను ఇక్కడ ప్రతిష్ఠించారు. ఆలయ నిర్మాణానికి అవసరమైన భూమితోపాటు నిర్మాణానికి అవసరమైన డబ్బు పూర్తిగా హరి ముకుంద పండా కుటుంబమే సమకూర్చింది. ఒడిశాకు చెందిన రాజ వంశానికి హరి ముకుంద పండా కుటుంబం కొన్ని దశాబ్దాలుగా కాశీబుగ్గలో స్థిరపడిందని స్థానికులు చెబుతున్నారు. వీరికి పట్టణంలో సుమారు వంద ఎకరాల భూమి ఉండగా, అందులో 12 ఎకరాలను ఆలయ నిర్మాణం కోసం కేటాయించారు. ఇందుకోసం ఆ



భూమిని వెంకటేశ్వరస్వామి పేరున రిజిస్ట్రర్ చేయించారు. ఖరీదైన భూమిలో ఒక్క రూపాయి కూడా విరాళం కింద సేకరించకుండా హరి ముకుంద పండా వెంకటేశ్వరస్వామి ఆలయం నిర్మించడానికి కేవలం భక్తి ఒక్కటే కారణంగా చెబుతున్నారు. తిరుమల శ్రీవారికి పరమ భక్తుడైన పండా.. కొన్నేళ్ల క్రితం తిరుమల వెళ్లగా దర్శనం సరిగా అవ్వలేదు. సుమారు 9 గంటల పాటు దర్శనం కోసం నిరీక్షించాల్సిరావడం, కేవలం ఒక్క నిమిషం కూడా దేవుడిని మనస్ఫూర్తిగా దర్శించుకోలేదన్న ఆవేదనతో ఆయన ఇంటికి వచ్చినట్లు చెబుతున్నారు. ఈ విషయాన్ని తన తల్లి అయిన శతాధిక వృద్ధురాలు హరి ప్రియ పండా (సుమారు 110 ఏళ్లు)తో పంచుకోగా, శ్రీవారిని తనివి తీరా ప్రార్థించుకోడానికి సొంతంగా ఆలయ నిర్మించాలని ఆమె సూచించినట్లు సమాచారం.

గతంలో ఈ విషయాన్ని పలు పత్రికలు, మీడియా చానళ్లకు హరి ముకుంద పండా స్వయంగా వెల్లడించారు. పూర్తిగా వ్యవసాయంపై ఆధారపడిన పండా కుటుంబం.. ఏటా సేద్యం ద్వారా వచ్చే ఆదాయంలో కొంత మొత్తాన్ని ఆలయానికి వెచ్చించి భారీ ఆలయాన్ని నిర్మించింది. దాదాపు ఐదేళ్ల పాటు నిర్మాణ పనులు కొనసాగాయి. నాలుగు నెలల క్రితమే పూజల కోసం భక్తులను అనుమతించినట్లు స్థానికులు చెబుతున్నారు. సాధారణంగా ఈ ఆలయానికి రెండు నుంచి మూడు వేల మంది మాత్రమే వస్తున్నారు. కానీ, నవంబరు 1న 25 వేల మంది తరలివచ్చారు. భక్తులు పెద్ద సంఖ్యలో ఈ ఆలయానికి తరలిరావడానికి ఎన్నో ప్రత్యేక కారణాలు ఉన్నాయి. పండా నిస్వార్థ భక్తితో నిర్మితమైన ఈ ఆలయంలో శ్రీదేవి, భూదేవీ సమేత శ్రీనివాసుడితో పాటు శివడు, దశావతారాలు, గరుత్మంతుడు, ఆంజనేయ విగ్రహాలు ప్రతిష్ఠించారు. ఆలయం గోడలపై అద్భుతమైన శిల్పాలను తీర్చిదిద్దారు. అచ్చు తిరుమల శ్రీవారి ఆలయం నమూనాలో నిర్మించిన కాశీబుగ్గ ఆలయ ప్రాంగణాన్ని మినీ తిరుపతిగా తీర్చిదిద్దాలని పండా భావించారని చెబుతున్నారు.

తిరుమలలో స్వామి వారిని సరిగా దర్శించుకోలేని వారు.. ఇక్కడ నచ్చినంత సేపు స్వామివారిని సేవించేలా ఉండాలని ఆకాంక్షించారు. ఇందుకు తగ్గట్లు నిర్మాణాలు చేయడంతో తక్కువ సమయంలోనే ఎక్కువ ప్రచారమై భక్తుల ఆదరణ పొందింది. ఇక కాశీబుగ్గ ఆలయంలో మూలవిరాట్ తిరుమల విగ్రహాన్ని పోలి ఉంటుంది. తిరుపతి నుంచే 9 అడుగుల 9 అంగుళాల దేవుడి విగ్రహం తెచ్చారు. శ్రీదేవి, భూదేవి విగ్రహాలను తిరుపతిలోనే చేయించారు. మిగిలిన విగ్రహాల కోసం రాజస్థాన్ నుంచి అనేక ఏకశిల విగ్రహాలను తీసుకువచ్చారు. రామాయణ, భాగవత, మహాభారతాలను ఆలయ గోడలపై విగ్రహాల రూపంలో పెట్టించారు. భక్తుల కోసం వసతి గృహాలు, కల్యాణ మండపాలు కూడా నిర్మించారు. గుడి "అందరూ చూడాలి, ఆనందించాలి, పూజించాలని కట్టాం" అని గతంలో ఒకసారి పండా చెప్పారు. ఇక పండా కుమారుడు ఢిల్లీలో మెడిసిన్ చదువుతున్నారు. తమ కుటుంబం శ్రీనివాసుడికి రాసిచ్చిన భూమిని భవిష్యత్తులో ఎవరూ అనుభవించడానికి వీలు లేదని కూడా పండా చెబుతున్నారు. దేవ దేవుడిపై భక్తితో 95 ఏళ్ల వయసులో మహా సంకల్పంతో నిర్మించిన ఆలయం భక్తుల అత్యుత్సాహం వల్ల తీవ్ర విషాదానికి వేదికగా మారిపోవడం పట్ల సర్వాత్రా విచారం వ్యక్తమవుతోంది.

ఆ నలుగురిలో మిగిలిన వారి పరిస్థితి ఏంటో..

# ఆపరేషన్ కృష్ణా వైసీపీ!



మాజీ మంత్రి జోగి రమేష్ అరెస్టుతో 'ఆపరేషన్ కృష్ణా వైసీపీ'లో ప్రభుత్వం మరో అడుగు ముందుకేసినట్లు కనిపిస్తోందన్న వ్యాఖ్యలు వినిపిస్తున్నాయి. గత ప్రభుత్వంలో దూకుడుగా వ్యవహరించిన నేతల్లో ఒకరైన మాజీ మంత్రి జోగిని కల్తీ మద్యం స్కాంలో తాజాగా అరెస్టు చేశారు. నిజానికి కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నుంచి జోగి అరెస్టుపై అనేక ఊహాగానాలు వినిపించాయి. అయితే తగిన సమయం కోసం ఎదురుచూసిన ప్రభుత్వం కల్తీ మద్యం తయారీలో ఆయన పాత్రపై ఆధారాలు లభించడంతో అరెస్టు చేయించింది. ఇక జోగి అరెస్టు తర్వాత నెక్ట్స్ ఎవరన్న చర్చ మొదలవగా, ఆపరేషన్ కృష్ణా వైసీపీలో ఇంకా మిగిలిన ఇద్దరి భవిష్యత్తుపై చర్చ జరుగుతోంది. కూటమి ప్రభుత్వ అధికారంలోకి వచ్చిన తర్వాత వివిధ కేసులను తెరపైకి తీసుకువచ్చి, ఆయా కేసుల్లో నిందితులైన వైసీపీ నేతల అరెస్టు దిశగా వేగంగా చర్యలు తీసుకుంది. ప్రధానంగా గత ప్రభుత్వంలో దూకుడుగా వ్యవహరించి, అప్పటి ప్రతిపక్ష నేత ప్రస్తుత ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, మంత్రి లోకేశ్ ను వ్యక్తిగతంగా దూషించడంతోపాటు వారి కుటుంబ సభ్యులను కించపరిచిన నేతల లిస్టును తయారు చేసిన ప్రభుత్వం.. ఒక్కొక్కరిని అరెస్టు చేయించిందని అంటున్నారు. ఈ లిస్టులో వైసీపీకి చెందిన మాజీ మంత్రులు, మాజీ ఎమ్మెల్యేలు, నామినేటెడ్ పదవులు అనుభవించిన వారితోపాటు సోషల్ మీడియా కార్యకర్తలు ఉన్నారు. వీరిలో చాలామంది ఇప్పటికే అరెస్టు అయ్యారు. తాజాగా జోగి అరెస్టు కూడా ఇందులో భాగంగానే చెబుతున్నారు. ఉమ్మడి కృష్ణా జిల్లాకు చెందిన నేతల్లో జోగి రమేష్, కొడాలి నాని, పేర్ని నాని, వల్లభనేని వంశీ గత ప్రభుత్వంలో దూకుడుగా వ్యవహరించారు. నోటికి అడ్డూ అదుపు లేకుండా మాట్లాడారని విమర్శలు ఎదుర్కొన్నారు. వీరు వాడిన భాష అభ్యంతరకంగా ఉండటం వల్ల వైసీపీ గత ఎన్నికల్లో తగిన మూల్యం చెల్లించుకుందనే వ్యాఖ్యలు, విమర్శలు ఉన్నాయి. మరోవైపు ఈ నేతల మాటలతో టీడీపీ నేతలు, కార్యకర్తలు ఇప్పటికీ ఆగ్రహంగానే ఉన్నారని అంటున్నారు. అందుకే ఈ నలుగురి అరెస్టుకు ప్రభుత్వంపై ఒత్తిడి చేస్తున్నారని ప్రచారం జరుగుతోంది. టీడీపీ కేడర్ ఒత్తిడితో మాజీ ఎమ్మెల్యే వల్లభనేని, మాజీ మంత్రి జోగి అరెస్టు అయ్యారు. ఈ పరిణామంతో టీడీపీ వర్గాలు కొంత శాంతించినట్లే కనిపిస్తున్నా, మిగిలిన వారిపై ప్రశ్నలు సంధిస్తున్నారు. అయితే ప్రభుత్వం టార్గెట్ చేసిన నేతల్లో మాజీ మంత్రి పేర్ని నాని న్యాయపరమైన రక్షణతో ప్రస్తుతం సేఫ్ గానే ఉన్నారని చెబుతున్నారు. ఇదే సమయంలో సీనియర్ నేత కొడాలి నాని విషయంలోనే ప్రభుత్వం ఏం చేస్తుందనే ఉత్కంఠ నెలకొంది. గత ప్రభుత్వంలో కొడాలి నాని ఏది మాట్లాడినా ఒక సంచలనమే అయ్యేది. ఆయన ఏం మాట్లాడేవారో? ఎందుకు అలా మాట్లాడేవారో కానీ, ఇప్పుడు ఆ మాటలతో తీవ్ర చిక్కులు ఎదుర్కొంటున్నారు. ఈ కారణంగా ఏడాదిన్నరగా ప్రత్యక్ష రాజకీయాలకు దూరంగా ఉండాల్సిన పరిస్థితి తెచ్చుకున్నారు. అప్పుడప్పుడు నియోజకవర్గంలో కనిపిస్తున్నా, ఇంతకుముందులా యాక్టివుగా ఉండటం లేదు. దీనికి కారణం ప్రభుత్వాన్ని రెచ్చగొట్టడం ఎందుకన్న ఆలోచనే అంటున్నారు. అయితే కొడాలి అరెస్టు విషయంలో ప్రభుత్వం సీరియస్గా ఉన్నప్పటికీ, ఆయన అనారోగ్యం కారణంగా కాస్త వెనక్కి తగ్గుతున్నట్లు చెబుతున్నారు. ఇప్పుడు జోగి అరెస్టు తర్వాత మాజీ మంత్రులు పేర్ని, కొడాలిపై చర్చ మళ్లింది. ఈ ఇద్దరిపై ఇప్పటివరకు నమోదైన కేసుల్లో కోర్టు బెయిలు మంజూరు చేసింది. కానీ, ప్రభుత్వం మాత్రం సరైన కేసు కోసం ఇంకా ఎదురుచూస్తోందనే అంటున్నారు.

స్నేహితుడిని తలచుకుని

# జగన్ భావోద్వేగం



వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ భావోద్వేగానికి లోను అయ్యారు. ఎక్స్ ఖాతా ద్వారా తన మనసులోని భావాలకు ఆయన అక్షర రూపం ఇచ్చారు. ఒక నా ప్రియ స్నేహితుడా నిన్ను ఎంతో మిస్ అవుతున్నాను అని గాఢంగా తలచుకున్నారు. ఇంతకీ ఆ డియరెస్ట్ ఫ్రెండ్ ఎవరు అంటే మేకపాటి గౌతం రెడ్డి. ఆయన 2022 మార్చి నెలలో హఠాన్మరణం చెందారు. ఎంతో ఆరోగ్యంగా ఉండే ఆయన చిన్న వయసులోనే మృత్యువు ఒడిని చేరారు. గుండె పోటుతో ఆయన మరణించిన సంగతి తెలిసిందే. జగన్ ప్రభుత్వంలో ఆయన ఎంతో కీలకమైన ఐటీ భారీ పరిశ్రమలు వంటి శాఖలను నిర్వహించారు నెల్లూరు జిల్లా రాజకీయాల్లో మంచి పట్టుని సాధించారు. ఆయన మరణంతోనే జిల్లా కూడా వైసీపీకి రాజకీయంగా దూరం అయింది అని విశ్లేషణలు ఉన్నాయి.

పుట్టిన రోజున వేళ : ఇక చూస్తే గౌతం రెడ్డి పుట్టిన రోజు నవంబర్ 2. ఆయన 1971లో నెల్లూరు జిల్లా మర్రిపాడు మండలం బ్రాహ్మణపల్లి గ్రామంలో జన్మించారు. ఆయన తండ్రి మేకపాటి రాజమోహన్ రెడ్డి గురించి అందరికీ తెలిసిందే. ఆయన నెల్లూరు జిల్లా రాజకీయాల్లో దిగ్గజ నేతగా ఉన్నారు. జగన్ కాంగ్రెస్ ని వీడడంతోనే ఆయన వెంట నడచి కాంగ్రెస్ కి ఎంపీ పదవికి రాజీనామా చేసిన రెండవ నేతగా ఉన్నారు. ఉప ఎన్నికలో మళ్ళీ గెలిచి జిల్లాలో వైసీపీ సత్తా చాటిన వారుగా ఉన్నారు. రాజమోహన్ రెడ్డి వారసునిగా 2 014లోనే పొలిటికల్ ఎంట్రీ ఇచ్చి జగన్ కేబినెట్ లో అతి ముఖ్యుడిగా ఉన్న గౌతం రెడ్డి మరణం జగన్ కి వ్యక్తిగతంగా తీరని లోటు అని అప్పట్లోనే చెప్పుకున్నారు.

జగన్ కి దోస్తుగా : గౌతం రెడ్డి ఉన్నత విద్యా వంతుడు. మాంచెస్టర్ యూనివర్సిటీలో ఎమ్మెస్సీ టెక్స్టైల్స్ పూర్తి చేసిన తరువాత కేఎంసీ సంస్థకు ఎండీగా పనిచేశారు. ఇక ఆయన రాజకీయాల్లోకి వచ్చింది వైసీపీ నుంచే ఆయన తన రాజకీయ అడుగులు వేశారు. జగన్ కి ఆయన స్నేహితుడు కూడా. రాజకీయాల్లోకి రాక ముందే ఈ ఇద్దరూ మంచి మిత్రులు. నిజానికి రాజమోహన్ రెడ్డి కాంగ్రెస్ ని వీడి వైసీపీ బాట పట్టడానికి గౌతం రెడ్డి ఒత్తిడి ప్రధాన కారణం అంటారు. ఆనాడు రాజమోహన్ రెడ్డి వైసీపీలోకి వచ్చారు కాబట్టే నెల్లూరు జిల్లా ఆ పార్టీకి 2014లో కానీ అంతకు ముందు ఉప ఎన్నికల్లో కానీ తిరుగులేని రాజకీయ ఆధిపత్యాన్ని అందించింది.

మొత్తం మీద చూస్తే జగన్ ఈ విధంగా ఎమోషన్ అవుతూ తన స్నేహితుడి గురించి చేసిన పోస్టు ఇపుడు రాజకీయంగా చర్చగా ఉంది. జగన్ తన మనోభావాలను పెద్దగా బయట పెట్టరు అని అంటారు. ఆయన మదిలోనే అన్నీ దాచుకుంటారు. కానీ ఎందుకో ఆయన తన డియరెస్ట్ ఫ్రెండ్ గురించి పుట్టిన రోజున గట్టిగా తలచుకోవాలనిపించింది. అందుకే సోషల్ మీడియాలో పోస్టు చేసారు. ఇపుడు అది వైరల్ అయింది. వైసీపీ అభిమానులతో పాటు గౌతం రెడ్డి అభిమానులు కూడా దానిని చూసి నిజమే మిస్ అయ్యాం మంచి యువ నేతను అని అనుకుంటున్నారు.

ప్రైవేట్ ఆలయాల మీద

# కూటమి సర్కార్ సంచలన నిర్ణయం

శ్రీకాకుళం జిల్లా పలాస అసెంబ్లీ నియోజకవర్గం కాశీబుగ్గలో ప్రైవేట్ వ్యక్తులు నిర్మించిన ఒక దేవాలయంలో కార్తీక ఏకాదశి వేళ జరిగిన దుర్ఘటనలో ఏకంగా తొమ్మిది మంది అమాయక భక్తులు మరణించారు. ఒక పెద్ద విషాదం జరిగింది. దానిని పరిగణనలోకి తీసుకుని ఏపీలో కూటమి ప్రభుత్వం కీలక నిర్ణయాల దిశగా అడుగులు వేస్తోంది. ఏపీలో వేల సంఖ్యలో ప్రైవేట్ ఆలయాలు ఉన్నాయి. వీటి అదుపూ అజమాయిషీ విషయంలో ఇప్పటిదాకా దేవాదాయ ధర్మాదాయ శాఖ అయితే పెద్దగా దృష్టి పెట్టింది లేదు. ఎందుకంటే అవి ఒక ప్రైవేట్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నడుస్తూ పోతున్నాయి. దాంతో పాటు ప్రైవేట్ ఆలయాల నిర్వహణ వాటి భారాలు అన్నీ ఆయా నిర్వాహకులే చూసుకుంటూ వస్తున్నారు. కానీ ఒక ఘోర కలి ఈ మొత్తం వ్యవహారంలో ప్రభుత్వం ఆలోచనలను మార్చేలా చేసింది.

**కాశీబుగ్గ దుర్ఘటన :** శ్రీకాకుళం జిల్లా పలాస అసెంబ్లీ నియోజకవర్గం కాశీబుగ్గలో ప్రైవేట్ వ్యక్తులు నిర్మించిన ఒక దేవాలయంలో కార్తీక ఏకాదశి వేళ జరిగిన దుర్ఘటనలో ఏకంగా తొమ్మిది మంది అమాయక భక్తులు మరణించారు. మహిళలు చిన్న పిల్లలు ఇందులో ఉండడంతో యావత్తు దేశం దృష్టినే ఈ దుర్ఘటన ఆకర్షించింది. అంతా ఈ ఘటన పట్ల దిగ్భ్రాంతి తో పాటు తీవ్రమైన సంతాపం కూడా ప్రకటించారు. ఇక రాష్ట్ర ప్రభుత్వం కూడా వేగంగానే కదిలింది. ముఖ్యమంత్రి



చంద్రబాబు ఆదేశాలతో మంత్రులు అంతా హుటాహుటిన ఘటనా స్థలిని చేరుకున్నారు. బాధితులను పరామర్శించారు.

**ఇరవై నాలుగు గంటలలోనే :** ఇక మంత్రి నారా లోకేష్ పలాస ఆసుపత్రికి చేరుకుని బాధితులను పరామర్శించడమే కాకుండా మృతుల కుటుంబాలకు ఒక్కొక్కరికి పదిహేను లక్షల రూపాయల నష్టపరిహారం ప్రకటించారు. ఈ సాయానికి సంబంధించిన చెక్కులను కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు, రాష్ట్ర మంత్రి అచ్చెన్నాయుడు స్వయంగా మృతుల కుటుంబాల ఇళ్ళకు వెళ్ళి మరీ వారికి అందచేశారు తొందరలోనే కేంద్రం ప్రకటించిన రెండు లక్షల సహాయం కూడా అందిస్తామని కేంద్ర మంత్రి ఈ సందర్భంగా చెప్పడం విశేషం. బాధితులకు అన్నివిధాలుగా అండగా ఉంటామని హామీ ఇచ్చారు.

**ఆనం కీలక ప్రకటన :** ఇక దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి ఆదివారం ఘటనా స్థలాన్ని పరిశీలించారు. అలాగే ఆసుపత్రికి వెళ్ళి బాధితులను కూడా పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రైవేట్ వ్యక్తుల ఆధ్వర్యంలో నడుస్తున్న ఆలయాల మీద ప్రత్యేక దృష్టిని ప్రభుత్వం ఇక మీదట పెడుతుందని అన్నారు. దీనికి సంబంధించిన విధి విధానాలను కూడా చూస్తామని అన్నారు. భవిష్యత్తులో ఏ రకమైన దుర్ఘటనలు జరగకుండా ప్రభుత్వం తగిన చర్యలు తీసుకుంటుందని కూడా ఆయన స్పష్టంగా చెప్పారు.

**స్వాగతిస్తున్న ఆస్తిక జనం :** కూటమి ప్రభుత్వం ప్రైవేట్ ఆలయాల విషయంలో ప్రత్యేక దృష్టి పెడతామని కీలక నిర్ణయం తీసుకోవడం పట్ల ఆస్తిక జనులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. భక్తితో వెళ్లే వారికి ఆయా ఆలయాలలో ఉండే పరిస్థితులు వాతావరణం అన్నీ కూడా ఆమోదయోగ్యంగా ఉండాలీ అంటే తప్పనిసరిగా ప్రభుత్వ పర్యవేక్షణ అవసరమని అంటున్నారు. దీని మీదనే పరిశీలించి తగు నిర్ణయాలు తీసుకుంటామని మంత్రి ఆనం చెప్పడం పట్ల కూడా అంతా స్వాగతిస్తున్నారు. అమాయక భక్తులకు భద్రతతో పాటు అన్ని విధాలుగా మేలు జరుగుతుందని అంతా అంటున్నారు. ఏది ఏమైనా కాశీబుగ్గ ఘటన అన్నది ఆలయాల్లో తొక్కిసలాటలకు చిట్ట చివరిది కావాలనే ఆస్తిక జనులు అంతా కోరుకుంటున్నారు.

# విడుదల రజినీ మళ్లీ కెమెరా యాక్షన్ మొదలుపెట్టింది!

వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ (వైసీపీ) మాజీ మంత్రి విడుదల రజినీ మరోసారి సోషల్ మీడియా వేదికగా యాక్టివ్ అయ్యారు. 2024 ఎన్నికల్లో ఓటమి పాలైనప్పటికీ, ప్రతిపక్షంలో ఉన్న సమయంలో చాలా మంది వైసీపీ నాయకులు సైలెంట్గా ఉండగా, రజినీ మాత్రం తిరిగి కెమెరా యాక్షన్ మొదలుపెట్టారు. సోషల్ మీడియాపై రజినీ నమ్మకం వైసీపీ ప్రభుత్వంలో విడుదల రజినీకి మంత్రి పదవి దక్కించుకోవడానికి సోషల్ మీడియా రీల్స్, వినూత్న హైటెక్ ప్రచారం బాగా ఉపయోగపడ్డాయని నియోజకవర్గంలో చర్చ ఉంది. యువ డైనమిక్ నేతగా ఫోకస్ కావడంలో ఈ ప్రచారం ఆమెకు సాయపడింది. ప్రజల్లో సేవ చేస్తున్నట్టుగా ఫేమస్ అవ్వడంలో ఈ ప్రచారం కీలకపాత్ర పోషించిందని అంటారు. తాజాగా, టీడీపీ ఊపులో ఓటమి తర్వాత, విడుదల రజినీ మళ్లీ పాత వ్యూహాన్నే అనుసరిస్తున్నట్టు కనిపిస్తోందని నియోజకవర్గంలో చర్చించుకుంటున్నారు. తుఫాను బాధిత రైతుల పరామర్శ తాజాగా విడుదల రజినీ సోషల్ మీడియా టీం మరియు అభిమానులు ఆమె చేసిన సేవా కార్యక్రమాలను వైరల్ చేసే పనిలో పడ్డారు. దీనిలో భాగంగా నాదెండ్ల మండలం తూబాడు గ్రామంలో తుఫాను కారణంగా నష్టపోయిన రైతుల పంట పొలాలను ఆమె సందర్శించారు. రైతులకు అండగా ఉంటామని, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ వారి పక్షాన పోరాడుతుందని భరోసా ఇచ్చారు. ఈ పరామర్శకు సంబంధించిన వీడియోలకు ఆమె టీం మంచి సినిమాటిక్ పాటలను జోడించి సోషల్ మీడియాలో విడుదల చేసింది. ఈ వీడియోలు ప్రస్తుతం వైరల్ అవుతూ, రజినీకి కావాల్సినంత ప్రచారం కల్పిస్తున్నాయి. ప్రత్యర్థుల నుంచి ట్రోల్స్ అయితే, రజినీ తిరిగి రీల్స్, వీడియో కంటెంట్తో జనాల్లోకి వెళ్లడంపై



ఆమె వ్యతిరేక వర్గం ట్రోల్స్ మొదలుపెట్టింది. రజినీ రాజకీయ సేవ కంటే కూడా ప్రచారానికే ఎక్కువ ప్రాధాన్యతనిస్తోందని, ప్రజలకు సేవ చేసేది తక్కువ, ప్రచారం చేసుకునేది ఎక్కువ అంటూ ఆమె ప్రత్యర్థులు ఈ వీడియోలను ఎద్దేవా చేస్తున్నారు. లి నియోజకవర్గంలో రంజుగా ఫైట్ ఒకవైపు ట్రెండింగ్ రీల్స్తో రజినీ ప్రజల్లోకి వెళ్తుండగా, అంతే స్థాయిలో ఆమె ప్రత్యర్థులు ఈ ప్రచార పర్వాన్ని ట్రోల్స్ చేస్తున్నారు. మొత్తానికి, నియోజకవర్గంలో సోషల్ మీడియా కేంద్రంగా సాగుతున్న ఈ రాజకీయ పోరాటం యమ రంజుగా మారినట్టు తెలుస్తోంది. ప్రజా సేవతో పాటు ప్రచారం కూడా రజినీకి ఎంతవరకు ఉపయోగపడుతుందో చూడాలి.

# ఆపరేషన్ సిందూర్ నుంచి వారింకా తేరుకోలేదు



అర్రా/పట్నా

పాకిస్థాన్‌లో పేలుళ్లు సంభవిస్తే కాంగ్రెస్ 'రాచకుటుంబా'నికి నిద్ర దూరమైందని ప్రధాని మోదీ ధ్వజమెత్తారు. 'ఆపరేషన్ సిందూర్' నుంచి పాక్‌తోపాటు కాంగ్రెసలోని పేరుగొప్ప నాయకులు ఇంకా తేరుకోలేదని ఎద్దేవా చేశారు. బిహార్లో ఇండీ కూటమి పార్టీలతో కూడిన మహాగఠ్‌బంధన్‌లో తీవ్ర విభేదాలు ఉన్నాయన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం ఆయన అర్రాలో జరిగిన సభలో మాట్లాడారు. పట్నాలో భారీ రోడ్‌షో నిర్వహించారు. ఆయా సందర్భాల్లో మాట్లాడుతూ.. వికసిత్ భారత్ కోసం ఎన్‌డీఏ పార్టీలన్నీ కలిసికట్టుగా పనిచేస్తుంటే.. కాంగ్రెస్, ఆర్‌జేడీ మాత్రం పరస్పరం కొట్లాడుకుంటున్నాయని అన్నారు. 'ఓ అంతర్గత సమాచారం చెబుతున్నాను. నామినేషన్ల దాఖలుకు ముందు రోజు ఈ పార్టీలు నాలుగ్గోడల మధ్య సమావేశమయ్యాయి. ఆర్‌జేడీ నుంచి సీఎం అభ్యర్థి ఉండడం కాంగ్రెసకు ఇష్టం లేదు. దీంతో ఆ పార్టీ కాంగ్రెస్ తలపై తుపాకీ పెట్టి.. తేజస్వి యాదవే సీఎం అభ్యర్థి అని బలవంతంగా ప్రకటించేలా చేసింది. ఎన్నికల ముందే తీవ్ర విభేదాలు తలెత్తాయంటే.. ఎన్నికల తర్వాత తలలు పగలగొట్టుకుంటారు' అని విరుచుకుపడ్డారు. ఆర్‌జేడీ హయాంలో బీజేపీలో 'కట్టా (తుపాకీ), క్రూరత, కటుతా (కాఠిన్యం), కుశాసన్ (దుష్పరిపాలన), కరప్షన్ (అవినీతి)'తో కూడిన ఆటవిక రాజ్యం నడిచేదన్నారు. ఇప్పుడు చొరబాటుదార్లకు మద్దతివ్వడం ద్వారా, వారి కోసం యాత్రలు చేయడం ద్వారా బిహార్ గుర్తింపును మటుమాయం చేయాలని, చొరబాటుదార్లను ఎలాగైనా కాపాడుకోవాలని కాంగ్రెస్ కూటమి చూస్తోందని ధ్వజమెత్తారు. రాష్ట్రంలో పీఎం కిసాన్ సమ్మాన్ నిధిని ఇప్పుడున్న రూ.6 వేల నుంచి రూ.9 వేలకు పెంచుతున్నట్లు ప్రధాని ప్రకటించారు. మహాగఠ్‌బంధన్ మేనిఫెస్టోను అబద్ధాలపుట్టగా అభివర్ణించారు.

**బిహార్‌లో హింసను సహించం: సీఈసీ**

బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో ఎలాంటి హింసాత్మక సంఘటనలనూ సహించబోమని సీఈసీ జ్ఞానేశ్‌కుమార్ అన్నారు. శాంతియుత వాతావరణంలో పారదర్శకంగా ఎన్నికలు నిర్వహిస్తామని చెప్పారు. ఓటర్లందరూ స్వేచ్ఛగా తమ ఓటు హక్కు వినియోగించుకునేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఆదివారం ఉత్తరప్రదేశ్‌లోని కాన్పూర్‌లో మీడియాతో ఆయన మాట్లాడారు. బిహార్‌లో 243 మంది ఎన్నికల రిటర్నింగ్ అధికారులు, అదే సంఖ్యలో పరిశీలకులు, జిల్లా కలెక్టర్లు, ఎస్పీలు, పోలీసు పరిశీలకులు, ఎన్నికల ఖర్చు పరిశీలకులు అందరూ సిద్ధంగా ఉన్నారని తెలిపారు. బిహార్ ఎన్నికలు పారదర్శకత, సామర్థ్యం, ప్రజాస్వామ్య స్ఫూర్తికి ఉదాహరణగానే గాక మొత్తం ప్రపంచానికి ఒక నమూనాగా నిలుస్తాయని ధీమా వ్యక్తం చేశారు.

**18న సీఎంగా ప్రమాణం చేస్తున్నా**
**బిహార్‌లో గెలుపుపై తేజస్వి ధీమా**
**నేరస్థులంతా జైల్లో ఉంటారని ప్రకటన**

బిహార్ ఎన్నికల్లో ప్రతిపక్ష ఇండియా కూటమి గెలుపు ఖాయమని ఆ కూటమి సీఎం అభ్యర్థి తేజస్వి యాదవ్ ధీమా వ్యక్తం చేశారు. ఎన్నికల ఫలితాలు వెలుడిన నాలుగు రోజులకే ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేయనున్నానని చెప్పారు. మొకమా నియోజకవర్గంలో ముఖ్యమంత్రి నితీశ్ కుమార్‌పై ఆర్జేడీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న మాజీ ఎమ్మెల్యే అనంత్ సింగ్ అరెస్టు నేపథ్యంలో తేజస్వి ఆదివారం పట్నాలో విలేకరులతో మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. 'ఈనెల 14న ఎన్నికల ఫలితాలు ప్రకటిస్తారు. 18న ప్రమాణ స్వీకారం ఉంటుంది. ఇది జరిగి తీరుతుంది. ఎందుకంటే అంత తీవ్రమైన ఘటన జరిగింది' అన్నారు. ప్రశాంత్ కిశోర్ నేతృత్వంలోని జన్‌సురాజ్ పార్టీ మద్దతుదారుడైన దులార్ చంద్ యాదవ్ హత్యకు గురైన నేపథ్యంలో అనంత్ సింగ్‌ను అరెస్టు చేశారు. 'బిహార్‌లో ప్రతి రోజూ తీవ్రమైన నేరాలు జరుగుతున్నాయి. మహాగఠ్‌బంధన్ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయగానే పరిస్థితి మారుతుంది' అన్నారు. కుల, మతాలకు అతీతంగా నేరస్థులందరూ జైళ్లలో ఉంటారని, వారందరిపై కఠిన చర్యలు తీసుకుంటామని చెప్పారు.

# సీఎంఎస్-03 సక్సెస్

సూళ్లూరుపేట

భారత అంతరిక్ష పరిశోధన సంస్థ(ఇస్రో) మరో అరుదైన ఘనత సాధించింది. 4,410 కిలోల బరువైన సమాచార శాటిలైట్ సీఎంఎస్%-%03ని నిర్దేశిత కక్ష్యలోకి విజయవంతంగా ప్రవేశపెట్టింది. తిరుపతి జిల్లా శ్రీహరికోటలోని సతీష్ ధావన్ స్పేస్ సెంటర్-షార్‌లో రెండో ప్రయోగ వేదిక నుంచి లాంచ్ వెహికల్ మార్క్3(ఎల్‌వీఎం3-ఎం5) బాహుబలి రాకెట్ ద్వారా ఈ ఉపగ్రహాన్ని నింగిలోకి పంపించారు. శనివారం సాయంత్రం 5.26 గంటలకు కౌంట్‌డౌన్ ప్రారంభం కాగా, సరిగ్గా 24 గంటల తర్వాత ఆదివారం సాయంత్రం 5.26 గంటలకు రాకెట్ నిప్పులు చిమ్ముకుంటూ నింగిలోకి దూసుకెళ్లింది. ఇస్రో ఇప్పటిదాకా ప్రయోగించిన సమాచార ఉపగ్రహాల్లో అత్యంత బరువైన ఉపగ్రహంగా సీఎంఎస్%-%03 రికార్డుకెక్కింది. భూమికి దూరంగా(అపోజీ) 29,970 కిలోమీటర్లు, భూమికి దగ్గరగా(పెరిజీ) 170 కిలోమీటర్ల ఎత్తులోని దీర్ఘ వృత్తాకార జియో సింక్రనస్ ట్రాన్స్‌ఫర్ ఆర్బిట్(భూ బదిలీ కక్ష్య)లోకి శాటిలైట్‌ను విజయవంతంగా ప్రవేశపెట్టారు.

సీఎంఎస్%-%03 ఉపగ్రహం కక్ష్యలోకి చేరుకుందని, సోలార్ ప్యానెల్స్ విచ్చుకున్నట్లు బెంగళూరు సమీపంలోని హసన్‌లో ఉన్న ఉపగ్రహాల నియంత్రణా కేంద్రానికి సంకేతాలు అందినట్లు ఇస్రో ప్రకటించింది. ఉపగ్రహాల నియంత్రణా కేంద్రం శాస్త్రవేత్తలు సీఎంఎస్%-%03 శాటిలైట్‌లోని ఇంధనాన్ని నాలుగైదు దశల్లో మండించి జియో ట్రాన్స్‌ఫర్ ఆర్బిట్ నుంచి భూమికి 36 వేల కిలోమీటర్లు ఎత్తులోని జియో ఆర్బిట్(భూస్థిర కక్ష్య)లోకి ప్రవేశపెడతారు. అక్కడి నుంచి ఉపగ్రహం సేవలు అందుబాటులోకి వస్తాయి. బాహుబలి రాకెట్‌గా పేరుగాంచిన ఎల్‌వీఎం3 వరుసగా ఎనిమిదోసారి కూడా విజయవంతం కావడం పట్ల ఇస్రో సైంటిస్టులు హర్షం వ్యక్తంచేశారు. ఎల్‌వీఎం3 రాకెట్ ఇస్రో ఖ్యాతిని ప్రపంచవ్యాప్తంగా ఇనుమడింపజేసింది. ఎల్‌వీఎం3%-%ఎం5 రాకెట్ మూడు దశల లాంచ్ వెహికల్. ఇందులో రెండు సాలిడ్ మోటార్ స్ట్రాపాన్లు(ఎస్200), లిక్విడ్ ప్రొపలెంట్ కోర్ స్టేజ్(ఎల్110), క్రయోజెనిక్ స్టేజ్(సీ25) ఉన్నాయి. ఇది స్వదేశీ పరిజ్ఞానంతో అభివృద్ధి చేసిన రాకెట్ కావడం విశేషం.

**బహుళ బ్యాండ్ కమ్యూనికేషన్ ఉపగ్రహం**

ఇస్రో ప్రయోగించిన కమ్యూనికేషన్ ఉపగ్రహాల్లో సీఎంఎస్%-%03 విశిష్టమైనది. ఇది జీశాట్ సిరీస్‌లో భాగమే కావడం విశేషం. 2013లో ప్రయోగించిన జీశాట్%-%7 ఉపగ్రహం కాలపరిమితి పూర్తి కావడంతో దానిస్థానంలో ప్రవేశపెట్టబోతున్న జీశాట్%-%7ఆర్ ఉపగ్రహమే సీఎంఎస్%-%03. కమ్యూనికేషన్ ఉపగ్రహాల్లోనే ఇది అత్యంత బరువైనది. 4,410 కిలోల బరువు కలిగిన సమాచార ఉపగ్రహాన్ని ప్రయోగించడం ఇస్రో చరిత్రలో ఇదే మొదటిసారి కావడం గమనార్హం. సాధారణంగా కమ్యూనికేషన్ ఉపగ్రహాలు 2,000 కిలోల నుంచి 3,500 కిలోలలోపే ఉంటాయి. సీఎంఎస్%-%03లో బహుళ%-%బ్యాండ్ ట్రాన్స్‌పాండర్లను పేలోడ్స్‌గా అమర్చి పంపించారు. ఇది భారత భూభాగంతో సహా విస్తృత సముద్ర ప్రాంతంలో అన్ని వేళల్లో సేవలందిస్తుంది. ఇది పౌర వ్యూహాత్మక, సముద్ర వినియోగదారులకు పదునైన కనెక్టివిటీని అందిస్తుంది. ప్రస్తుతం మారిన సాంకేతిక పరిజ్ఞానానికి అనుగుణంగా సీఎంఎస్%-%03ని రూపొందించారు. ముఖ్యంగా ఇంటర్నెట్ కనెక్టివిటీ, డీటీహెచ్ ప్రసారాల్లో మెరుగైన సేవలను ఈ ఉపగ్రహం అందిస్తుంది. సముద్ర వాతావరణ పరిస్థితులను ఎప్పటికప్పుడు తెలుసుకోవడానికి వీలవుతుంది. భారత నౌకాదళం కోసం సీఎంఎస్%-%03ని రూపొందించారు. కనీసం 15 ఏళ్లపాటు పనిచేస్తుందని శాస్త్రవేత్తలు చెప్పారు.

**ప్రపంచంలో ఇస్రో స్థాయి పెరిగింది: కె.నారాయణన్**

ఎల్‌వీఎం3%-%ఎం5 ప్రయోగం విజయం సాధించిన అనంతరం మిషన్ కంట్రోల్ సెంటర్‌లో ఇస్రో శాస్త్రవేత్తలు పరస్పరం అభినందనలు తెలియజేసుకున్నారు. ఈ సందర్భంగా ఇస్రో చైర్మన్ కె.నారాయణన్ మాట్లాడారు. రాకెట్‌లోని అన్ని దశలూ అద్భుతంగా పనిచేశాయని చెప్పారు. ఈ విజయంతో ప్రపంచంలో ఇస్రో కీర్తి ప్రతిష్టలు మరింత పెరిగాయని అన్నారు. ఎల్‌వీఎం3%-%ఎం5 విజయం చరిత్రాత్మకమని, ఇస్రోకు గర్వకారణమని వ్యాఖ్యానించారు. ఆత్మనిర్భర్ భారత్‌కు ఇదొక ప్రతీక అని ఉద్ఘాటించారు. ఈ ఏడాది రెండు పీఎస్‌ఎల్‌వీ రాకెట్ల ప్రయోగంతోపాటు ఎల్‌వీఎం3%-%ఎం6 రాకెట్ ద్వారా అమెరికాకు చెందిన బ్లూబర్డ్ ఉపగ్రహాన్ని ప్రయోగించబోతున్నామని తెలిపారు.

# సేవా రంగంలో... 19 కోట్ల మంది!

దేశంలోని మొత్తం ఉద్యోగుల్లో 30 శాతం సేవా రంగంలో పనిచేస్తున్నారు. ముఖ్యంగా పట్టణ ప్రాంతాల్లో.. నిర్మాణ, తయారీ వంటి రంగాలతో పోలిస్తే సేవా రంగంలోనే అత్యధిక ఉద్యోగులు ఉన్నారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో.. సేవా రంగంలో ఉన్న మహిళల శాతం కేవలం 10.5 శాతం కాగా.. పట్టణాల్లో ఏకంగా 60 శాతం కావడం విశేషం. నీతి ఆయోగ్ విడుదల చేసిన తాజా నివేదికల ప్రకారం గత ఆరేళ్ల కాలంలోనే ఈ రంగంలో 40 లక్షల కొత్త ఉద్యోగాలు వచ్చాయి.

**ఆ రంగాల్లో స్త్రీలు అధికం**

మొత్తం ఉద్యోగుల్లో.. పట్టణాల్లో ఉన్నవారిలో 60.8 శాతం సేవా రంగంలో ఉంటే, గ్రామాల్లో ఇది కేవలం 18.9 శాతం. మొత్తం సేవా రంగంలోని ఉద్యోగుల్లో పురుషులు 34.9 శాతం కాగా, స్త్రీలు 20.1 శాతం.

' విద్య, ఆరోగ్యం, రిటైల్ రంగాల్లో మహిళల వాటా ఎక్కువగా ఉంది.

' మొత్తం ఉద్యోగుల్లో దాదాపు 74 శాతం.. 30%-%44 ఏళ్ల లోపు వారే కావడం విశేషం.

' మొత్తం సంఖ్యలో దాదాపు 38 శాతం పోస్ట్‌గ్రాడ్యుయేషన్ చేసినవారే.

2022 నాటికి ప్రపంచ వ్యాప్తంగా ఉన్న ఉద్యోగుల్లో/కార్మికుల్లో సేవారంగంలో 50 శాతం




ఉంటే.. మనదేశంలో 31 శాతం ఉన్నారు. దేశంలో 2023%-%24 నాటికి జనాభాలో సేవా రంగంలో ఉన్నది 18.8 కోట్ల మంది.

**తెలుగు రాష్ట్రాలు**

మొత్తం ఉద్యోగుల్లో.. సేవా రంగంలో పనిచేసేవారు అత్యధికంగా ఉన్న పెద్ద రాష్ట్రాల్లో కేరళ మొదటి స్థానంలో ఉంది. అక్కడ 48.5 శాతం మంది ఇందులో ఉన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో ఇది 31.8 శాతం కాగా, తెలంగాణలో 34.8 శాతం. సేవా రంగంలోని ఉప విభాగాల్లో.. 2023%-%24లో అత్యధిక వాటా ఉన్న రాష్ట్రాల్లో ఏపీ, తెలంగాణ ఉన్నాయి.

సమాచారం, కమ్యూనికేషన్లుబీ ఆతిథ్యం, ఆహారంబీ రవాణా, నిల్వబీ రియల్ ఎస్టేట్‌బీ ఆర్థికం, బీమాబీ కళలు, వినోదంబీ ఆరోగ్యం, సామాజిక సేవబీ పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్, రక్షణ రంగంబీ ఇతర సేవలు వంటి విభాగాల్లో ఏపీ టాప్ %-% 10 రాష్ట్రాల జాబితాలో ఉంది.

సమాచారం, కమ్యూనికేషన్లుబీ రవాణా, నిల్వబీ రియల్ ఎస్టేట్‌బీ ఆర్థికం, బీమాబీ పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్, రక్షణ రంగంబీ ఇతర సేవలు, కుటుంబ కార్యకలాపాలు వంటి విభాగాల్లో తెలంగాణ టాప్%-%10 రాష్ట్రాల జాబితాలో ఉంది.

**సామాజిక భద్రత ప్రధానం**

ఈ రంగాన్ని మరింత బలోపేతం చేసేందుకు నీతి ఆయో గ్ కొన్ని సూచనలు చేసింది. స్వయం ఉపాధి పొందుతున్నవారు, గిగ్, ఎమ్ఎస్ఎమ్ఈ కార్మికులకు సామాజిక భద్రత కల్పించాలని పేర్కొంది. గ్రామీణ యువతలో నైపుణ్యాలు పెంచే కార్యక్రమాలు చేపట్టాలని, డిజిటల్ మౌలిక సదుపాయాలు మరింత విస్తరించాలని తెలిపింది. మహిళల ప్రాతినిధ్యం పెరిగేందుకు చర్యలు చేపట్టాలని సూచించింది

## మోదీని ఆడిస్తున్న పెద్ద వ్యాపారులు



బెగూసరాయ్/ఖగారియా/ఢిల్లీ

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అమెరికా అధ్యక్షుడు ట్రంప్ అంటే భయపడటమే కాకుండా పెద్ద వ్యాపారవేత్తలు ఆడించినట్టల్లా ఆడుతున్నారని కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ ఆరోపించారు. ఆదివారం బిహార్‌లోని బెగూసరాయ్, ఖగారియా జిల్లాల్లో నిర్వహించిన ఎన్నికల ప్రచార సభల్లో రాహుల్ మాట్లాడుతూ 'మహాత్మాగాంధీ నాటి శక్తిమంతులైన బ్రిటీష్‌వారిని. ఎదిరించారు. మరోవైపు 56 అంగుళాల ఛాతీ ఉన్న మన మోదీ ఆపరేషన్ సిందూర్ సమయంలో ట్రంప్ ఫోన్ చేయగానే భయపడిపోయి పాకిస్థాన్‌పై యుద్ధాన్ని ఆపేశారు. అంబానీ, అదానీ రిమోట్ కంట్రోల్ ద్వారా మోదీని ఆడిస్తున్నారు. చిన్న వ్యాపారవేత్తలను నాశనం చేసి, పెద్ద వ్యాపారవేత్తలకు మేలు చేసే లక్ష్యంతోనే మోదీ ప్రభుత్వం జీఎస్టీ, పెద్ద నోట్ల రద్దు తదితర ప్రధాన నిర్ణయాలన్నీ తీసుకుంది' అని ఆరోపించారు. కాగా, గత 20 ఏళ్లుగా బిహార్ యువత అవకాశాలను, కలలనూ బీజేపీ, జేడీయూ దూరం చేశాయని కాంగ్రెస్ అధ్యక్షుడు ఖర్గే విమర్శించారు. బిహార్ ఆత్మగౌరవాన్ని పునరుద్ధరించాల్సిన సమయం ఆసన్నమైందని 'ఎక్స్'లో పోస్టు పెట్టారు. పారిశ్రామిక రంగంలో ఉపాధి విషయంలో దేశంలోనే 23వ స్థానంలో బిహార్ ఉందని ఖర్గే తెలిపారు. బిహార్‌లోని 10 శాఖల్లో జరిగిన రూ.70 వేల కోట్ల కుంభకోణాలను కాగ్ వెలుగులోకి తెచ్చిందని, దీన్ని అచ్చేదిన్‌కు సంకేతంగా భావించాలా? అని జైరాం రమేశ్ ప్రశ్నించారు. కాగా, బెగూసరాయ్‌లో ఎన్నికల ప్రచారం అనంతరం రాహుల్‌గాంధీ మత్స్యకారులతో కలిసి పడవలో చెరువు మధ్యలోకి వెళ్లి చేపలు పట్టారు. అనంతరం నీటిలోకి దిగి కూడా భారీ వలతో చేపల వేట కొనసాగించారు. ఈత కూడా కొట్టారు. ఆయన వెంట ఇండియా కూటమి ఉపముఖ్యమంత్రి అభ్యర్థి ముకేశ్ సాహ్నీ కూడా ఉన్నారు.

## ట్రంప్ ఎప్పుడేం చేస్తారో ఆయనక్కూడా తెలియకపోవచ్చు

**- ఆర్మీ చీఫ్ ఆసక్తికర వ్యాఖ్యలు**



రేవా

భవిష్యత్తులో ఎదురయ్యే అనిశ్చితులు, భద్రతా సవాళ్ల పట్ల సైన్యం నిరంతరం అప్రమత్తంగా ఉండాలని భారత ఆర్మీ చీఫ్ ఉపేంద్ర ద్వివేది అన్నారు. ప్రస్తుతం ప్రపంచం అనేక సవాళ్లను ఎదుర్కొంటోందన్నారు. పాత సమస్యలు పరిష్కరించుకునే లోగా కొత్తవి ఎదురవుతున్నాయని చెప్పారు. ప్రపంచ దేశాల మధ్య ఎప్పుడేమి జరుగుతుందో ఎవరూ చెప్పలేకున్నారని, అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇవాళ ఏం చేస్తున్నారు, రేపు ఏం చేయబోతున్నారనేది ఆయనకు కూడా తెలియకపోవచ్చని వ్యాఖ్యానించారు.ద్వివేది తమ స్వస్థలమైన రేవాలోని టీఆర్ఎస్ కాలేజీలో జరిగిన కార్యక్రమంలో విద్యార్థులతో మాట్లాడుతూ, సరిహద్దులు, ఉగ్రవాదం, ప్రకృతి వైపరీత్యాలు, సైబర్ యుద్ధం వంటి సవాళ్లతో పాటు కొత్తగా స్పేస్ వార్‌ఫేర్, శాటిలైట్, కెమికల్స్, బయోలాజికల్, రేడియోలాజికల్, సమాచార వార్‌ఫేర్ వంటి సవాళ్లను సైన్యం ఎదుర్కొంటోందని చెప్పారు. ఆపరేషన్ సిందూర్ సమయంలో పాక్ ఉగ్రస్థావరాలపై దాడులు చేశామని, అయితే పౌరుల పైన దాడులు జరిపినట్టు తప్పుడు ప్రచారం జరిగిందని అన్నారు. ఈ వార్తలు ఎక్కడి నుంచి వచ్చాయి? ఎవరు చేశారు? ఇలాంటి వాటిని కూడా సైన్యం సమర్థవంతంగా ఎదుర్కోవాలంటే టెక్నాలజీ పరంగా ముందుకు వెళ్లాలని అన్నారు. ఆధునిక ఘర్షణలను ఎదుర్కోవడానికి త్రివిధ దళాలు సమష్టిగా పనిచేస్తున్నట్టు చెప్పారు.

## రైతులు రుణాలు తిరిగి చెల్లించే అలవాటు చేసుకోవాలి



మహారాష్ట్ర రైతులు తమ రుణాలను మాఫీ చేయాలనే డిమాండ్ పెరుగుతున్న విషయం తెలిసిందే. ఇటీవల ఆందోళనకు దిగి ఓ జాతీయ రహదారినీ రైతులు దిగ్బంధించారు. ఈ పరిణామాలపై ఉప ముఖ్యమంత్రి అజిత్ పవార్ మాట్లాడుతూ.. ప్రతిసారీ మాఫీ కోసం వేచి చూడకుండా, సాధ్యమైతే రుణాలను తిరిగి చెల్లించాలని అన్నారు. ఇటీవల బారామతిలో మాట్లాడిన ఆయన.. రైతుల సమస్యలు పునరావృతం కావడం తనను నిరాశకు గురిచేస్తోందన్నారు. "బ్యాంకులు వడ్డీ లేని రుణాలు ఇచ్చినప్పుడు.. వాటిని తిరిగి చెల్లించే అలవాటు చేసుకోవాలి. ఎన్నిసార్లు ప్రభుత్వం రుణమాఫీ, ఉచితాలు పంపిణీ చేస్తుంది?" అని ఉప ముఖ్యమంత్రి పేర్కొన్నారు. శరద్‌పవార్ ఓ సారి, దేవేంద్ర ఫడణవీస్ ఓ సారి రుణమాఫీ చేసిన విషయాన్ని గుర్తుచేశారు. ప్రస్తుతం ప్రభుత్వంపై ఆర్థికభారం ఉన్నందున రుణమాఫీపై వచ్చే ఏడాది జూన్ నాటికి చేసేలా ఓ నిర్ణయం తీసుకుంటుందన్నారు. మ్యానిఫెస్టోలో ఇచ్చినందున అమలు చేస్తామన్నారు. అయితే, ఇది పునరావృతమయ్యే పద్ధతిగా మారకూడదని, రైతులు కూడా బాధ్యత వహించి సకాలంలో రుణాలను చెల్లించాలని ఆయన సూచించారు.

# బిజినెస్

## కొత్త స్కూటర్ అమ్మకాల నిలిపివేత!



ఓలా ఎలక్ట్రిక్ ట్రేడ్ సర్టిఫికేట్‌ను సస్పెండ్ చేస్తూ గోవా రవాణా శాఖ కీలక ప్రకటన చేసింది. సరైన సర్వీస్ లేకపోవడం, మరమ్మత్తు జాప్యాలపై కస్టమర్ల నుంచి ఫిర్యాదులు పెరుగుతున్న నేపథ్యంలో.. రాష్ట్రంలో అన్ని కొత్త స్కూటర్ల అమ్మకాలను కూడా నిలిపివేసింది. గోవాలోని మూడు సర్వీస్ సెంటర్లలో దాదాపు 2,000 ఓలా స్కూటర్లకు సరైన మరమ్మత్తులు చేయకపోవడమే కాకుండా.. సిబ్బంది నుంచి సరైన స్పందన రావడం లేదని కస్టమర్లు చెబుతున్నారు. అస్పష్టమైన ప్రతిస్పందనలు %ఽ% రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్లు ఆలస్యమయ్యాయని కస్టమర్లు ఫిర్యాదు చేస్తున్నారు. దీనిపై చర్య తీసుకోవాలని.. రవాణా శాఖకు, ముఖ్యమంత్రి ప్రమోద్ సావంత్‌కు ఓలా ఎలక్ట్రిక్ వినియోగదారులు మెమోరాండం సమర్పించారు. దీంతో రాష్ట్ర వాహన్ పోర్టల్‌లోని అన్ని ఓలా ఎలక్ట్రిక్ రిజిస్ట్రేషన్‌లను బ్లాక్ చేస్తూ సంబంధిత శాఖ నిర్ణయం తీసుకుంది. ఈ సస్పెన్షన్ తాత్కాలికమని.. సమస్యలను పరిష్కరించిన తరువాత, దీనిని ఎత్తివేయనున్నట్లు రవాణా శాఖ అధికారులు తెలిపారు. ఈ చర్య గోవాలోని ఎలక్ట్రిక్ వాహన యజమానులలో చర్చలకు దారితీసింది. చాలామంది ఎలక్ట్రిక్ వాహన తయారీదారులకు బాధ్యత అలవాటాలని, జవాబుదారీతనం ఉండాలనే కఠినమైన చర్య తీసుకోవడం జరిగిందని అధికారులు పేర్కొన్నారు.

## ఇంటికి వాస్తు బాగుంటేనే సరిపోదు




వాస్తు.. ఇంటి ఎంపికలో కీలకం. వాస్తును విశ్వసించేవారు అన్నీ అనుకూలంగా ఉంటే తప్ప కొనేందుకైనా, అద్దెకుండేందుకైనా నిర్ణయానికి రారు. అయితే ఇంటికి వాస్తు బాగుంటేనే సరిపోదని, పరిసరాల ప్రభావం కూడా ఇంటిపై, అందులోని నివాసితులపై ప్రభావం చూపిస్తుందని వాస్తు నిపుణులు చెబుతున్నారు. ఇంటి చుట్టుపక్కల, సమీపంలో శ్మశానం, ఆస్పత్రులు ఉంటే కొందరిలో మానసిక ఆందోళనలకు దారితీయవచ్చు. ఏదో రూపంలో ఏదో ఒక సమయంలో మనసుపై ప్రభావం చూపే వీలుంది. లేనిపోని భయాందోళనలకు గురవుతుంటారు. ఇది ఆరోగ్యంపై దుష్ప్రభావాన్ని చూపిస్తుంది. అలాగే మురుగు కాల్వలు, భారీ శబ్దాలు చేసే కాలుష్య కర్మాగారాలు వంటివి కూడా నివాసితులపై ప్రతికూల ప్రభావాన్ని చూపే అవకాశం ఉంటుంది. అందుకే సాధ్యమైనంత వరకూ వీటికి దూరంగా ఉండటమే ఉత్తమమని చెబుతుంటారు.

### ఆటోకు పండుగ కిక్కు.. కలిసొచ్చిన జీఎస్టీ రేట్ల తగ్గింపులు..

# అక్టోబర్‌లో రికార్డుస్థాయి వాహన విక్రయాలు

**న్యూఢిల్లీ :** దేశీయ మార్కెట్‌లో వాహన విక్రయాలు అదిరిపోయాయి. గత నెల అక్టోబర్‌లో మారుతీ సుజుకీ, మహీంద్రా అండ్ మహీంద్రా, టాటా మోటర్స్, కియా తదితర కంపెనీల కార్లు పెద్ద ఎత్తున అమ్ముడయ్యాయి. పండుగ సీజన్‌తోపాటు వస్తు, సేవల పన్ను (జీఎస్టీ) తగ్గింపులు కలిసొచ్చాయని మార్కెట్ నిపుణులు విశ్లేషిస్తున్నారు. శనివారం ఆయా సంస్థలు విడుదల చేసిన గణాంకాల ప్రకారం గత ఏడాది అక్టోబర్‌తో పోల్చితే ఈ ఏడాది అక్టోబర్‌లో కనిష్ఠంగా 5 శాతం నుంచి గరిష్ఠంగా 40 శాతం వరకు సేల్స్ పెరిగినట్టు తేలింది. 'మొత్తంగా అక్టోబర్‌లో గణనీయంగా కార్లు అమ్ముడయ్యాయి. నిరుడు ఇదే నెలతో చూస్తే 20 శాతానికిపైగా పెరుగుదల నమోదైంది' అని దేశీయ ఆటో రంగ దిగ్గజ సంస్థ మారుతీ సుజుకీ ఇండియా సీనియర్ ఎగ్జిక్యూటివ్ అధికారి, మార్కెటింగ్-సేల్స్ విభాగానికి చెందిన పార్థో బెనర్జీ మీడియాకు తెలిపారు. అక్టోబర్‌లో ఈ స్థాయిలో రిటైల్ అమ్మకాలు జరగడం ఇదే తొలిసారి అని చెప్పారు. ఇక నవరాత్రులతో మొదలైన 40 రోజుల పండుగ సీజన్‌లో 5 లక్షల బుకింగ్స్ ఉన్నాయని, 4.1 లక్షల రిటైల్ సేల్స్ జరిగాయని వెల్లడించారు. 2024తో పోల్చితే సుమారు ఇది రెట్టింపు అని పేర్కొన్నారు. అలాగే జీఎస్టీ రేట్ల తగ్గింపుతో చాలామంది కస్టమర్లు కార్లను కొనేందుకు ఆసక్తి చూపారని వివరించారు. కాగా, ఆరంభ శ్రేణిలో ఆల్టో, ఎస్-ప్రెస్సో మాడళ్లకు ఈసారి గిరాకీ తగ్గుముఖం పట్టగా.. కంపాక్ట్ కార్లలో బాలెనో, సెలీరియో, డిజైర్, ఇగ్నిస్, స్విఫ్ట్, వాగనార్ మాడల్స్ విక్రయాలు పెరిగాయి. బ్రెజ్జా, ఫ్రాంగ్జ్, ఎర్టిగా, గ్రాండ్ విటారా, ఇన్విక్టో, జిమ్నీ, విక్టోరిస్, ఎక్స్‌ఎల్6 వంటి యుటిలిటి వెహికిల్స్ విక్రయాలూ పుంజుకున్నాయి. ఈకో వ్యాన్‌కూ మంచి ఆదరణే లభించింది. ఇక దేశీయ మార్కెట్‌లో హ్యుందాయ్ వాహన విక్రయాలు గతంతో చూస్తే 3 శాతానికిపైగా క్షీణించాయి. క్రెటా, వెన్యూ మాడళ్లకు తప్ప మిగతా వాటికి కస్టమర్ల నుంచి అంతంతమాత్రంగానే ఆదరణ లభించింది. మరోవైపు టాటా మోటర్స్ ప్యాసింజర్ వాహన విక్రయాల్లో ఎస్‌యూవీల వాటానే 47,000 యూనిట్లకుపైగా ఉన్నది. మొత్తం అక్టోబర్‌లో 61,295 యూనిట్ల అమ్మకాలు జరిగాయి. ఎలక్ట్రిక్ వెహికిల్స్ సేల్స్ కూడా నిరుడుతో పోల్చితే 5,355 యూనిట్ల నుంచి 9,286 యూనిట్లకు పుంజుకున్నాయి. నవరాత్రి, దీపావళి మధ్య లక్ష వాహనాలకుపైగా టాటా మోటర్స్ డెలివరీ చేయడం గమనార్హం. గతంతో చూస్తే ఏకంగా 33 శాతం పెరిగాయి. ఇప్పుడిప్పుడే మార్కెట్‌లో దూసుకు పోతున్న కియా ఇండియాకు ఇటీవలి కారెన్స్ క్లావిస్, కారెన్స్ క్లావిస్ ఈవీ మాడళ్లు మరింత జోష్‌నిస్తున్నాయి. అక్టోబర్ అమ్మకా ల్లో ఈ రెండింటి వాటానే 25 శాతందాకా ఉన్నది. మొత్తానికి దసరా, ధనత్రయోదశి, దీపావళి పండుగలతోపాటు జీఎస్టీ 2.0 సంస్కరణలు భారతీయ ఆటో మార్కెట్‌కు కొత్త కళను తెచ్చిపెట్టాయనే చెప్పవచ్చు.



### వచ్చే ఏడాదిలో పూర్తిస్థాయి ఉత్పత్తి..

# యంగ్‌వన్ సీఎండీ కిహక్‌సాంగ్ వెల్లడి

**గీసుగొండ:** కొరియాకు చెందిన టెక్స్‌టైల్ సంస్థ యంగ్‌వన్..తెలంగాణలో ఏర్పాటు చేసిన ప్లాంట్లో పూర్తి స్థాయిలో ఉత్పత్తిని ప్రారంభించడానికి సిద్ధమైంది. వరంగల్ జిల్లాలోని గీసుగొండ మండలంలోని కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్క్‌లో రూ.840 కోట్ల పెట్టుబడితే 261 ఎకరాల స్థలంలో వస్త్ర పరిశ్రమను నిర్మిస్తున్న విషయం తెలిసిందే. ఈ యూనిట్‌ను కంపెనీ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ కిహక్‌సాంగ్ శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇటీవల ఒక యూనిట్‌లో వస్త్రాల ఉత్పత్తిని ప్రారంభించినట్టు, మిగతా ఆరు యూనిట్లలో వచ్చే ఏడాది ప్రారంభించనున్నట్టు చెప్పారు. మిగతా ఐదు యూనిట్లకు సంబంధించి అక్కడి కంపెనీ ఉన్నతాధికారుల నుంచి సమాచారాన్ని సేకరించారు. పనుల్లో వేగం పెంచి వచ్చే మార్చి నాటికి అన్ని యూనిట్లలో ఉత్పత్తులను ప్రారంభిం చాలని సూచించారు. ప్రస్తుతం ఈ యూనిట్‌లో 300 మంది ఉద్యోగులు పనిచేస్తుండగా, మిగతా ఐదు యూనిట్లు అందుబాటులోకి వస్తే మొత్తం 10 వేల మందికి ఉపాధి అవకాశాలు లభించనున్నాయన్నారు. వస్త్ర పరిశ్రమకు తెలంగాణ రాష్ట్రం అనువైనది కావడంతో ఇక్కడ యూనిట్‌ను నెలకొల్పాలని ముందుకొచ్చినట్టు చెప్పారు.



### రాణించిన వాషింగ్టన్ సుందర్..

# టీమ్‌ఇండియా ఘన విజయం

ఆసీస్‌తో జరిగిన మూడో టీ20లో టీమ్‌ఇండియా 5 వికెట్ల తేడాతో విజయం సాధించింది. 187 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన భారత జట్టు 18.2 ఓవర్లలో 5 వికెట్లు కోల్పోయి దాన్ని ఛేదించింది. భారత బ్యాటర్లలో వాషింగ్టన్ సుందర్ (49బీ 23 బంతుల్లో, 3 ఫోర్లు, 4 సిక్సులు) రాణించాడు. తిలక్ వర్మ (29బీ 26 బంతుల్లో, 1 ఫోర్, 1 సిక్స్), అభిషేక్ శర్మ (25బీ 16 బంతుల్లో, 2 ఫోర్లు, 2 సిక్సులు), సూర్యకుమార్ యాదవ్ (24బీ 11 బంతుల్లో 1 ఫోర్, 2 సిక్సులు) చెప్పుకోదగ్గ పరుగులు చేశారు. టీమ్ ఇండియా తన బ్యాటింగ్‌ను దూకుడుగా ప్రారంభించింది. ముఖ్యంగా అభిషేక్ శర్మ మొదటి రెండు ఓవర్లలో రెండు సిక్సులు, రెండు ఫోర్లతో విరుచుకు పడ్డాడు. అయితే దురదృష్టవశాత్తు అభిషేక్ (25బీ 16 బంతుల్లో 2 ఫోర్లు, 2 సిక్సులు) నాథన్ ఎల్లిస్ బౌలింగ్‌లో (3.3) వికెట్ కీపర్ ఇంగ్లిస్‌కు క్యాచ్ ఇచ్చి వెనుదిరిగాడు. ఆ తర్వాత కాసేపటికే శుభ్‌మన్ గిల్ (15) ఎల్లిస్ బౌలింగ్‌లోనే (5.3) ఎల్‌బీడబ్ల్యూగా వెనుదిరిగాడు. రెండో మ్యాచ్‌లో విఫలమైన గిల్.. మూడో మ్యాచ్‌లోనూ పెద్దగా పరుగులు చేయలేక పోయాడు. మంచి టచ్‌లో కనిపించిన సూర్యకుమార్ యాదవ్ (24) స్టొయినిస్ బౌలింగ్‌లో (7.3) నాథన్ ఎల్లిస్‌కు క్యాచ్ ఇచ్చి వెనుదిరిగాడు. తనకు లభించిన ఆరంభాన్ని తిలక్ వర్మ (29) పెద్ద స్కోర్‌గా మలచలేకపోయాడు. జేవియర్ బ్రేట్‌లెట్ బౌలింగ్‌లో జోష్ ఇంగ్లిస్‌కు క్యాచ్ ఇచ్చి వెనుదిరిగాడు. అక్షర్ పటేల్ (17) సైతం తక్కువ స్కోర్‌కే వెనుదిరిగాడు. త్రుటిలో హాఫ్‌సెంచరీని మిస్‌చేసుకున్న వాషింగ్టన్ సుందర్ (49బీ) చివరి వరకు క్రీజులో పాతుకుపోయి, టీమ్‌ఇండియాకు విజయాన్ని అందించాడు. జితేశ్ శర్మ (22) టీమ్‌ఇండియా విజయంలో తన వంతు పాత్ర పోషించాడు. ఆసీస్ బౌలర్లలో నాథన్ ఎల్లిస్ 3, జేవియర్ బ్రేట్‌లెట్, మార్కస్ స్టొయినిస్ తలో వికెట్ తీసుకున్నారు. ఈ మ్యాచ్‌లో మొదట టాస్ గెలిచిన టీమ్‌ఇండియా బౌలింగ్ ఎంచుకుంది. తొలుత బ్యాటింగ్ చేసిన ఆసీస్ జట్టు నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 186 పరుగులు చేసింది. టిమ్ డేవిడ్ (74), స్టొయినిస్ (64) అర్ధశతకాలతో రాణించారు. భారత్ బౌలర్లలో అర్ష్‌దీప్ 3 వికెట్లు పడగొట్టగా.. వరుణ్ చక్రవర్తి 2, శివమ్ దూబె ఒక వికెట్ తీశారు



# స్పోర్ట్స్

### టీ20 క్రికెట్‌లో అతి భారీ సిక్సర్..

# వరల్డ్ రికార్డు బ్రేక్



హోబర్ట్ వేదికగా భారత్‌తో జరుగుతున్న మూడో టీ20లో ఆస్ట్రేలియా స్టార్ బ్యాటర్ టిమ్ డేవిడ్ విధ్వంసం సృష్టించాడు. ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచి బ్యాటింగ్‌కు ఆసీస్‌కు అర్ష్‌దీప్ సింగ్ ఆరంభంలోనే బిగ్ షాకిచ్చాడు. అతడి బౌలింగ్ ధాటికి హెడ్, ఇంగ్లిష్ వికెట్లను ఆతిథ్య జట్టు కోల్పోయింది.ఈ సమయంలో క్రీజులోకి వచ్చిన డేవిడ్ భారత బౌలర్లపై ఎదురుదాడికి దిగాడు. హోబర్ట్‌లోని బెల్లెరివ్ ఓవల్ మైదానంలో బౌండరీల వర్షం కురిపించాడు. ఈ క్రమంలో డేవిడ్ కేవలం 23 బంతుల్లోనే తన హాఫ్ సెంచరీ మార్క్‌ను అందుకున్నాడు. మొత్తంగా 38 బంతులు మాత్రమే ఎదుర్కొన్న డేవిడ్.. 8 ఫోర్లు, 5 సిక్సర్లతో 74 పరుగులు చేశాడు.



**డేవిడ్ భారీ సిక్సర్..**

కాగా ఈ మ్యాచ్‌లో డేవిడ్ భారీ సిక్సర్‌తో మెరిశాడు. అక్షర్ పటేల్ బౌలింగ్‌లో ఈ ఆసీస్ డేంజరస్ బ్యాటర్ 129 మీటర్ల భారీ సిక్సర్ బాదాడు. ఆసీస్ ఇన్నింగ్స్ ఆరో ఓవర్ వేసిన అక్షర్ ఐదో బంతిని.. టాసడ్ ఆఫ్ డెలివరీగా సంధించాడు. ఆ డెలివరీని డేవిడ్ ముందుకు వచ్చి స్ట్రైట్ డ్రైవ్ షాట్ ఆడాడు. అతడి పవర్ ధాటికి బంతి నింజా స్టేడియం బయటకు వెళ్లింది. అతడి షాట్ చూసి మైదానంలో అందరూ షాక్ అయిపోయారు. ఈ క్రమంలో డేవిడ్ అంతర్జాతీయ టీ20ల్లో భారీ సిక్సర్ బాదిన తొలి బ్యాటర్‌గా నిలిచాడు. ఇంతకుముందు ఈ రికార్డు న్యూజిలాండ్ మాజీ క్రికెటర్ మార్టిన్ గప్టిల్ పేరిట ఉండేది. 2012లో గప్టిల్ సౌతాఫ్రికాపై 127 మీటర్ల సిక్స్ బాదాడు. తాజా మ్యాచ్‌తో గప్టిల్ ఆల్‌టైమ్ రికార్డును డేవిడ్ బ్రేక్ చేశాడు. ఈ జాబితాలో డేవిడ్, మార్టిన్ గప్టిల్ తర్వాత యువరాజ్ సింగ్(119 మీటర్లు), క్రిస్ గేల్(116 మీటర్లు) ఉన్నారు.

# రంజీ క్రికెటర్ దుర్మరణం

త్రిపుర రంజీ జట్టు మాజీ కెప్టెన్ రాజేష్ బానిక్ రోడ్డు ప్రమాదంలో దుర్మరణం చెందారు. పశ్చిమ త్రిపుర ప్రాంతంలోని ఆనంద్ నగర్‌లో ఈ ప్రమాదం జరిగింది. 40 ఏళ్ల బానిక్ తల్లిదండ్రులు, సోదరుడితో కలిసి జీవనం సాగించే వాడు. నిత్యం కళ్లెదుటే ఉండే బానిక్ ఇక లేడని తెలిసి తల్లిదండ్రులు, సోదరుడు కన్నీరుమున్నీరవుతున్నారు. బానిక్ మరణవార్త భారత క్రికెట్ అభిమానులను దిగ్భ్రాంతికి గురి చేసింది. త్రిపుర క్రికెట్ అసోసియేషన్ బానిక్‌కు నివాళు లర్పించింది. కుడి చేతి వాటం బ్యాటర్, ఆఫ్‌సైడ్ లెగ్ స్పిన్నర్ అయిన బానిక్ 2001-02 సీజన్‌లో త్రిపుర తరఫున రంజీ అరంగేట్రం చేశాడు. అనతికాలంలోనే సమ్మర్దగ్గ క్రికెటర్‌గా పేరు తెచ్చుకున్నాడు. బానిక్ 42 మ్యాచ్‌ల ఫస్ట్ క్లాస్ కెరీర్‌లో 1469 పరుగులు చేశాడు. అలాగే 24 లిస్ట్-ఏ మ్యాచ్‌ల్లో 378 పరుగులు, 18 టీ20ల్లో 203 పరుగులు చేశాడు. క్రికెటర్‌గా బానిక్ కెరీర్ 17 ఏళ్ల పాటు సాగింది. అనంతరం అతడు త్రిపుర అండర్-16 జట్టుకు స్టేట్ సెలెక్టర్‌గా సేవలందించాడు. అండర్-15 రోజుల్లో బానిక్ టీమిండియా మాజీ ఆటగాళ్లు ఇర్ఫాన్ పఠాన్, అంబటి రాయుడుతో డ్రెస్సింగ్ రూమ్‌ను షేర్ చేసుకున్నాడు. ప్రస్తుతం అగర్తలలో జరుగుతున్న రంజీ మ్యాచ్‌లో త్రిపుర జట్టు ఆటగాళ్లు బ్లాక్ ఆర్మ్‌బ్యాండ్స్ ధరించి బానిక్‌కు నివాళులర్పించారు.



# హైప్ పెంచుతున్న అజయ్ ది బ్రెయిన్ లుక్స్.. ఇంతకీ ఏం ప్లాన్ చేస్తున్నాడేంటి..?

నెగెటివ్ షేడ్స్ ఉన్న పాత్రలతోపాటు క్యారెక్టర్ ఆర్టిస్టుగా స్టార్ హీరోల సినిమాల్లో నటించి యాక్టర్‌గా మంచి గుర్తింపు తెచ్చుకున్నాడు అజయ్. ఈ టాలెంటెడ్ యాక్టర్ వన్ ఆఫ్ ది లీడ్ రోల్‌లో నటిస్తోన్న చిత్రం ది బ్రెయిన్. సస్పెన్స్, క్రైం కథల కోసం తెలుగు ప్రేక్షకులు ఎప్పుడూ ఆసక్తిగా ఎదురుచూస్తుంటారని తెలిసిందే. ది బ్రెయిన్ కూడా ఇదే జోనర్‌లో వస్తోంది. అశ్విన్ కామరాజ్ కొప్పాల దర్శకత్వం వహించనున్న ఈ చిత్రంలో అజయ్, తన్విక, బేబీ దాన్విత, అజయ్ ఘోష్, శరత్ లోహిత్, జయ చంద్ర నాయుడు, రవి కాలే, జ్యోతి నటిస్తున్నారు. ది బ్రెయిన్ షూటింగ్ చిత్తూరు పరిసర ప్రాంతాల్లో కొనసాగుతోంది. ప్రస్తుతం సమాజంలో జరుగుతున్న పరిణామాలను దృష్టిలో పెట్టుకొని క్రైం సస్పెన్స్ జోనర్‌లో ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నామని డైరెక్టర్ అశ్విన్ కామరాజ్ కొప్పాల. కేసులను ఇన్వెస్టిగేషన్ క్రమంలో సీరియస్‌గా కనిపిస్తున్నట్టు ఉన్న లుక్ సినిమాపై క్యూరియాసిటీ పెంచుతోంది. మెదడుకు పుస్తెల తాడు వేలాడుతుండగా.. పైనుంచి మోలను సుత్తెతో మెదడులోకి కొడుతున్న స్టిల్ కంటెంట్‌లో ఏదో కొత్త ప్రయత్నంతో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నట్టు చెబుతోంది.

## ట్రెండ్ సెట్ చేసేందుకు పృథ్వీరాజ్ సుకుమారన్ రెడీ విలాయత్ బుధ షూటింగ్ ఎక్కడ జరుగుతుందో తెలుసా?




తెలుగుతోపాటు పాన్ ఇండియా స్థాయిలో సూపర్ ఫ్యాన్ బేస్ సంపాదించుకున్న మాలీవుడ్ స్టార్ యాక్టర్లలో టాప్‌లో ఉంటాడు పృథ్వీరాజ్ సుకుమారన్ బ్యాక్ టు బ్యాక్ సినిమాలతో బిజీగా ఉన్న పృథ్వీరాజ్ సుకుమారన్ నటిస్తోన్న మలయాళ థ్రిల్లర్ ప్రాజెక్ట్ విలాయత్ బుధ. ఈ సినిమాకు సంబంధించిన ఆసక్తికర అప్‌డేట్ ఫొటో రూపంలో నెట్టింట రౌండప్ చేస్తోంది. ఈ చిత్రానికి జేక్స్‌బిజోయ్ సంగీతం అందిస్తున్నాడు. ఈ క్రేజీ కంపోజర్ ట్రెండ్ సెట్టింట్ సాంగ్‌ను రెడీ చేస్తున్నాడు. ప్రస్తుతం విలాయత్ బుధ ప్రోమో సాంగ్ షూటింగ్‌ను కోచిలో షూట్ చేస్తున్నారు. త్వరలోనే థియేటర్లలో సందడి చేయనుందని తెలియజేశారు మేకర్స్. తెలుగుతోపాటు పాన్ ఇండియా భాషల్లో విడుదల చేసిన టీజర్‌కు అద్భుతమైన స్పందన వస్తోంది.





# పెళ్లి తర్వాత లైఫ్‌లో థ్రిల్ కావాలా?.. అయితే టీజర్ చూసేయండి!

టాలీవుడ్ హీరో ప్రియదర్శి పులికొండ నటిస్తోన్న తాజా చిత్రం 'ప్రేమంటే' ఈ మూవీతో నవనీత్ శ్రీరామ్ దర్శకుడిగా ఎంట్రీ ఇస్తున్నారు. థ్రిల్ ప్రాప్తిరస్తు అనేది సబ్ టైటిల్. ఈ సినిమాలో ఆనంది హీరోయిన్‌గా కనిపించనుంది. లవ్ అండ్ కామెడీ ఎంటర్‌టైనర్‌గా రానున్న ఈ చిత్రాన్ని జాన్వి నారంగ్, పుస్కుర్ రామ్ మోహన్ రావు నిర్మించారు. ఈ మూవీ ప్రమోషన్లలో భాగంగా తాజాగా టీజర్ రిలీజ్ చేశారు. టీజర్ చూస్తే పెళ్లి అనే కాన్సెప్ట్‌తో ఈ సినిమాను తెరకెక్కించినట్లు తెలుస్తోంది. పెళ్లి తర్వాత నా లైఫ్ థ్రిల్లింగ్‌గా ఉండాలి అంతే అని హీరోయిన్ చెప్పే డైలాగ్‌తో కథేంటో అర్థమవుతోంది. ఫుల్ లవ్ అండ్ కామెడీ ఎంటర్‌టైనర్‌గా రానున్న ఈ సినిమా నవంబర్ 21న థియేటర్లలో సందడి చేయనుంది. ఈ ?మూవీకి లియోన్ జేమ్స్ సంగీతం సమకూర్చారు.

# మహేశ్ బాబు సినిమా ఈవెంట్.. ఓటీటీలో లైవ్


మహేశ్‌బాబు అభిమానులు గుంటూరు కారం సినిమా తర్వాత ఆయన్ను వెండితెరపై మళ్లీ చూసేందుకు ఆశ పడుతున్నారు. ఈ క్రమంలో రాజమౌళి దర్శకత్వంలో తెరకెక్కుతున్న %జావీదీ%29 ప్రాజెక్ట్ అప్‌డేట్ కోసం వారు ఎదురుచూస్తున్నారు. ఈ సినిమా ఇప్పటికే నాలుగు షెడ్యూల్ పైగానే పూర్తి చేసుకుంది. ఒరిస్సా, కెన్యా, వంటి ప్రదేశాల్లో ఈ చిత్రం షూటింగ్ జరుపుకుంది. నైరోబి, టాంజానియాల్లో కొత్త షెడ్యూల్ కోసం ప్లాన్ చేస్తోంది. అయితే, నవంబర్ 16న సినిమా టైటిల్‌తో పాటు మహేశ్ ఫస్ట్ లుక్ విడుదల చేయనున్నారు. అందుకోసం గ్రాండ్‌గా ఒక కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. జావీదీ%29 ప్రాజెక్ట్ గురించి నవంబర్ 16న హైదరాబాద్‌లో ఒక భారీ ఈవెంట్‌ను ఏర్పాటు చేయాలని రాజమౌళి ఉన్నారట. సినిమా టైటిల్ గ్లింప్స్ వీడియోను ఆవిష్కరించడానికి పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేయనున్నారని తెలుస్తోంది. అయితే, ఈ కార్యక్రమాన్ని అందరూ చూసేందుకు వీలు ఉండేందుకు ప్రముఖ %జు% ప్లాట్‌ఫామ్ జియో హాట్‌స్టార్‌లో ప్రత్యక్ష ప్రసారం చేయనుందట. ఈ అంశం గురించి త్వరలో అధికారికంగా ప్రకటన కూడా రావచ్చని తెలుస్తోంది. ఈ కార్యక్రమంలో మహేష్ బాబుతో పాటు ప్రియాంక చోప్రా , పృథ్వీరాజ్ సుకుమారన్ వంటి స్టార్స్‌తో పాటు మరికొందరు సెలబ్రిటీలు పాల్గొననున్నారని సమాచారం.
ఇండియన్ సినిమా చరిత్రలో ఇప్పటివరకు చూడని సరికొత్త ప్రపంచాన్ని రాజమౌళి చూపించబోతున్నారు. శ్రీ దుర్గా ఆర్ట్స్ పతాకంపై కె.ఎల్.నారాయణ భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్నారు. ఈ చిత్రం 2027 ప్రారంభంలో విడుదల చేయాలని చూస్తోంది.



# ఈ అవార్డ్ నా అభిమానులకు అంకితం

ప్రతిష్టాత్మక అవార్డ్‌ను తన అభిమానులకు అంకితమిస్తున్నానని అల్లు అర్జున్ ట్వీట్ చేశారు. ఇలాంటి ?అరుదైన గౌరవమిచ్చినందుకు ధన్యవాదాలు తెలిపారు. ఈ ఏడాది అవార్డులు పొందిన వారికి హృదయపూర్వక అభినందనలు చెబుతూ ఐకాన్ స్టార్ ట్వీట్ చేశారు. 2024 ఏడాదిగానూ ప్రకటించిన దాదాసాహెబ్ ఫాల్కే ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్ ?అవార్డులను తాజాగా ప్రకటించారు. ఈ ప్రతిష్టాత్మక అవార్డుల్లో మోస్ట్ వర్సటైల్ యాక్టర్ ఆఫ్ ది ఇయర్‌గా ఎంపికయ్యారు. అంతేకాకుండా పుష్ప-2 మూవీకి గానూ ఉత్తమ సంగీత దర్శకుడిగా దేవీశ్రీ ప్రసాద్ అవార్డ్ దక్కించుకున్నారు. ఈ అవార్డ్స్‌లో ప్రభాస్ నటించిన కల్కి 2898 ఏడీ సినిమా సత్తా చాటింది. దాదా సాహెబ్ ఫాల్కే ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్ - 2025లో ఫిల్మ్ ఆఫ్ ది ఇయర్‌గా నిలిచింది. గతేడాది విడుదలై ప్రేక్షకుల్ని భయంతో పరుగులు పెట్టించిన శ్రద్ధాకపూర్ మూవీ స్త్రీ-2 ఉత్తమ చిత్రంగా అవార్డును దక్కించుకుంది. దాదాసాహెబ్ ఫాల్కే ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్ అవార్డ్స్‌లో ఉత్తమ నటీనటులుగా కార్తీక్ ఆర్యన్, కృతి సనన్ నిలిచారు. చందు ఛాంపియన్ చిత్రానికి గానూ ఉత్తమ దర్శకుడిగా కబీర్ ఖాన్, ప్రొడ్యూసర్ ఆఫ్ ది ఇయర్‌గా దినేశ్ విజన్ అవార్డులు సొంతం చేసుకున్నారు. క్రిటిక్స్ విభాగంలో ఉత్తమ చిత్రంగా లాపత్తా లేడీస్, ఉత్తమ నటీనటులుగా విక్రాంత్ మాస్సే, నితాన్షీ గోయెల్ అవార్డులు దక్కించుకున్నారు. ఆర్టిస్ట్ ఆఫ్ ది ఇయర్‌గా ఏఆర్ రెహమాన్ నిలిచారు.






## బాలయ్య - గోపీచంద్ మలినేని మూవీపై క్రేజీ అప్‌డేట్..

నటసింహ నందమూరి బాలకృష్ణ వయసు 60 దాటినా కూడా యాక్షన్ మోడ్‌లో దూసుకెళ్తున్నారు. వరుస సినిమాలతో ప్రేక్షకులను అలరిస్తూ, తన మరోసారి చాటుకుంటున్నారు. బోయపాటి శ్రీను దర్శకత్వంలో వచ్చిన అఖండ భారీ విజయాన్ని అందుకుంది. ఆ చిత్రానికి సీక్వెల్‌గా అఖండ 2 సిద్ధమవుతుండగా, బాలయ్య %-% బోయపాటి కాంబినేషన్‌లో ఇది నాలుగో సినిమా కావడం విశేషం. ఈ సినిమా డిసెంబర్ 5న భారీ అంచనాల మధ్య ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. ఇదిలా ఉంటే, బాలకృష్ణ తదుపరి ప్రాజెక్టు %చీదీఖ% 111 గురించి కొత్త అప్‌డేట్ వెలువడింది. వీర సింహారెడ్డి తర్వాత మళ్లీ గోపీచంద్ మలినేని దర్శకత్వంలో బాలయ్య నటించబోతున్నారు. వృద్ధి సినిమాస్ భారీ బడ్జెట్‌తో ఈ సినిమాను నిర్మిస్తోంది. ఇప్పటికే ఈ సినిమాపై భారీ అంచనాలు నెలకొన్నాయి. తాజాగా చిత్రబృందం ఓ పోస్టర్ విడుదల చేస్తూ .. ఈ సినిమాలో హీరోయిన్ ఎవరనేది రేపు వెల్లడించనున్నట్లు అధికారికంగా ప్రకటించింది. "రేపు మధ్యాహ్నం 12:01 గంటలకు చరిత్ర యుద్ధభూమి దాని రాణిని స్వాగతించడానికి సిద్ధంగా ఉంది. సామ్రాజ్యం రేపు ఆమె గంభీరమైన రాకను చూస్తుంది" అని క్యాప్షన్ జోడించారు. పోస్టర్లో బీభత్సమైన యుద్ధభూమి దృశ్యం, వెనుక వరల్డ్ మ్యాప్‌తో కూడిన లుక్ చూపించారు. ఇది చూసి అభిమానులు ఈ సినిమా చారిత్రాత్మక నేపథ్యంతో రూపొందుతోందని అంచనా వేస్తున్నారు. ఇప్పటికే నయనతారను ఈ చిత్రంలో రాణిగా చూడబోతున్నారనే వార్తలు వినిపిస్తున్నప్పటికీ, దానిపై ఇప్పటివరకు అధికారిక ప్రకటన వెలువడలేదు. రేపటి మధ్యాహ్నం అసలు విషయం తెలిసిపోనుంది. ఎస్. థమన్ సంగీతాన్ని అందిస్తున్న ఈ %చీదీఖ% 111 హిస్టారికల్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా రూపొందుతోంది. బాలకృష్ణను మరోసారి ఓ శక్తివంతమైన పాత్రలో చూడబోతున్నామనే ఉత్సాహం అభిమానుల్లో వెల్లివిరుస్తోంది. ఈ సినిమాతో బాలయ్య మరోసారి తనలోని నట విశ్వరూపాన్ని చూపించబోతున్నట్టు అర్థమవుతుంది.

VISWAM VOICE Telugu Daily: Edited, Printed, Published and Owned by KHANDAVELLI SUNIL KUMAR, H.No:3-168, Pedda Brahmamgariveedi, Rayavaram, Rayavaram (M), East Godavari District, Andhra Pradesh. Pin:533346. Ph:092460 33999, 9238823333, 8099966647, Printed at Kumar Publication, H.No.9-125, Indiramma Colony, Rayavaram, Rayavaram(M), East Godavari District, Andhra Pradesh. Pin:533346, Editor: KHANDAVELLI SUNIL KUMAR. RNI No: APTEL 2017/73603, viswamvoice@gmail.com